అనుదినం... జనస్వరం

www.navatelangana.com


# నవతెలంగాణ

బుధవారం16-10-2024 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 287 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

## నేడు జమ్మూకాశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం

సీపీఐ(ఎం) నేత ప్రకాశ్‌కరత్‌తో సహా వివిధ పార్టీల నేతలు హాజరు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్‌లో మొదటగా ఎన్నికైన ప్రభుత్వం నేడు కొలువుదీరనుంది. ఈ రాష్ట్ర పదో సీఎంగా, విభజిత జమ్మూకాశ్మీర్ మొదటి ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం ఉదయం 11:30 గంటలకు శ్రీనగర్‌లోని ఎస్‌కె ఇంటర్నేషనల్ ...13లో

## దేశ రక్షణలో రాజకీయాలొద్దు

వీఎల్ఎఫ్ ప్రాజెక్ట్ దేశానికి అత్యంత ఉపయోగకరం




- పర్యావరణానికి ఎలాంటి హానీ ఉండదు
- అబ్దుల్ కలాం జయంతి రోజున శంకుస్థాపన హర్షణీయం
- సీఎం రేవంత్ అండదండలు మరువలేనివి : కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- దేశ రక్షణలో తెలంగాణ కీలకం
- ఈ నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనివే
- నేవీ విద్యాసంస్థల్లో స్థానిక విద్యార్థులకు అవకాశం కల్పించాలి
- కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- దామగుండంలో కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్(నేవీ రాడార్ కేంద్రం)కు శంకుస్థాపన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

'దేశ భద్రత విషయంలో రాజకీయాలు వద్దు.. మేము రాజకీయం చేయడం లేదు. బలమైన, భద్రత కోసం వీఎల్ఎఫ్ స్టేషన్లు మన దేశానికి అత్యంత ముఖ్యమైనవి. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి రోజున నేవీ రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేయడం హర్షణీయం..' అని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న వీఎల్ఎఫ్ (వెరీలో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్ (నేవీ రాడార్ కేంద్రం)కు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నేవీ దళ ప్రధాన అధికారి దినేష్ త్రిపాఠి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడికి వచ్చామన్నారు. తపాలా వ్యవస్థను అనేక ఏండ్లుగా ఉపయోగించుకున్నామని చెప్పారు. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగమని, సమాచారం క్షణాల్లో చేరుతోందని అన్నారు. 30 ఏండ్ల నుంచి మన దేశం కమ్యూనికేషన్ వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. దేశం బలమైన మిలిటరీని నిర్మించడానికి కట్టుబడి ఉందన్నారు. రక్షణ రంగం పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, ...13లో

### నిర్బంధాల మధ్యే నేవీ రాడార్‌కు శంకుస్థాపన

దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న నేవీ రాడార్ శంకు స్థాపన నిర్బంధాల మధ్యే కొన సాగింది. కార్యక్రమాన్ని అడ్డుకుంటారన్న ఉద్దేశంతో సోమవారం అర్ధరాత్రి నుంచే పోలీసులు బీఆర్ఎస్, సీపీఐ(ఎం), ప్రజాసంఘాల నాయకులను అదుపులోకి తీసుకున్నారు. దామగుండం పరిసర ప్రాంతాల్లో ...13లో

### రాడార్ స్టేషన్ దేశభద్రతకు కీలకం

- దీనిపై రాజకీయాలు తగవు
- 1500 చెట్లను రీలొకేట్ చేస్తారు..
- లక్షల చెట్లను నరికేయరు
- వందలాది మంది స్థానికులకు ఉద్యోగావకాశాలు
- బీఆర్ఎస్ సర్కారే అనుమతులిచ్చి ఇప్పుడు ఆందోళనలు అనటం దుర్మార్గం : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

13లో..



## ఎన్నికల్లో ఉచిత హామీలపై సుప్రీం నోటీసులు

స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, ఈసీలకు ఆదేశాలు

న్యూఢిల్లీ : ఎన్నికల ప్రచారాల్లో రాజకీయ పార్టీలు చేసే ఉచిత వాగ్దానాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్(ఈసీ)ను కోరింది. బెంగళూరుకు చెందిన శశాంక్ జె శ్రీధర దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జస్టిస్ జె.బి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపి పై చర్యలు తీసుకున్నది.

శశాంక్ పిటిషన్‌ను అడ్వొకేట్ శ్రీనివాసన్ కోర్టుకు సమర్పించారు. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా నిరోధించేలా ఈసీ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. అనియంత్రిత ఉచిత హామీలు ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడేలా చేస్తాయనీ, ఓట్లు పొందిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి ఎలాంటి యంత్రాంగమూ లేదని తెలిపింది. ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పలు కేసులతో కలిపి దీనిని విచారించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. తక్షణ విచారణ జరపాలన్న సీనియర్ అడ్వొకేట్ విజయ్ హన్సారియా, పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగెంట్ అశ్వినీ ఉపాధ్యాయుల అభ్యర్థన తర్వాత కోర్టు పై విధంగా స్పందించింది. ఉచిత వాగ్దానాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయనీ, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించే ప్రజాకర్షక చర్యలపై పూర్తిగా నిషేధం విధించాలని ఉపాధ్యాయ్ తన పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ పద్ధతిని అరికట్టడానికి చర్యలను తీసుకోవాలని ఈసీని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చే అహేతుకమైన ఉచిత హామీలు ఓటర్లను ప్రభావితం చేస్తాయనీ, దీంతో ఎన్నికల ప్రక్రియ సమగ్రత దెబ్బ తింటుందని వివరించారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు మోగిన నగారా

షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ




- మహారాష్ట్రకు నవంబర్ 20న పోలింగ్
- జార్ఖండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో రెండు దశల్లో
- రెండు లోక్‌సభ, 48 శాసనసభ స్థానాల్లో ఉప ఎన్నికలకూ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో రెండు రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్టు ఈసీ ప్రకటించింది. ఇందుకోసం అక్టోబర్ 22న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు పేర్కొంది. 29వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణకు గడువు ఉండగా.. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 4 వరకు గడువు ఉంటుంది. ఇక నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించి.. 23న ఫలితాలు వెల్లడించనున్నట్టు ఈసీ వివరించింది. రాష్ట్రంలో మొత్తం 9.63 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. 1,00,186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తెలిపింది. కాగా, నవంబర్ 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. మరోవైపు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా ఈసీ షెడ్యూల్ విడుదల ...13లో

### వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ

13లో..



- అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక బాధ్యత ఖర్గేకు
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడి



## ప్రజలకు సేవ చేయరా?

ఐఏఎస్‌లకు క్యాట్ సూటి ప్రశ్న

- ఏపీకి వెళ్లాల్సిందే
- పిటీషన్ల తిరస్కరణ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ క్యాట్‌లో పిటిషన్లు వేసిన ఐఏఎస్‌లకు చుక్కెదురైంది. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని స్పష్టం చేస్తూ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్(క్యాట్) స్పష్టం చేసింది. ఈనెల తొమ్మిదిన కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దుచేయాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఏ. వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి. సృజనకు అక్కడ ఊరట లభించలేదు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు..అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవచేయాలని మీకు లేదా ? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం మార్గదర్శకాల్లో ఉందా ?' అని క్యాట్ ఐఏఎస్‌లను ప్రశ్నించింది. ఏక సభ్య కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫారసుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీచేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఆమ్రపాలి, రొనాల్డ్‌రాస్ తదితరులు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. అలాగే ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీచేయాలనీ, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దుచేయాలని ఐఏఎస్‌లు తమ పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దుచేయడంతోపాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ...13లో

## అదానీ సిమెంట్‌తో అపాయం

ప్రజారోగ్యం, పర్యావరణానికి ప్రమాదం

- ఎన్ఐటీ విశ్రాంత ప్రొఫెసర్ రామచంద్రయ్య
- ప్రతిఘటించకపోతే భవిష్యత్ లేదు :'పట్నం' రాష్ట్ర కార్యదర్శి డిజి
- రామన్నపేటలో అఖిలపక్షం, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సదస్సు



నవతెలంగాణ- రామన్నపేట

ప్రజారోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీసే సిమెంటు పరిశ్రమ ఏర్పడితే దాని కాలుష్యం ఫలితంగా జీవకోటి మనుగడకు ముప్పు తప్పదని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశ్రాంత ఆచార్యులు ఎ.రామచంద్రయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నిర్మించతలపెట్టిన అదానీ గ్రూపు అంబుజా సిమెంటు పరిశ్రమను వ్యతిరేకిస్తూ మంగళవారం స్థానిక రహదారి బంగ్లాలో అఖిలపక్ష పార్టీలు, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. 600 మంది వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ.. సిమెంటు పరిశ్రమ ద్వారా ఎగిసిపడే దుమ్ము, ధూళితో వాయు, శబ్ద, జల కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ప్రజా జీవనవ్యవస్థను స్తంభింపజేసే సిమెంటు పరిశ్రమకు వ్యతిరేకంగా ముందుగానే రాజకీయాలకతీతంగా పోరాడాలన్నారు. సిమెంట్‌లో కలిపే రసాయనాల మూలంగా ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పరిశ్రమ ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందనే ప్రచారం అశాస్త్రీయమన్నారు. గ్రామాల అభివృద్ధి తిరోగమనంలో ఉంటుందన్నారు. పచ్చని పొలాల్లో మంటలు పెట్టి భూముల ధరలు తగ్గించే కుట్రకు బలి కావద్దన్నారు. సిమెంటు పరిశ్రమ నుంచి విడుదలయ్యే వ్యర్థ రసాయనాలైన జిప్సం, స్లాగ్, క్లింకేర్, బొగ్గు, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి ప్రతిరోజూ గాలిలో కలవడంతో ప్రాణాంతక ఊపిరితిత్తులు, శ్వాసకోశ వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. చర్మ రోగాలు, గర్భస్రావాలు, చిన్నపిల్లల్లో ఎదుగుదల లోపించడం, కంటి చూపు ...13లో



## జీవో 81,85 ప్రకారం ఉద్యోగాలివ్వాలి

ప్రజా భవన్‌లో వీఆర్‌ఏల మాస్ రిప్రజెంటేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్.

వీఆర్ఏ వారసులకు జీవో 81, 85ల ప్రకారం వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏ జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ (వీఆర్ఏ జేఏసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రగతి భవన్ ఇన్‌చార్జి దివ్య దేవరాజన్,ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి సామూహిక వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెయ్యి మందికి పైగా వీఆర్ఏలు, వారి వారసులు హాజరయ్యారు. వినతి పత్రాలు స్వీకరించిన అధికారులు స్పందిస్తూ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రితో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ...5లో

### గ్రూప్-1కు లైన్‌క్లియర్

పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. గ్రూప్-1పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు కొట్టేసింది. దీంతో అక్టోబర్ 21 నుంచి 28 వరకు గ్రూప్-1 మెయిన్ ...2లో

### మహాయుతి డీలా

- పుంజుకుంటున్న ఎంవీఏ
- మహారాష్ట్రలో మారుతున్న రాజకీయాలు


3లో..



### సీఎం రేవంత్‌తో కొండా భేటీ

- వరుస వివాదాలపై చర్చ..
- జాగ్రత్తగా ఉండమని మందలింపు ?

13లో..



## అద్దె భవనాల్లో గురుకులాలు

1023 పాఠశాలల్లో 361కే సొంత భవనాలు

- బాత్రూంలు, స్నానాలకోసం గంటలపాటు క్యూ
- క్లాస్ రూముల్లోనే పడక
- గాలి, వెలుతురు అంతంతే
- ప్రహరీ, ప్లే గ్రౌండ్ మచ్చుకైనా లేవు
- ఇదీ మన రెసిడెన్షియల్ పాఠశాలల దుస్థితి

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

రాష్ట్రంలో ప్రస్తుతమున్న గురుకులాలు 1023. వీటిలో కేవలం 361 పాఠశాలలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. మిగతా 662 గురుకులాలు అద్దె భవనాల్లోనే కునారిల్లుతున్నాయి. రాష్ట్రంలో 70శాతానికిపైగా సంక్షేమ గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయన్న మాట. అవన్నీ విద్యార్థుల వసతిగృహాల స్వభావం లేని భవనాలు కావటంతో సమస్యలకు నిలయాలుగా మారాయి. విద్యార్థులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఊడిపోయిన బాత్రూం తలుపులు, పగిలిన కిటికీలు, తిరగని ఫ్యాన్లు, పాడైన నల్లా ట్యాపులు, సెప్టిక్ ట్యాంకు సమస్యలు.. ఇలా అనేక సమస్యలు దర్శనమిస్తున్నాయి. పరిష్కారానికి పూనుకోవాల్సిన సర్కార్ మీనమేషాలు లెక్కిస్తున్నది. మాటలు ఘనం. చేతలు శూన్యమన్నట్టుగా గురుకులాల నిర్వహణ ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### సమస్యలకు నిలయాలు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత భవనాల నిర్మాణానికి కృషి చేయకుండా అద్దె భవనాల్లో రెసిడెన్షియల్ గురుకులాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. దీంతో అవి సమస్యలకు నిలయాలుగా మారాయి. మూతపడ్డ ఇంజినీరింగ్ కళాశాలలు, కోళ్లఫారాలు, మండపాలే రెసిడెన్షియల్ విద్యాలయాలుగా మారాయి. ప్రతి ఏడాది పాఠశాలలను పెంచటం, అప్‌గ్రేడ్ చేయటం తప్పితే..వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించటంపై గత సర్కారు దృష్టి పెట్టలేదు. విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా బాత్రూమ్‌లు ఏ ఒక్క పాఠశాలలో లేవు. ప్రభుత్వ నియమాల ప్రకారం ఏడుగురికి ఒక బాత్రూం ఉండాలి. కానీ.. 20మంది విద్యార్థులకు ఒకటి చొప్పున ఉన్నాయంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కొన్నింటికి ప్రహరీగోడలు లేవు. మరి కొన్నింటికి కిటికీలు ఊడిపోయాయి. ఇంకొన్ని భవనాల్లో చదువు, పడక ఒక్క చోటనే..! గాలి, వెలుతురు సరిగా లేని గదుల్లో విద్యార్థుల అవస్థలు నరకాన్ని తలపిస్తున్నాయి.

### అద్దెలకే ప్రాధాన్యత

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ గురుకుల సొసైటీల పరిధిలోని సుమారు 662 గురుకులాలు అద్దె భవనాల్లోనే ఉన్నాయి. నిర్వహణ కోసం ఒక్కో గురుకులానికి నెలకు రూ. 20వేల చొప్పున ప్రభుత్వం చెల్లిస్తున్నా..అవి ...5లో



### గురుకులాలకు తాళాలు

- అద్దె బకాయిలు చెల్లించాలని యజమానుల హెచ్చరిక
- గేట్ల ముందు విద్యార్థులు, తల్లిదండ్రుల నిరీక్షణ
- కొన్ని చోట్ల తాళాలు తీసిన యజమానులు
- క్రిమినల్ కేసులు పెట్టాలని అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు

5లో..



# కొత్త సార్లొచ్చారు...

- నేడు బడుల్లో నూతన ఉపాధ్యాయుల చేరిక
- అన్ని జిల్లాల్లో కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగులు
- ఉదయం వాయిదా... మధ్యాహ్నం చేపట్టిన విద్యాశాఖ

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీరనుంది. డీఎస్సీ-2024లో ఎంపికైన నూతన ఉపాధ్యాయులు బుధవారం బడుల్లో చేరనున్నారు. అయితే నియామకపత్రాలు అందుకున్న ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ మంగళవారం చేపడతామంటూ విద్యాశాఖ ప్రకటించింది. అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్టు ఉదయం అధికారులు ప్రకటించారు. ఎంపిక జాబితా, పాఠశాలల్లో ఖాళీల వివరాలు రాకపోవడంతోపాటు సాంకేతిక సమస్యలు వచ్చాయంటూ అధికారులు వివరించారు. దీంతో కౌన్సెలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఉపాధ్యాయుల్లో ఆందోళన నెలకొంది. సాంకేతిక నిపుణులు సమస్యలను పరిష్కరించడంతో మంగళవారం మధ్యాహ్నం కౌన్సెలింగ్ నిర్వహించాలంటూ డీఈవోలకు విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

డీఈవో కార్యాలయాల్లోని అధికారులు ఉపాధ్యాయులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో నూతన ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే కౌన్సెలింగ్ చేరుకున్నారు. అన్ని జిల్లాల్లో మంగళవారమే కౌన్సెలింగ్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 10,006 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందించారు. మంగళవారం కౌన్సెలింగ్‌కు హాజరైన వారికి పోస్టింగ్‌లు కేటాయించారు. ఎవరైనా గైర్హాజరైతే బుధవారం వారికోసం కౌన్సెలింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వెంటనే వారికి అయితే వారంతా బుధవారమే కేటాయించిన పాఠశాలల్లో చేరాల్సి ఉంటుంది. ఇంకోవైపు మూడు నెలల క్రితం బదిలీ అయినా రిలీవ్ కాని సుమారు ఏడు వేల మంది ఉపాధ్యాయులు కొత్త స్కూళ్లలో చేరేందుకు ఎదురుచూస్తున్నారు. నూతన ఉపాధ్యాయులు రిపోర్టు చేయగానే, వారు బదిలీ అయిన పాఠశాలలకు వెళ్లాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఆదేశాలను మంగళవారం విద్యాశాఖ అధికారులు జారీ చేశారు. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఈ ఏడాది ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించింది. గతనెల 30న డీఎస్సీ ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈనెల రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు జిల్లాల్లో ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. ఈనెల తొమ్మిదిన 10,006 మంది ఉపాధ్యాయులకు నియామకాలను అందించారు. కోర్టు కేసులు, ఇతర కారణాల వల్ల 1,056 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లేదని విద్యాశాఖ ప్రకటించింది.

### 317 జీవో సమస్య కారణంగానే వాయిదా అంటూ ప్రచారం

నూతన ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ ప్రక్రియ వాయిదా పడటానికి సాంకేతిక సమస్య అంటూ విద్యాశాఖ అధికారులు చెప్పారు. కానీ 317 జీవో బాధితుల సమస్య అంటూ ప్రచారం సాగింది ఆ జీవో వల్ల కొంతమంది ఉపాధ్యాయులు తమ స్థానికతను కోల్పోయి ఇతర జిల్లాలకు కేటాయించారు. 317 జీవో బాధితుల సమస్యను పరిష్కరిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. దీంతో 317 జీవో బాధితుల సమస్యను పరిష్కరించకుండా డీఎస్సీ-2024 ద్వారా నూతన ఉపాధ్యాయులకు పోస్టింగులు ఇస్తే తమకు అన్యాయం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీనియార్టీ ఉన్నా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. 317 జీవో బాధితులకు న్యాయం జరిగే వరకు కౌన్సెలింగ్ ప్రక్రియను వాయిదా వేయాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. కానీ నూతన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్‌ను వెంటనే నిర్వహించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో విద్యాశాఖ అధికారులు మంగళవారం మధ్యాహ్నం నుంచి ఈ ప్రక్రియను చేపట్టడం గమనార్హం.

# విద్యార్థుల జీవితాలు నాశనం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రధాని మోడీకి గ్రూప్స్ అభ్యర్థుల ఫిర్యాదు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

విద్యార్థుల జీవితాలను రాష్ట్ర ప్రభుత్వం నాశనం చేస్తున్నదని పలువురు గ్రూప్స్ అభ్యర్థులు విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ప్రధాని మోడీకి ఈమెయిల్ ద్వారా మంగళవారం ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను ప్రధాని దృష్టికి తెస్తున్నామని వివరించారు. రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూ కొత్త ఆర్డినెన్స్ తీసుకురావడంతోపాటు జీవో నెంబర్ 29ని అక్రమంగా తెచ్చి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రిజర్వేషన్లు తొలగించిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా వ్యవహరిస్తోందని వివరించారు. గ్రూప్-1 పరీక్షకు మహిళా రిజర్వేషన్‌ను పరిగణనలోకి తీసుకోవడం లేదని పేర్కొన్నారు. అక్రమ చర్యల ద్వారా అనేకమంది స్థానికేతర విద్యార్థులను ఆహ్వానించారని తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తిక్‌ను, అధికారం, డబ్బుతో తారుమారు చేసి ప్రభావితం చేసి విద్యార్థుల తీర్పును మార్చారని పేర్కొన్నారు. పుల్ల కార్తీక్ కూడా రాష్ట్ర ప్రభుత్వంతో ఢీకొన్నారని వివరించారు. ఈ పరిణామాలన్నీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటున్నదని తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయంలో జోక్యం చేసుకుని విద్యార్థులకు సరైన న్యాయం అందించడానికి సహాయం చేయాలని కోరారు.

# గ్రూప్-1కు లైన్‌క్లియర్

(మొదటిపేజీ తరువాయి)

పరీక్షల నిర్వహణకు లైన్‌క్లియరైంది. గ్రూప్-1 కీని, రీ నోటిఫికేషన్లను సవాలు చేసిన పిటిషన్లను జస్టిస్ పుల్లా కార్తీక్ కొట్టివేస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. ప్రశ్నలకు తికమక జవాబులు ఉన్నాయని పిటిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చారు. గ్రూప్-1 వంటి ఉన్నత స్థాయి పోస్టుకు ఎంపికయ్యే అభ్యర్థులు ఆ విధమైన ఆలోచనలతో జవాబులు చెప్పాలన్న కమిషన్ వాదన ఆమోదయోగ్యంగా ఉందని తెలిపారు. ఈ విషయంలో టీజీపీఎస్సీ చేసిన వాదన ఆమోదయోగ్యంగా ఉందన్నారు. కొన్ని అంశాల్లో నిపుణుల అభిప్రాయం తప్పనిసరని, నిపుణుల అభిప్రాయాల్లో జోక్యం చేసుకోలేమన్నారు. ఇలాంటి విషయాల్లో నిర్ణయాన్ని నిపుణుల సంస్థలకే వదిలివేయాలన్నారు గ్రూప్-1 'కీ'పై టీజీపీఎస్సీ ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ నిర్ణయం తీసుకున్న తర్వాత కోర్టుల జోక్యానికి వీల్లేదన్నారు. అభ్యర్థులు 6,417 అభ్యంతరాలను సబ్జెక్ట్ నిపుణుల కమిటీ పరిశీలించిందన్నారు. అన్నింటినీ లోతుగా పరిశీలించిన తర్వాత పిటిషన్లను కొట్టివేస్తూ తీర్పు చెబుతున్నట్టు వెల్లడించారు.

**PUBLIC NOTICE**

It is for general information that I, SHADAN NOOR D/O MD MASIHUDDIN NOOR EX. WIFE OF MOHD. KALEEM R/O H.NO. 2-64/2/910, NTR NAGAR, GOPANPALLY, SERILINGAMPALLY, K.V. RANGAREDDY, TELANGANA-500019 declares that I got divorced from my husband MOHD. KALEEM vide ML. NO. 16/2023 dated 03.07.2024. Further I have changed my name and shall hereafter be known as SHANAYA M for all purposes in future.



PROCLAMATION REQUIRING ATTENDANCE OF DEFENDANT
(ORDER 5, rule 20 of the Code of Civil Procedure)
In the court of Sh. Ashutosh Kumar
District Judge (Commercial)-01, West
Room No. 201, 2nd Floor, Extension Block, Tis Hazari Courts, Delhi
Suit No. CS (COMM) 984/2022
Shri Vijay Deepak Arora
Proprietor Deepak Agencies
Versus
Vector Projects India Pvt. Ltd. And Anr.

To,
Defendant No.1
Vector Projects India Pvt. Ltd.
Kingston Heights
8-2-277/A/1,2,3 Road No.2,
Andhra Pradesh Real Estate,
Green Valley, Banjara Hills,
Hyderabad, Telangana-500034

THE DEFENDANTS ABOVE NAMED

WHEREAS you are intentionally evading service of summons it is hereby notified that if you shall not defend the case on the 26-10-2024 the day fixed for the final disposal, it will be heard and determined ex-parte.

Defendant shall file written statement within 30 days (extendable upto 120 days with the leave of the Court and subject to terms) from the date of service of process as pre amendment Proviso of Sub Rule 1 of Order 5 Rule 1 CPC as applicable to The Commercial Courts Act from the date of this publication.

Given under my hand and the seal of the court, this 09-10-2024.

Sd/
(Seal) District Judge (Commercial)-01, West
Tis Hazari Courts, Delhi

---

GHMC
తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం శేరిలింగంపల్లి సర్కిల్-20 ఎస్ఎల్‌పి జోన్: జిహెచ్ఎంసి
కొటేషన్ నెం.26/ఇఇ/సిఆర్‌ఎల్-20/ఎస్ఎల్‌పిజెడ్/జిహెచ్ఎంసి/2024-25 తేది:15-10-2024

జిహెచ్ఎంసి సర్కిల్-20 ఎస్ఎల్‌పి జోన్‌లో శేరిలింగంపల్లి సర్కిల్-20 వార్డు నెం.106లో [illegible] కొటేషన్ నెం.26/ఇఇ/సిఆర్‌ఎల్-20/ఎస్ఎల్‌పిజెడ్/జిహెచ్ఎంసి/2024-25, తేది:15-10-2024. పూర్తి వివరాల కోసం శేరిలింగంపల్లి సర్కిల్-20లోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా కోరడమైనది. [illegible] కొటేషన్ యొక్క సమర్పణ 16-10-2024 తేదీన ఉ.గం.10-30 నుండి ప్రారంభమవుతుంది. కొటేషన్ల యొక్క సమర్పణకు చివరి తేది:19-10-2024, మ.గం.12-00 వరకు. ప్రైస్ బిడ్ ప్రారంభ తేది:19-10-2024, మ.గం.1-00. పూర్తి వివరాల కోసం దయచేసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి సర్కిల్, శేరిలింగంపల్లి జోన్, జిహెచ్ఎంసి, మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర, శేరిలింగంపల్లి వద్ద సంప్రదించాల్సిందిగా కోరడమైనది. ఇతర వివరాల కోసం www.ghmc.gov.in వెబ్‌సైట్ వద్ద సంప్రదించి పొందవచ్చును.

DIPR R.O.No.5345-PP/CL/ADVT/1/2024-25, Dt: 15.10.2024

సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
సర్కిల్-20, జిహెచ్ఎంసి.



### ఫామ్ నెం.ఐఎన్‌సి-26

(కంపెనీల(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్30కు అనుగుణంగా)
(కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చేందుకు వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన)
కేంద్ర ప్రభుత్వం ఎదుట, సౌత్ ఈస్ట్ రీజియన్
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్ 30 సబ్‌రూల్ (5) క్లాజ్ (ఎ) విషయంలో
మరియు
**సింహపురి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్,** (సిఐఎన్:యు45203టిజి2010పిఎల్‌సి068791), దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: డోర్ నెం.1-80/40/ఎస్‌పి/58-65, శిల్పా హెరామ్స్ లేఅవుట్, గచ్చిబౌలి,హైదరాబాద్, తెలంగాణ-500 032 విషయంలో

....పిటిషనర్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం పిటిషనర్ కంపెనీ మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం 25,అక్టోబర్,2024 తేదీన జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టబడిన ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుంచి "తమిళనాడు రాష్ట్రం"కు మార్చాలని తీర్మానించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ ప్రతిపాదించినది.

మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే ఎంసిఎ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ఆమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజినల్ డైరెక్టర్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 14 (పద్నాలుగు) రోజుల్లోపు అసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయొచ్చు. దీనితో పాటు అప్లికంట్ కాపీని జతచేసి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.

అప్లికంట్ కంపెనీ చిరునామా:
డోర్ నెం.1-80/40/ఎస్‌పి/58-65, శిల్పా హెరామ్స్ లేఅవుట్, గచ్చిబౌలి,హైదరాబాద్, తెలంగాణ-500032.

సింహపురి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్
కొరకు మరియు తరఫున
సం/-
రాజమణి మాధవన్
డైరెక్టర్
డిఐఎన్: 06986076

తేది:13,అక్టోబర్, 2024
ప్రదేశం: హైదరాబాద్

### ఫామ్ నెం.ఐఎన్‌సి-26

(కంపెనీల(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్30కు అనుగుణంగా)
(కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి మార్చేందుకు వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన)
కేంద్ర ప్రభుత్వం ఎదుట, సౌత్ ఈస్ట్ రీజియన్
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్ 30 సబ్‌రూల్ (5) క్లాజ్ (ఎ) విషయంలో
మరియు
**రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ప్రయివేట్ లిమిటెడ్,** (సిఐఎన్:యు74900టిజి2009పిటిసి0632955), దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: డోర్ నెం.1-80/40/ఎస్‌పి/58-65, శిల్పా హెరామ్స్ లేఅవుట్, గచ్చిబౌలి,హైదరాబాద్-500 032, తెలంగాణ రాష్ట్రం విషయంలో

....పిటిషనర్

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం పిటిషనర్ కంపెనీ మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం 25,అక్టోబర్,2024 తేదీన జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టబడిన ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుంచి "తమిళనాడు రాష్ట్రం"కు మార్చాలని తీర్మానించింది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ ప్రతిపాదించినది.

మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే ఎంసిఎ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంప్రదించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ఆమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజినల్ డైరెక్టర్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయాత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి 14 (పద్నాలుగు) రోజుల్లోపు అసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయొచ్చు. దీనితో పాటు అప్లికంట్ కాపీని జతచేసి దిగువ పేర్కొన్న రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.

అప్లికంట్ కంపెనీ చిరునామా:
డోర్ నెం.1-80/40/ఎస్‌పి/58-65, శిల్పా హెరామ్స్ లేఅవుట్, గచ్చిబౌలి,హైదరాబాద్, తెలంగాణ-500032.

రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ప్రయివేట్ లిమిటెడ్
కొరకు మరియు తరఫున
సం/-
రాజమణి మాధవన్
డైరెక్టర్
డిఐఎన్: 06986076

తేది:13,అక్టోబర్, 2024
ప్రదేశం: హైదరాబాద్

### లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

**ICICI Bank** బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెరాసుర్ మెయిన్ రోడ్డు, బెంగళూర్-560068.

ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

| క్ర. సం. | రుణగ్రహీత/లు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్ | ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.) | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | ఎర్రోళ్ల సామ్ పీటర్/ ఎర్రోళ్ల ప్రవీణ/ TBHYD00006562416 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి సర్వే నెం.397లోని ఓపెన్ ప్లాట్, వార్డు నెం.4, బ్లాక్ నెం.7 విస్తీర్ణం 240చ.గ. లేదా 200.64చ.మీ. ప్లాన్‌లో పొందుపర్చినట్టుగా సంగారెడ్డి పట్టణం మరియు మండలం, మెదక్ జిల్లా, సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని నగరం, మెదక్ జడ్‌పి, సంగారెడ్డి, సంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లా సబ్-డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, సంగారెడ్డి మరియు హద్దులు: (విస్తీర్ణం 240చ.గ. లేదా 200.64చ.మీ., ఉత్తరం: ప్లాట్ నెం.117& 110, దక్షిణం: మంజూర్ అహ్మద్ యొక్క స్థలం, తూర్పు: ప్లాట్ నెం.117&110, పడమర:32' వెడల్పు రోడ్డు/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:10-10-2024 | 08/05/2024 Rs. 43,54,698.00/- | హైదరాబాద్ |
| 2. | గుగులోతు సాంబశివ రావు/ గుగులోతు హరి కిరణ్ నాయక్/ LBHYD00006783320/ TBHYD00006674576/ TBHYD00006674578 | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి డాక్యుమెంట్‌లోని వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ నివాసం యొక్క నెంబర్ 6-100/2/8, అపార్ట్‌మెంట్ నెం.1583, ప్లాట్ నెం.105పై చేపట్టబడిన నిర్మాణం, విస్తీర్ణం 171చ.గ. లేదా 142.97చ.మీ. నిర్మిత విస్తీర్ణం 1000చ.అ. (గ్రౌండ్ ఫ్లోర్ & మొదటి అంతస్తు యొక్క నిర్మిత విస్తీర్ణం 1000చ.అ., మొత్తం నిర్మిత విస్తీర్ణం 2000చ.అ. పైకప్పు ఆర్సీసీతో కప్పబడింది, సర్వే నెంబర్లు 273/ఎఎ1, 273/ఎఎ3, ముత్తంగి గ్రామంలోని తన్మయి హెరామ్స్, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం:30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.107/పార్ట్& ప్లాట్ నెం.103, తూర్పు: ప్లాట్ నెం.104, పడమర: ప్లాట్ నెం.106/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది:10-10-2024 | 27/05/2024 Rs. 65,15,139.00/- | హైదరాబాద్ |

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది:16,అక్టోబర్,2024
ప్రదేశం : హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

### లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

**ICICI Bank** బ్రాంచ్ చిరునామా: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెరాసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

దిగువ సంతకందారుడు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

| క్ర. సం. | రుణగ్రహీత(ల) పేరు/ రుణ ఖాతా నెంబర్ | ఆస్తి వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.) | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | పరిమి రెడ్డి గజేంద్ర రెడ్డి సుజిత పరిమి రెడ్డి/ LBHYD00005115133 | పైన సూచించిన మొదటి షెడ్యూల్ 'ఏ': గ్రామం, గ్రామపంచాయతీ & మండలం బాచుపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ లోని సర్వే నెం.311 నుండి 313, 317, సర్వే నెం.312 (ఇప్పుడు 312/ఏ/ఇ), 313 (ఇప్పుడు 313/ఏ), 317/పార్ట్, 316, 311, 312/ఏ-1, మరియు 317లోని భూమి మొత్తం భాగం, విస్తీర్ణం ఎక 9-18 1/2 గుంటలు లేదా 45798.5 చ.గ.లు, ఉత్తరం: పొరుగువారి భూమి, తూర్పు: రోడ్, పడమర: పొరుగువారి భూమి, దక్షిణం: రోడ్డు. పైన సూచించిన మొదటి షెడ్యూల్ 'బి': ఫ్లాట్ నెం: డిడబ్ల్యు1-507 (అనుబంధం-పి1) హెచ్ఎండిఏ ఆమోదిత ప్లాన్‌లో ఇది ఫ్లాట్ నెం: 83గా చూపబడింది మరియు జోడించిన ప్రకారం (అనుబంధం-పి2) బ్రోచర్‌లో ఇది ఫ్లాట్ నెం: బిడబ్ల్యు1-504గా చూపబడింది), ఐదవ అంతస్తులో, పేర్కొన్న విధంగా "కార్పెట్ ఏరియా"గా రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) చట్టం, 2016 ప్రకారం సుమారు 33.71చ.మీ.లు (40.32 చ.గ.లకి సమానం) మరియు బాల్కనీ ఏరియా సుమారు 2.390 చ.మీ.లు(2.850చ.గ.లకు సమానం), ఉమ్మడి ఏరియాలో దాదాపు 20.28చ.మీ.లు (24.27చ.గ.లకు సమానమైన) అవిభక్త వాటాతో పాటు మరియు మొత్తం 56.39చ.మీ.లు (67.43చ.గ.లకు సమానం.) విక్రయించదగిన ప్రాంతం మరియు 11.89 చ.మీ.ల స్థలంపై నిర్మించబడిన "అవాస్" అని పిలవబడే భవనం పైన వ్రాసిన మొదటి షెడ్యూల్‌లో మరింత ప్రత్యేకంగా వివరించబడింది. ఉత్తరం: ఫ్లాట్ నెం:బిడబ్ల్యు1-506, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, దక్షిణం: ఫ్లాట్ నెం:బిడబ్ల్యు1-508/ లాంఛనప్రాయ స్వాధీనతా: 10-10-2024న | 03/05/2024 Rs. 5,33,684.00/- | హైదరాబాద్ |

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: అక్టోబర్ 16, 2024
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత సంతకందారు
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

---

**పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
Piramal Capital & Housing Finance
రిజిస్టర్డ్ ఆఫీసు చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070.
CIN: L65910MH1984PLC032639, Web Side:- www.piramalfinance.com
బ్రాంచ్ చిరునామా: ధీరజ్ బాగ్, బిల్డింగ్ "ఎ", గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మోనాలిసా బిల్డింగ్ ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరినివాస్ సర్కిల్, నౌపాడ, థానే(వెస్ట్)-400602.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని చదవదగిన సెక్షన్ 3(1) ప్రకారం జారీచేసిన నోటీసు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా క్రింది సంతకందారులు పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (PCHFL) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్స్ యాక్ట్,2002 (సదరు చట్టం) ద్వారా సంక్రమించిన అధికారాలద్వారా డిమాండ్ నోటీసును జారీ చేశారు. సదరు చట్టంలోని సెక్షన్13(12)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ద్వారా అధీకృత అధికారి బకాయిలను చెల్లించాలని కోరుతూ సెక్షన్13(2) కింద రుణగ్రహీతలకు ("సదరు రుణగ్రహీతలకు") సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసులు జారీ చేశారు. పై విషయానికి సంబంధించి క్రింద పేర్కొన్న విధంగా చెప్పబడిన రుణగ్రహీతలు బకాయిల మొత్తాన్ని నోటీసు ప్రకటించిన 60 రోజుల్లో తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ పిసిహెచ్ఎఫ్ఎల్ మరోసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీతో సహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న ప్రకారం దిగువ పేర్కొన్న తేదీల నుంచి మరియు/వాస్తవంగా, సదరు రుణగ్రహీతలచే నిర్వహించిన ఇతర పత్రాలు/ రైటింగ్స్‌తో చదవగల రుణ ఒప్పందం క్రింద చెల్లించాల్సి ఉంటుంది. రుణాల చెల్లింపునకు సంబంధించి సెక్యూరిటీగా దిగువ పేర్కొన్న ఆస్తులను పిసిహెచ్ఎఫ్ఎల్ వద్ద సదరు రుణగ్రహీతలు తనఖా పెట్టడం జరిగింది.

| రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఎ తేదీతో మొత్తం | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి) |
|---|---|---|
| (ఎల్‌సి నెం.21100041877 హైదరా బాద్-అమీర్‌పేట బ్రాంచ్), భాస్కర్‌రెడ్డి దుబ్బ (రుణగ్రహీత),ఘనలక్ష్మి దుబ్బ (సహరుణగ్రహీత 1) | 16-09-2024/ రూ.2033880.5/- (రూ.ఇరవై లక్షల, ముప్పై మూడు వేల, ఎనిమిది వందల ఎనభై మాత్రమే మరియు ఐదు పైసలు) ఎన్‌పిఎ (08-09-2024) | ఫ్లాట్ నెం.బి 205, రెండో అంతస్తు, బి బ్లాక్, ఎస్విరాన్ టవర్స్, సర్వే నెం.30(ఏ)యు, బ్లాక్ నెం.1, మమతానగర్ కాలనీ, నాగోల్ గ్రామం,ఉప్పల్, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500074. |
| (ఎల్‌సి నెం. హెచ్ఎల్ఎస్ఎ0001ఎఫ్420, హైదరాబాద్ నాగోల్ బ్రాంచ్), కోదండరాం వరికుప్పల (రుణగ్రహీత), మంద రజిత (సహరుణగ్రహీత 1) | 16-09-2024 / రూ. 1716106.32/- (రూ.పదిహేడు లక్షల, పదహారు వేల, ఒక వంద ఆరు మాత్రమే మరియు ముప్పై రెండు పైసలు) ఎన్‌పిఎ (03-09-2024) | సర్వే నెం. 249 పార్ట్, అబ్దుల్లాపూర్‌మెట్, అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలో, ఆర్.వి. రంగారెడ్డి-501510, తెలంగాణ. |
| (ఎల్‌సి నెం. బిఎల్ఎస్ఎ00008278, హైదరాబాద్-అమీర్‌పేట మెయిన్ బ్రాంచ్), సాంబశివుడు గుళ్ల (రుణగ్రహీత), గుళ్ల స్వప్న (సహరుణగ్రహీత 1) | 16-09-2024 / రూ. 1591986.74/-(రూ.పదిహేను లక్షల, తొంభై ఒక్కవేల, తొమ్మిది వందల ఎనభై ఆరు మాత్రమే మరియు డెబ్బై నాలుగు పైసలు) ఎన్‌పిఎ (03-09-2024) | ఇ.నెం. 1270031, 198ఎజెడ్, రెడ్డీ కాలనీ, సివి రమణ డిగ్రీ అండ్ పిజి కాలేజ్, మంచిర్యాల-504208 |
| (ఎల్‌సి నెం. బిఎల్ఎస్ఎ000172ఓ2, హైదరాబాద్-కూకట్‌పల్లి బ్రాంచ్), బోసుపల్లి హరికృష్ణ (రుణగ్రహీత), బోసుపల్లి బాలకృష్ణ (సహరుణగ్రహీత 1) | 16-09-2024 / రూ. 1725047.94/-(రూ.పదిహేడు లక్షల, ఇరవై ఐదు వేల, నలభై ఏడు మాత్రమే మరియు తొంభై నాలుగు పైసలు) ఎన్‌పిఎ (03-09-2024) | ఇ.నెం. 2-50, గ్రౌండ్ ఫ్లోర్, హనుమాన్ ఆలయం సమీపంలో, ఇబ్రహీంపట్నం మండలం,ఆర్.వి. రంగారెడ్డి-501510, తెలంగాణ. |
| (ఎల్‌సి నెం. ఎమ్0078970, నిజామాబాద్ బ్రాంచ్), యెర్రోజు కిరణ్‌కాంత్ (రుణగ్రహీత), దూరశెట్టి ప్రవల్లిక (సహరుణగ్రహీత 1) | 16-09-2024/ రూ.3516129.49/-(రూ.ముప్పై ఐదు లక్షల, పదహారు వేల, ఒక వంద ఇరవై తొమ్మిది మాత్రమే మరియు నలభై తొమ్మిది పైసలు) ఎన్‌పిఎ (03-08-2023) | ఇ. నెం. 3-156/2/ఎఫ్/1, ఓపెన్ ప్లాట్ నెం.34 యొక్క పార్ట్, సర్వే నెం.706/2, నందిపేట, నిజామాబాద్, తెలంగాణ-503212. |
| (ఎల్‌సి నెం.16900000087, గచ్చిబౌలి బ్రాంచ్), ఫిలోమేనా తంబిరాజ్ (సహ-రుణగ్రహీత) (ఎం/ఎ. మరియు రుణగ్రహీత కీ.శే. శ్రీ.మెల్విన్ హారీ తంబిరాజ్ ఆరోగ్యస్వామి యొక్క చట్టబద్ధ వారసులు), టీనా గ్రేస్ (రుణగ్రహీత కీ.శే. శ్రీ.మెల్విన్ హారీ తంబిరాజ్ ఆరోగ్యస్వామి యొక్క భార్య మరియు చట్టబద్ధ వారసురాలు), నాథన్ మెల్విన్ (రుణగ్రహీత కీ.శే. శ్రీ.మెల్విన్ హారీ తంబిరాజ్ ఆరోగ్యస్వామి యొక్క కుమారుడు మరియు చట్టబద్ధ వారసులు) | 16-09-2024/ రూ.577833/-(రూ.ఐదు లక్షల, డెబ్బై ఏడు వేల, ఎనిమిది వందల ముప్పై మూడు మాత్రమే) ఎన్‌పిఎ (03-08-2024) | నెం. 201 కలిగిన మొత్తం ఆస్తి మరియు భాగం, 2వ అంతస్తులో, డాల్ఫిన్ అపార్ట్‌మెంట్స్, తోప్‌ఖానా, విజయనగర్ కాలనీ, బజార్‌ఘాట్, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500057., సరిహద్దులు:- తూర్పు: ఓపెన్ టు స్కై రోడ్డు దిశగా, పడమర: దారి మరియు కామన్ ప్యాసేజ్, ఉత్తరం : ఫ్లాట్ నెం.202, దక్షిణం : ఓపెన్ టు స్కై రోడ్డు దిశగా. |

పైన పేర్కొన్నట్టు PCHFL కు సదరు రుణగ్రహీతలు బకాయిలను చెల్లించుటలో విఫలం చెందితే, ఖర్చులు మరియు తదనంతరం ఏర్పడు పరిణామాలను సదరు రుణగ్రహీతల యొక్క పూర్తి రిస్క్‌పైన చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై PCHFL చే అవసరమైన చర్యలు తీసుకోబడును. PCHFL వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపంలో బదిలీ చేయుట నుండి చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టంలోని నియమాలు లేదా అందులోని రూల్స్‌లోని ఏదేని ఉల్లంఘన లేదా ఉల్లంఘించే ఎవరైనా వ్యక్తి, చట్టం క్రింద పేర్కొన్నట్లుగా జైలు శిక్ష మరియు/ లేదా జరిమానాకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

తేది: 16.10.2024
ప్రదేశం : హైదరాబాద్, తెలంగాణ

సం/- (అధీకృత అధికారి)
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**

kotak

రిజిస్టర్డ్ ఆఫీసు: 27బికెసి, సి27, జి బ్లాక్, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కోటక్ ఇన్ఫినిటీ, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటీ పార్క్, జెనరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్(ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

### వేలం- ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు దిగువ సూచించినట్టు బంగారు ఆభరణాలు/ వస్తువుల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. రుణగ్రహీత/లు వాయిదాలు మరియు బాకీయున్న బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు ఫలితంగా బకాయి మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీత/లను కోరుతూ బ్యాంకు నోటీసులను జారీచేసింది. అయితే, రుణగ్రహీత/లు వారి బాకీపడిన బకాయిలను తిరిగిచెల్లించుట/ క్లియర్ చేయుటలో విఫలం చెందియున్నందున, బ్యాంకుపేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేస్తుంది. దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాలవేలం దిగువ ఇవ్వబడిన ప్రదేశాల వద్ద నిర్వహించబడును.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/ తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-
తేది: 25 అక్టోబర్-2024, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం: సంబంధిత బ్రాంచ్ ఆవరణలలో

| ApplApac | వినియోగదారుని పేరు | రాష్ట్రం | సబ్ లోకేషన్ | బ్రాంచి పేరు | స్థూల బరువు | వేలం తేది |
|---|---|---|---|---|---|---|
| GLN3152868 | అల్వాల శివ కుమార్ | తెలంగాణ | హైదరాబాద్ | సర్దార్‌పటేల్ రోడ్ | 239.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3096405 | అంజలీ వైష్ణవి | తెలంగాణ | హైదరాబాద్ | ఐకాన్ బిల్డింగ్ | 20.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3005709 | బాదం అనిత | తెలంగాణ | హైదరాబాద్ | కావూరి హిల్స్ | 15.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3239810 | గాధ శివ కుమార్ | తెలంగాణ | హైదరాబాద్ | దిల్‌సుఖ్‌నగర్ | 57.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3160946 | కలరి వెంకట దుర్గ | తెలంగాణ | హైదరాబాద్ | కూకట్‌పల్లి | 34.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3221656 | కల్లేపల్లి గీతం | తెలంగాణ | హైదరాబాద్ | ఐకాన్ బిల్డింగ్ | 39.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2982031 | కుంచాల నాగ శ్రీను | తెలంగాణ | హైదరాబాద్ | కూకట్‌పల్లి | 51.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3248865 | మునుసు రాధకృష్ణ | తెలంగాణ | హైదరాబాద్ | మలక్‌పేట్ | 43.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3251490 | పోలీస్ పాటిల్ సునీత | తెలంగాణ | హైదరాబాద్ | అబిడ్స్ రోడ్ | 25.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3082838 | షేక్ నవీద్ అహ్మద్ | తెలంగాణ | హైదరాబాద్ | వనస్థలిపురం | 178.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3300018 | అబ్దుల్ అజీజ్ ఎస్ | తెలంగాణ | హైదరాబాద్ | బిహెచ్ఇఎల్ టౌన్ | 14.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3116093 | ఆనంద్ కుమార్ చౌబే | తెలంగాణ | హైదరాబాద్ | చంపాపేట్ | 62.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3036543 | అనంత పుష్పవతి | తెలంగాణ | హైదరాబాద్ | ఖమ్మం | 54.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3188539 | అనంత పుష్పవతి | తెలంగాణ | హైదరాబాద్ | ఖమ్మం | 48.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3367619 | అనిశెట్టి సింధూజ | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 138.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3361502 | అన్నం రామ్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | హుజూరాబాద్ | 34.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3361540 | అన్నం రామ్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | హుజూరాబాద్ | 30.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3336306 | బి యాదగిరి | తెలంగాణ | హైదరాబాద్ | చంపాపేట్ | 108.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3252877 | బండే శ్రీకాంత్ | తెలంగాణ | హైదరాబాద్ | రామంతాపూర్ | 216.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3211074 | బండి సరోజా | తెలంగాణ | హైదరాబాద్ | హుజూరాబాద్ | 75.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3368122 | బానోతు రమేష్ | తెలంగాణ | హైదరాబాద్ | హిమాయత్‌నగర్ | 34.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2803335 | బత్తుల రాజు | తెలంగాణ | హైదరాబాద్ | బోయిన్‌పల్లి | 23.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3351099 | బొడ్డుల సమత | తెలంగాణ | హైదరాబాద్ | కరీంనగర్ | 33.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3335006 | బొక్క మునేందర్ | తెలంగాణ | హైదరాబాద్ | హబ్సిగూడ | 26.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3363948 | బొల్లికొండ నాగేశ్వరరావు | తెలంగాణ | హైదరాబాద్ | సరూర్‌నగర్ | 96.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3329899 | బృందావనం కమల్ విహారి | తెలంగాణ | హైదరాబాద్ | బిహెచ్ఇఎల్ టౌన్ | 8.40 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3334917 | బూడిద సతీష్ కుమార్ | తెలంగాణ | హైదరాబాద్ | కరీంనగర్ | 19.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3295287 | బురక శ్రీనివాస రావు | తెలంగాణ | హైదరాబాద్ | చంద్రలోక్ | 39.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3367584 | చల్లా నరేష్ నాయుడు | తెలంగాణ | హైదరాబాద్ | సనత్‌నగర్ | 31.20 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3376383 | చంద్రకళ బాలం | తెలంగాణ | హైదరాబాద్ | రామంతాపూర్ | 344.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2951534 | చెలిమల శేఖర్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | ఏఎస్‌రావు నగర్ | 54.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3386390 | చెట్టుపల్లి వినయ వర్ధన్ | తెలంగాణ | హైదరాబాద్ | కావూరిహిల్స్ | 32.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3319448 | చెవ్వ ఉపేందర్ | తెలంగాణ | హైదరాబాద్ | రామంతాపూర్ | 19.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3270981 | చింతా లక్ష్మణ్ రావు | తెలంగాణ | హైదరాబాద్ | కరీంనగర్ | 25.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2971713 | చింతలపాటి శ్రావణ్ కుమార్ | తెలంగాణ | హైదరాబాద్ | దిల్‌సుఖ్‌నగర్ | 30.20 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3289780 | దాసరి జీవన్ | తెలంగాణ | హైదరాబాద్ | అమీర్‌పేట్ | 7.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3291969 | దాసరి జీవన్ | తెలంగాణ | హైదరాబాద్ | అమీర్‌పేట్ | 11.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3276688 | దేశెట్టి రాజు | తెలంగాణ | హైదరాబాద్ | సిద్దిపేట్ | 19.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3169009 | దేవినేని అనిల్ కుమార్ | తెలంగాణ | హైదరాబాద్ | దిల్‌సుఖ్ నగర్ | 34.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2825274 | ధనపాల్ శివ చరణ్ | తెలంగాణ | హైదరాబాద్ | ఆర్మూర్ | 73.60 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3118394 | ఎంజమూరి అనిల్ | తెలంగాణ | హైదరాబాద్ | మలక్‌పేట్ | 6.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3249437 | గంటల జైపాల్ | తెలంగాణ | హైదరాబాద్ | చంపాపేట్ | 20.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3290972 | గటాడి విఘ్నేశ్వర్ | తెలంగాణ | హైదరాబాద్ | ఆర్మూర్ | 16.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3105814 | గోలి శ్రీలత | తెలంగాణ | హైదరాబాద్ | హుజూరాబాద్ | 258.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3344311 | గొట్టం విజయలక్ష్మి | తెలంగాణ | హైదరాబాద్ | చంపాపేట్ | 35.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3031534 | గుడిమళ్ల సురేష్‌బాబు | తెలంగాణ | హైదరాబాద్ | కూకట్‌పల్లి | 46.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3357731 | గుండెబోయిన రంజిత్ కుమార్ | తెలంగాణ | హైదరాబాద్ | ఎస్‌విఎస్ రోడ్ | 17.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2897459 | జంబుల నరేందర్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | కూకట్‌పల్లి | 65.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3216489 | జంపన వెంకట నీలిమా | తెలంగాణ | హైదరాబాద్ | కూకట్‌పల్లి | 38.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3209330 | జెని రాణెమ్మ | తెలంగాణ | హైదరాబాద్ | మహబూబ్‌నగర్ | 316.20 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3185739 | కక్కిరేణి వినోద్ | తెలంగాణ | హైదరాబాద్ | ముషీరాబాద్ | 222.40 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3300022 | కల్వకోలు సందీప్ | తెలంగాణ | హైదరాబాద్ | కావూరిహిల్స్ | 13.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3071014 | కమతం రాజు | తెలంగాణ | హైదరాబాద్ | కరీంనగర్ | 9.60 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2937370 | కంది శ్రీకాంత్ | తెలంగాణ | హైదరాబాద్ | సిద్దిపేట్ | 10.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3366622 | ఖేలావత్ తులిషా | తెలంగాణ | హైదరాబాద్ | చందానగర్ | 15.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3310508 | కొనుగంటి సందీప్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | దిల్‌సుఖ్‌నగర్ | 8.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3361705 | కొనుగంటి సందీప్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | దిల్‌సుఖ్‌నగర్ | 77.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3367512 | కొర్ర జ్యోతి | తెలంగాణ | హైదరాబాద్ | సరూర్‌నగర్ | 15.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3082413 | కొటికలపూడి లక్ష్మీ శైలజ | తెలంగాణ | హైదరాబాద్ | చందానగర్ | 10.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3335228 | కుమ్మరి సాయిలు | తెలంగాణ | హైదరాబాద్ | కామారెడ్డి | 28.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2803634 | లంక శ్రీనివాస్ గౌతమ్ | తెలంగాణ | హైదరాబాద్ | చందానగర్ | 15.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3023326 | లక్ష్మా రెడ్డి నాయిని | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 144.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3023345 | లక్ష్మా రెడ్డి నాయిని | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 229.40 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3184289 | లక్ష్మా రెడ్డి నాయిని | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 131.20 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3293174 | మద్దికుంట బాల్ రాజు | తెలంగాణ | హైదరాబాద్ | సిద్దిపేట్ | 114.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3241241 | మండలపు ఉషా | తెలంగాణ | హైదరాబాద్ | అమీర్‌పేట్ | 22.60 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2203618 | మేడారం ప్రతిభ | తెలంగాణ | హైదరాబాద్ | దిల్‌సుఖ్‌నగర్ | 121.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3384254 | మెరుగు లత | తెలంగాణ | హైదరాబాద్ | ఎస్‌విఎస్ రోడ్ | 29.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3309541 | మహమ్మద్ మహబూబ్ పాషా | తెలంగాణ | హైదరాబాద్ | ఎస్‌విఎస్ రోడ్ | 40.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3309580 | మహమ్మద్ మహబూబ్ పాషా | తెలంగాణ | హైదరాబాద్ | ఎస్‌విఎస్ రోడ్ | 35.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3370499 | మహమ్మద్ ముజాహిద్ సుల్తాన్ | తెలంగాణ | హైదరాబాద్ | సర్దార్‌పటేల్ రోడ్ | 147.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3290746 | మొహమ్మద్ హుస్సేన్ | తెలంగాణ | హైదరాబాద్ | బంజారాహిల్స్ | 73.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3299725 | మొహమ్మద్ హుస్సేన్ | తెలంగాణ | హైదరాబాద్ | బంజారాహిల్స్ | 65.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2952911 | ముదావత్ అనూష | తెలంగాణ | హైదరాబాద్ | ఏఎస్ రావునగర్ | 20.40 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2947035 | నేహంత్ నాయుడు | తెలంగాణ | హైదరాబాద్ | కూకట్‌పల్లి | 194.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3273613 | నేనావత్ రమేష్ | తెలంగాణ | హైదరాబాద్ | హబ్సిగూడ | 24.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3209831 | పల్లపు అంకమ రాజు | తెలంగాణ | హైదరాబాద్ | వనస్థలిపురం | 24.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3210652 | పల్లపు అంకమ రాజు | తెలంగాణ | హైదరాబాద్ | వనస్థలిపురం | 82.90 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3368402 | పాల్వంచ మల్లేశం | తెలంగాణ | హైదరాబాద్ | కూకట్‌పల్లి | 25.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3127160 | పాటిబండ్ల యెహెషువ | తెలంగాణ | హైదరాబాద్ | సిద్దిపేట్ | 32.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3309295 | పవన్ కుమార్ పట్లేవార్ | తెలంగాణ | హైదరాబాద్ | చందానగర్ | 49.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3014247 | పెండ్లి త్రివేణి | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 95.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3322294 | పింజరి షేక్ పాషలి | తెలంగాణ | హైదరాబాద్ | ఐజా | 20.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2967812 | పిట్ల సురేష్ | తెలంగాణ | హైదరాబాద్ | సిద్దిపేట్ | 25.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3382290 | పూడి మురళీ కృష్ణ | తెలంగాణ | హైదరాబాద్ | చందానగర్ | 29.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2983090 | పుల్లూరి పద్మ | తెలంగాణ | హైదరాబాద్ | సిద్దిపేట్ | 262.60 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3333298 | రాజన సురేంద్ర | తెలంగాణ | హైదరాబాద్ | చందానగర్ | 24.50 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3372360 | రామగిరి రవీందర్ | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 53.40 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3372467 | రామగిరి రవీందర్ | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 31.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2886310 | సబ్బు శ్రీకాంత్ | తెలంగాణ | హైదరాబాద్ | మంచిర్యాల | 30.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3242537 | షహీద్ మొహమ్మద్ | తెలంగాణ | హైదరాబాద్ | ఎస్‌విఎస్ రోడ్ | 61.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3160072 | శనిగరపు శ్రీనివాస్ | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 12.10 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3159469 | శనిగరపు శ్రీనివాస్ | తెలంగాణ | హైదరాబాద్ | సుబేదారి | 24.20 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3107840 | శ్రీనివాస రావు పసుపులేటి | తెలంగాణ | హైదరాబాద్ | కూకట్‌పల్లి | 36.30 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3099412 | సుధగాని సురేష్ | తెలంగాణ | హైదరాబాద్ | ఏఎస్ రావు నగర్ | 25.00 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3381830 | సయ్యద్ షా నవేజ్ | తెలంగాణ | హైదరాబాద్ | ఐకాన్ బిల్డింగ్ | 35.40 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3166845 | తాటిపర్తి నవీన్ కుమార్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | వనస్థలిపురం | 103.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3360631 | తప్పెట మంజునాథ్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | అమీర్‌పేట్ | 39.60 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3360670 | తప్పెట మంజునాథ్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | అమీర్‌పేట్ | 56.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3334902 | వి కొండలు | తెలంగాణ | హైదరాబాద్ | సుచిత్ర సర్కిల్ | 30.40 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN2808942 | వి రాజు | తెలంగాణ | హైదరాబాద్ | సర్దార్‌పటేల్ రోడ్ | 11.80 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3203671 | వద్యా శోభ | తెలంగాణ | హైదరాబాద్ | బిహెచ్ఇఎల్ టౌన్ | 30.70 | 25-10-2024 : తేదీన/తర్వాత |
| GLN3369268 | వుయ్యూరు కౌశిక్ రెడ్డి | తెలంగాణ | హైదరాబాద్ | చందానగర్ | 134.60 | 25-10-2024 : తేదీన/తర్వాత |

వేలం రోజున రెండు ఇటీవలి ఫోటోగ్రాఫులతో పాటు వెరిఫికేషన్ కొరకు వారి ఒరిజినల్‌తోపాటు వారి ఫోటో-గుర్తింపు, సంతకం మరియు నివాస రుజువు యొక్క కాపీని దాఖలు చేయవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది. బిడ్డరుదారులకు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండానే వేలం నిర్వహించు యొక్క వేదిక/ తేది/ సమయం మార్పుచేయు లేదా రద్దుచేయు అధికారాలను బ్యాంకు కలిగియుంటుంది.
వేలం ప్రక్రియ యొక్క ఖర్చును వినియోగదారుని ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఖాతా మొత్తానికి బిడ్ మొత్తం సరిపోని విషయంలో మిగతా మొత్తాన్ని వినియోగదారుని నుండి రికవరీచేయు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.
వేలం నియమ & నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, మీరు దిగువ పేర్కొన్న వ్యక్తి/లన్ను సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది.
కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్., ఫోన్: 9700699936

# మహాయుతి డీలా

## పుంజుకుంటున్న ఎంవీఏ

- మహారాష్ట్రలో మారుతున్న రాజకీయాలు



**ముంబయి :** మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ హడావిడి మొదలైంది. హర్యానాలో హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకున్న బీజేపీ మరాఠా కోటలో కూడా పాగా వేయాలని ప్రయత్నిస్తోంది. అయితే కమలదళంలో కానీ, అధికార కూటమిలో భాగస్వామ్య పక్షాలైన ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీ పార్టీలలో కానీ ఏ కోశానా ఉత్సాహం కన్పించడం లేదు. రిజర్వేషన్ కోసం మరాఠాలు, ఓబీసీలు సాగించిన ఆందోళన మొదలు కొని సోయాబీన్, చెరకు రైతులలో అసంతృప్తి, ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో తగిలిన ఎదురు దెబ్బలు, అధికార కూటమిలో కుమ్ములాటల వరకూ...మహాయుతి ప్రభుత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దీనికితోడు ఎన్సీపీ నేత బాబా సిద్దీఖీ హత్య నేపథ్యంలో రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతి భద్రతల పరిస్థితిపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

మరోవైపు ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) ఎన్నికలకు సిద్ధమవుతోంది. హర్యానాలో ఎదురైన ఓటమితో కాంగ్రెస్ కొంత వరకూ డీలా పడింది. అయినా ఇటీవలి సార్వత్రిక ఎన్నికలలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్‌తో పాటు మిత్రపక్షాలైన శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) పార్టీలలో ఆశలు రేపుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పునరావృతం అయితే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది తామేనని ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

2019 శాసనసభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలో అనేక రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. శివసేన, ఎన్సీపీ పార్టీలు నిట్టనిలువునా చీలిపోయాయి. చివరికి బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన కలిసి మహాయుతి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. షిండే ముఖ్యమంత్రి అయ్యారు. 2023 జులైలో అజిత్ పవార్ నేతృత్వంలో కొంతమంది ఎన్సీపీ నేతలు వేరు కుంపటి పెట్టి మహాయుతి ప్రభుత్వంలో చేరారు. ఇందుకు ప్రతిఫలంగా అజిత్ పవార్‌ను ఉప ముఖ్యమంత్రి పదవి వరించింది. అయితే

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలు అధికార కూటమికి షాక్ ఇచ్చాయి. ఫిరాయింపు రాజకీయాలను ఓటర్లు తిరస్కరించారు. న్యాయస్థానాలు తిరుగుబాటుదారులకే పార్టీ పేరు, గుర్తు ఇచ్చినప్పటికీ ప్రజలు మాత్రం ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్ నాయకత్వాలకే జై కొట్టారు. బీజేపీ తాను పోటీ చేసిన 28 స్థానాలలో కేవలం తొమ్మిదింటిని మాత్రమే గెలుచుకుంది. 2019 ఎన్నికలలో ఆ పార్టీకి 23 స్థానాలు లభించాయి. శివసేన బలం కూడా 15 నుండి 7కు, ఎన్సీపీ బలం 4 నుంచి ఒకటికి పడిపోయింది. 2019లో బీజేపీకి 27.8 శాతం ఓట్లు రాగా తాజా ఎన్నికలలో 26.2 శాతం వచ్చాయి. శివసేన ఓటింగ్ 23.5 శాతం నుండి 13 శాతానికి, ఎన్సీపీ ఓటింగ్ 15.5 శాతం నుండి 3.6 శాతానికి తగ్గింది. ఆయా పార్టీలలో ఏర్పడిన చీలికలే దీనికి కారణం. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన 16.5 శాతం ఓట్లతో 9 స్థానాలను, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 10.3 శాతం ఓట్లతో 8 స్థానాలను గెలుచుకున్నాయి.

మహారాష్ట్రలో ఏర్పడిన వ్యవసాయ సంక్షోభం కారణంగా అన్నదాతలు అధికార కూటమిపై ఆగ్రహంతో ఉన్నారు. దీనికితోడు రిజర్వేషన్ల కోసం మరాఠాలు జరిపిన ఆందోళన మహాయుతి ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. రిజర్వేషన్లపై దళితులు కూడా అధికార కూటమికి దూరమైపోయారు. మరోవైపు ఎంవీఏకు 30 లోక్‌సభ స్థానాలు లభించాయి. కాంగ్రెస్ తాను పోటీ చేసిన 17 స్థానాలలో 13 సీట్లను గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. శివసేన (యూబీటీ) 21 స్థానాలకు పోటీ చేసి 9 సీట్లను, ఎన్సీపీ (పవార్) 10 సీట్లకు పోటీ చేసి ఎనిమిది స్థానాలను గెలుచుకున్నాయి. ఓట్ల శాతం విషయానికి వచ్చే సరికి రెండు కూటముల మధ్య హోరాహోరీ పోరే నడిచింది. ఎంవీఏకు 43.71 శాతం, మహాయుతికి 43.55 శాతం ఓట్లు లభించాయి.



**అతి విశ్వాసం వద్దు : మహారాష్ట్ర నేతలకు రాహుల్ హెచ్చరిక**

అతి విశ్వాసం తగదని, రాబోయే శాసనసభ ఎన్నికలలో కలసికట్టుగా కృషి చేసి విజయం సాధించాలని మహారాష్ట్ర పార్టీ నేతలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచించారు. మహారాష్ట్రకు చెందిన సీనియర్ నేతలతో పార్టీ కేంద్ర నాయకత్వం సోమవారం సమావేశమైంది. హర్యానా ఎన్నికలలో తగిలిన ఎదురు దెబ్బల నేపథ్యంలో ప్రతి అడుగూ జాగ్రత్తగా వేస్తూ ముందుకు సాగాలని వారిని కోరింది. మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభ ఎన్నికలు ఇండియా కూటమికి కీలకంగా మారాయి. హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో విజయాలు సాధించలేక పోయింది. లోక్‌సభ ఎన్నికలలో బీజేపీని మెజారిటీకి దూరం చేయగలిగిన కాంగ్రెస్... హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికలలో అతి విశ్వాసాన్ని కనబరచింది. కానీ ఫలితాలు ఆ పార్టీని నిరాశలో ముంచేశాయి. ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రా లకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో విజయాన్ని సాధించాలని కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాలు పట్టుదలగా ఉన్నాయి. మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (శరద్ పవార్) మధ్య సీట్ల సర్దుబాటు కుదుర్చుకోవడం కీలకంగా మారింది.

## ఎన్నికల వేళ అజిత్‌కు ఎదురు దెబ్బ

**పవార్ గూటికి చేరనున్న ఎమ్మెల్యే**

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన తరుణంలో అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి ఎదురు దెబ్బ తగిలింది. సతారా జిల్లా పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రాజె నాయక్-నింబాల్కర్ ఎన్సీపీ (అజిత్)కి రాజీనామా చేసి, శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ గూటికి చేరబోతున్నారు. ఫాల్టన్ సిట్టింగ్ ఎమ్మెల్యే దీపక్ చవాన్ కూడా పవార్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు. సంజీవ్ రాజె సోదరుడు, ఎమ్మెల్సీ రామ్ రాజె నాయక్ నింబాల్కర్ మాత్రం పార్టీ లోనే ఉంటానని, అయితే ఎన్నికల ప్రచారానికి వెళ్లబోనని స్పష్టం చేశారు. తాము గతంలో భౌతికంగా మాత్రమే పార్టీని వీడామని, కానీ మానసికంగా శరద్ పవార్‌తోనే ఉన్నామని సంజీవ్ రాజె తెలిపారు. నాయక్- నింబాల్కర్ రాజకుటుంబానికి సతారా, దాని పొరుగు జిల్లాలో మంచి పేరుంది. ఈ కుటుంబం చేరికతో శరద్ పవార్ పార్టీకి బలం చేకూరినట్లయింది. మహాయుతితో తనకు చేదు అనుభవాలు ఎదురయ్యాయని సంజీవ్ రాజె చెప్పారు. కాగా మహాయుతితో తాను ఎన్నడూ సౌకర్యవంతంగా లేనని సిట్టింగ్ ఎమ్మెల్యే దీపక్ చవాన్ చెప్పారు.



లోక్‌సభ ఎన్నికలకు ముందు సోలాపూర్ ప్రాంతానికి చెందిన మొహితే-పాటిల్ కుటుంబాన్ని శరద్ పవార్ తన గూటికి చేర్చారు. కొద్ది రోజుల క్రితం కొల్హాపూర్‌కు చెందిన సమర్‌జీత్ సింగ్ ఘాడ్గే, ఇందాపూర్‌కు చెందిన హర్షవర్ధన్ పాటిల్ కూడా శరద్ పార్టీలో చేరారు. వీరందరూ ఆయన ప్రాంతాలలో ప్రభావం చూపగలిగిన నేతలే.



## లెఫ్టినెంట్ గవర్నర్‌పై పిటిషన్ తిరస్కృతి

**హైకోర్టునే ఆశ్రయించాలని సూచన**

**న్యూఢిల్లీ :** జమ్మూకాశ్మీర్ శాసనసభకు ఐదుగురు సభ్యులను నామినేట్ చేసేందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్న అధికారాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌ను అనుమతించింది. జమ్మూకాశ్మీర్ శాసనసభ లో 119 స్థానాలు ఉన్నాయి. వీటిలో 90 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 24 స్థానాలను పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు ఉద్దేశించారు. 2019 సంవత్సరం నాటి జమ్మూకాశ్మీర్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 15కు చేసిన సవరణల ప్రకారం లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఐదుగురు సభ్యులను నామినేట్ చేసే అధికారం ఉంది.

లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్న అధికారాన్ని సవాలు చేస్తూ రవీందర్ కుమార్ శర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. శాసనసభ్యులను నామినేట్ చేస్తే ప్రజా తీర్పును తక్కువ చేసినట్టు అవుతుందని ఆయన వాదించారు. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమికి 48 మంది సభ్యులు ఉన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఐదుగురిని నామినేట్ చేస్తే ప్రతిపక్షం బలం 47కి చేరుతుంది. అంటే పాలక పక్షానికి ప్రతిపక్షం కంటే ఒక్క సీటు మాత్రమే ఎక్కువ ఉంటుంది. నామినేటెడ్ సభ్యుల సంఖ్యను సవరణ ద్వారా ఐదు నుండి పదికి పెంచితే ఏం జరుగుతుంది?' అని ఆయన ప్రశ్నించారు. దీనిపై జస్టిస్ ఖన్నా స్పందిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఇంకా తన అధికారాన్ని ఉపయోగించుకోలేదని తెలిపారు. దీనిపై ముందుగా జమ్మూకాశ్మీర్-లడఖ్ హైకోర్టును ఆశ్రయించాలని సూచించారు.

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ

**కమిటీ చైర్మెన్ తీరుపై జోక్యం చేసుకోండి : ప్రతిపక్ష ఎంపీలు**

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**



వక్ఫ్ (సవరణ) బిల్లును ప్యానెల్ చైర్మెన్ జగదాంబికా పాల్ పరిశీలించినా సంయుక్త కమిటీ సమావేశంలో 'పార్లమెంటరీ ప్రవర్తనా నియమావళిని తీవ్రంగా ఉల్లంఘించడం'పై ప్రతిపక్ష ఎంపీలు మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. వక్ఫ్ అవకతవకల ఆరోపణలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కె. రెహమాన్ ఖాన్‌లతో సహా పలువురు ప్రతిపక్ష నేతల పేర్లను పేర్కొన్న కర్నాటక రాష్ట్ర మైనారిటీల కమిషన్ మాజీ చైర్మెన్ అన్వర్ మణిప్పాడి తీరుతో పలువురు ప్రతిపక్ష ఎంపీలు కమిటీ సమావేశాన్ని సోమవారం బహిష్కరించారు. సమావేశాలు జరుగుతున్న తీరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. "కమిటీ కార్యకలాపాలను చైర్మెన్ జగదాంబికా పాల్ పక్షపాత ధోరణితో నిర్వహించారు" అని ప్రతిపక్ష సభ్యులు గౌరవ్ గొగోయ్, సయ్యద్ నసీర్ హుస్సేన్, ఇమ్రాన్ మసూద్ (కాంగ్రెస్), ఎ. రాజా,ఎంఎం అబ్దుల్లా (డీఎంకే), అసదుద్దీన్ ఒవైసీ (ఏఐఎంఐఎం), కల్యాణ్ బెనర్జీ (టీఎంసీ) లేఖలో పేర్కొన్నారు. వక్ఫ్ (సవరణ) బిల్లుపై జాయింట్ కమిటీ సోమవారం మణిప్పాడిని 2012 కర్నాటక వక్ఫ్ స్కామ్ నివేదిక సందర్భంలో ముసాయిదా చట్టంపై తన అభిప్రాయాలను వినడానికి అనుమతించింది. అయితే "ఆయన కమిటీ ముందు ప్రవేశపెట్టిన నోట్‌లో వక్ఫ్ (సవరణ) బిల్లు 2024పై ఎటువంటి పరిశీలనలు లేవు. బదులుగా, ఆ నోటు రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేతో సహా కర్నాటక కాంగ్రెస్ నాయకుల పై రాజకీయ ప్రేరేపిత ఆరోపణలతో నిండి ఉంది" అని లేఖలో పేర్కొన్నారు. తమ నిరసనలను తెలియజేయడానికి కమిటీ సభ్యులకు తగిన సమయం ఇవ్వడానికి పాల్ నిరాకరించారని ప్రతిపక్ష సభ్యులు తెలిపారు. "ఈ విషయంలో మీ తక్షణ జోక్యాన్ని మేము అభ్యర్థిస్తున్నాం. ద్వైపాక్షికంగా, పార్లమెంటరీ నిబంధనలను సమర్థించాల్సిన బాధ్యతను కమిటీ చైర్మెన్‌కు మీరు గుర్తు చేస్తారని ఆశిస్తున్నాం" అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు.



## బీజేపీకి సరితా ఫోగట్ గుడ్‌బై

**ఆప్‌లో చేరిక**

**న్యూఢిల్లీ :** రాజధానిలో బీజేపీకి ఎదురు దెబ్బ తగిలింది. రెండు వారాల క్రితమే బీజేపీలో చేరిన మాల్వియా నగర్ వార్డ్ కౌన్సిలర్ సరితా ఫోగట్ పార్టీకి గుడ్‌బై చెప్పి తిరిగి ఆప్‌లో చేరారు. స్టాండింగ్ కమిటీ సభ్యుడిని ఎన్నుకునేందుకు సెప్టెంబర్ చివరి వారంలో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశమైంది. దీనికి ఒక రోజు ముందు సరితా ఫోగట్, మరో ఇద్దరు కౌన్సిలర్లు ఆమ్‌ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కార్పొరేషన్‌లో ఆప్ మెజారిటీ కోల్పోయింది. కాగా సరితా ఫోగట్‌ను మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పార్టీలోకి ఆహ్వానించారు. అరవింద్ కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకు సరిత కృషి చేస్తారని చెప్పారు.

## విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారు

- అద్దెలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులకు చెల్లింపుల్లేవు
- రోడ్డెక్కిన విద్యార్థుల సమస్యలు సీఎంకు పట్టడంలేదు: కేటీఆర్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**



రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గురుకుల భవనాలకు అద్దె, కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వని సర్కారు.. మూసీ కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీలను నిరవధికంగా మూసేయడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు మంత్రి లేరనీ, వారి సమస్యలను వినే ఓపిక సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్‌ఎస్ సహించేది లేదని హెచ్చరించారు.

పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గురుకులాలను, ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రయివేటు కాలేజీలకు బకాయిలు చెల్లించకుండా అవి మూసేసే పరిస్థితిని రేవంత్ సర్కార్ తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీ యాజమాన్యాలు ముందే హెచ్చరించినా ప్రభుత్వం తేలుమందంగా వ్యవహరించిందని కేటీఆర్ మండిపడ్డారు. పేరుకుపోయిన బకాయిల కారణంగా చదువులు పూర్తి చేసిన విద్యార్థులు కాలేజీ యాజమాన్యాల నుంచి సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు రోడ్లపై ధర్నాలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మూసీ సుందరీకరణ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం వద్ద పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు కొనసాగించేందుకు అయ్యే డబ్బు లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో అంతకు ముందు ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 2 వేల కోట్ల ఫీజు బకాయిలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం చెల్లించిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సర్కారుకు పాలనానుభవం లేదనీ, పేద ప్రజల బాధలు తెలియవని విమర్శించారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించకుంటే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా విద్యార్థులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

# పేదలపై పెనుభారం

**ఎనిమిది ఔషధాల ధరలు పెంపు**

- యాభై శాతం మేర పెరుగుదల
- 'ప్రజా ప్రయోజనాల రీత్యా' అంటూ ప్రభుత్వం ముక్తాయింపు



**న్యూఢిల్లీ :** నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌పీపీఏ) సంస్థ ఎనిమిది ఔషధాల సీలింగ్ ధరలను పెంచింది. 'అసాధారణ పరిస్థితులు', 'ప్రజా ప్రయోజనాల' రీత్యా ధరలు పెంచామని ముక్తాయింపు ఇచ్చింది. ఎన్‌పీపీఏ సంస్థ రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఔషధ విభాగం పర్యవేక్షణలో పనిచేస్తుంది. ఔషధాల సీలింగ్ ధరలను నియంత్రించడానికి ఎన్‌పీపీఏను 1997లో ఏర్పాటు చేశారు. ఔషధాల ధరలను నిర్ణయించే అధికారం దీనికి ఉంటుంది. దీని పరిధిలో 350 అత్యవసర మందులు, 960 ఫార్ములాలు ఉన్నాయి. ఎన్‌పీపీఏ నిర్ణయించిన ధర కంటే ఎక్కువ మొత్తానికి ఈ మందులను విక్రయించకూడదు.

### ఈ మందుల ధరలు పెరిగాయి

ఆస్థమా వ్యాధిగ్రస్తులు ఉపయోగించే సాల్‌బుటమాల్ ట్యాబ్లెట్లు, టీబీ పేషెంట్లకు ఇంజక్షన్ రూపంలో ఇచ్చే స్ట్రెప్టోమైసిన్ పౌడర్, మానసిక అనారోగ్యానికి వాడే లిథియం, గ్లుకోమా కోసం వినియోగించే పిలోకార్పిన్ కంటి మందు చుక్కల ధరలు సోమవారం నుండి పెరిగాయి. ప్రస్తుత సీలింగ్ కంటే వీటి ధరలను యాభై శాతం పెంచారు.

### ఎంత పెరిగాయి?

విషానికి విరుగుడుగా ఆట్రోపిన్ ఇంజక్షన్ ఇస్తారు. దీని ప్రస్తుత సీలింగ్ ధర రూ.4.57 (ఒక మిల్లీలీటరు). యాంటీబయటిక్‌గా వాడే సెఫాడ్రోక్సిల్ 500 ఎంజీ ట్యాబ్లెట్ ధర రూ.4.47. అలాగే ఇంజక్షన్‌లో వాడే స్ట్రెప్టోమైసిన్ పౌడర్ 1000 ఎంజీ ధర రూ.10.86 (ఒక వయల్). పిలోకార్పిన్ కంటి చుక్కల సీలింగ్ ధర రూ.10.83 (ఒక మిల్లీలీటరు). ఇంజక్షన్‌లో వాడే స్ట్రెప్టోమైసిన్ పౌడర్ 500 ఎంజీ ధర రూ.10.10 (ఒక వయల్). సాల్‌బుటమాల్ ట్యాబ్లెట్ 4 ఎంజీ ధర రూ.0.21, 2 ఎంజీ ధర 0.18. తలసేమియా వ్యాధిగ్రస్థులకు వాడే డెస్‌ఫెర్రియోక్సమిన్ 500 ఎంజీ ధర 188.65 (ఒక వయల్). ఇవన్నీ నిన్నటి వరకూ అమలులో ఉన్న ధరలు. ఇప్పుడు ఇవి యాభై శాతం మేర పెరిగాయి. పైగా వీటిపై 5-12 శాతం వరకూ జీఎస్టీ విధిస్తారు.

### అదనపు వడ్డింపులు

సాధారణంగా ఏప్రిల్ 1వ తేదీతో మొదలయ్యే ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ మందుల సీలింగ్ ధరలను ఎన్‌పీపీఏ పెంచుతుంది. ఇది రొటీన్‌గా జరిగే ప్రక్రియే. అంతకుముందు సంవత్సరపు హోల్‌సేల్ ధరల సూచిక (డబ్ల్యూపీఐ) ఆధారంగా ధరలను పెంచుతారు. అయితే 'అసాధారణ పరిస్థితుల'ను సాకుగా చూపి సోమవారం ఔషధ ధరలను అమాంతం యాభై శాతం పెంచారు. ఏటా జరిగే సవరణలకు అదనంగా సీలింగ్ ధరలను పెంచేందుకు లేదా తగ్గించేందుకు డీపీసీఓలోని సెక్షన్ 19 ప్రకారం ప్రభుత్వానికి అధికారం ఉంది.

### ఉత్పత్తిదారుల కోరిక మేరకే

ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ధరలు పెంచామని ఎన్‌పీపీఏ వివరణ ఇచ్చింది. ఔషధ ఉత్పత్తిదారుల కోరిక మేరకు ధరలు పెంచామని చెప్పింది. ఔషధాల తయారీలో వాడే మూలకాల ధరలు, ఉత్పత్తి వ్యయం పెరిగాయని, మారకపు విలువలో మార్పులు జరిగాయని, అందువల్ల ఔషధ ధరలను పెంచాలని ఉత్పత్తిదారులు కోరారని తెలిపింది. ధరలు పెంచకపోతే మందులను ఉత్పత్తి చేయడం సాధ్యం కాదని కొన్ని సంస్థలు చేతులెత్తేశాయట.

### హేతుబద్ధత ఏది?

అయితే ప్రభుత్వ వాదనలో హేతుబద్ధత కన్పించడం లేదని అసోసియేషన్ ఆఫ్ డాక్టర్స్ ఫర్ ఎథికల్ హెల్త్‌కేర్ (ఏడీఈహెచ్) సభ్యుడు డాక్టర్ గురిందర్ ఎస్ గ్రేవాల్ చెప్పారు. ఈ మందుల ఉత్పత్తి వ్యయం ఎంత పెరిగింది, ఎందుకు పెరిగింది అని ఆయన ప్రశ్నించారు. ఇవన్నీ సాధారణ వ్యాధుల నివారణకు పేద ప్రజలు ఉపయోగించే మందులేనని, వీటిని దీర్ఘకాలం వాడాల్సిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు.

ప్రభుత్వం గత నెలలో నేషనల్ హెల్త్ అకౌంట్స్ పేరిట ఓ నివేదికను విడుదల చేసింది. ప్రస్తుతం ఆరోగ్యంపై పెడుతున్న ఖర్చులో మూడో వంతు (30.84 శాతం) మందులకే అవుతోందని ఆ నివేదిక తెలిపింది. ఆరోగ్యం కోసం పెట్టే ఖర్చులో ఔషధాలు రెండో స్థానాన్ని ఆక్రమించాయి. షెడ్యూల్ డ్రగ్స్‌లో కేవలం ఒకే ఫార్ములాను చేర్చడంపై ప్రజారోగ్య పరిశోధకుడు డాక్టర్ పార్థ్ శర్మ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆస్థమా వ్యాధిగ్రస్థులకు సాల్‌బుటమాల్ ట్యాబ్లెట్ ఇవ్వకూడదని, అది నిదానంగా పనిచేయడమే కాకుండా దుష్ప్రభావాలు కూడా ఉంటాయని ఆయన తెలిపారు. దీని బదులు ఇన్‌హేలర్లు బాగా పనిచేస్తాయని, అయితే వాటి ధర ఎక్కువగా ఉంటుందని, పేద ప్రజలు భరించలేరని, అవి ప్రభుత్వ ఆస్పత్రులలో అందుబాటులో ఉండవని చెప్పారు.



## మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో ఏఐసీసీ పరిశీలకులుగా రాష్ట్ర మంత్రులు

**కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్**

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ పోరులో ఏఐసీసీ పరిశీలకులుగా ముగ్గురు తెలంగాణ నేతలను ఆ పార్టీ నియమించింది. అందులో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క ఉన్నారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నేతలకు మహారాష్ట్ర, జార్ఖండ్ ఏఐసీసీ పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను అధిష్టానం నియమించింది. ఆయనతో పాటు పార్టీ సీనియర్ నేతలు తారిఖ్ అన్వర్, అధీర్ రంజన్ చౌదరీలకు బాధ్యతలు అప్పగించింది. అలాగే మహారాష్ట్రలో మొత్తం ఐదు డివిజన్లు ఉండగా... మరట్వాడకు సచిన్ పైలెట్‌తో కలిపి మంత్రి ఉత్తమ్ కుమార్‌కు, నార్త్ మహారాష్ట్ర డివిజన్ బాధ్యతలను డా సయ్యద్ నసీర్ హుస్సేన్‌తో కలిపి మంత్రి సీతక్కకు అప్పగించింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు.

నవతెలంగాణ

మీరు వాయిదాలు వేయొచ్చుకానీ, కాలం మీ కోసం వాయిదాలు వేసి కూర్చోదు - బెంజిమన్ ఫ్రాంక్లిన్



# మళ్లీ సింఘూ!

సంపాదకీయం

సింఘూలో మళ్లీ లొల్లి...! ఈసారి మంచులోంచి మంటల్లేచాయి. గతంలో రైతులు, ఇప్పుడు తమ పర్యావరణాన్ని, తద్వారా కాప్-28లో మన దేశం ఇచ్చిన హామీలు నెరవేరి, దేశం పరువు పోకూడదంటూ ప్రధాన పర్యావరణవేత్త వాంగ్ చుక్ బృందాన్ని సింఘూలో నిలిపేశారు. ఒకసారి రాజ్యాన్ని సవాలుచేసిన తర్వాత వారు కార్మికులైతేనేం? రైతులైతేనేం? పర్యావరణ ప్రేమికులైతేనేం? బుల్‌డోజర్ న్యాయం ముందు అందరూ సమానులే! ఈ 'న్యాయదేవత' కళ్లూ, చెవులకు గంతలుండవు. అన్నీ తెరుచుకునే న్యాయం చేస్తూంటుంది.

వారు లడఖ్ పర్యావరణం కోసం చేసినా, శాంతియుతంగా 'మార్చ్' చేసినా, లడఖ్ రాజధాని 'లే' నుండి వెయ్యి కి.మీ.లు నడిచొచ్చినా, లడఖ్ మంచు కొండల్లో నుండి నిప్పులు కక్కే థార్ ఎడారి దాటొచ్చినా పాపం! ఆ లడఖీయులకు భారతదేశం మహాత్ముని ఆందోళనా పద్ధతులకు ఎప్పుడో స్వస్తి పలికేసిందని తెలియదు కాబోలు. అక్కడ కరవాలాల్లేవు. యోగి రాజ్యంలో తిప్పినట్లు తవంచాలు పట్టుకుని ఊరేగేవారు లేరు. ప్రధాన పర్యావరణవేత్త రామన్ మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చుక్ దగ్గర నుండి వారి పాదయాత్రలోని వారంతా నిరాయుధులు.

> ఏ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా ఇంతకాలంగా ఎర్రజెండాలు పోరాడుతున్నాయో ఆ పెట్టుబడిదారీ విధానమే పర్యావరణ విధ్వంసం చేస్తోందన్న నూతన చైతన్యం కార్మికవర్గంలో మొగ్గతొడిగింది. "గ్రీన్స్" పార్టీలు అనేక ఐరోపా దేశాల్లో అధికార కూటముల్లో ఉన్నాయి. క్లైమేట్ ఛేంజ్ సదస్సులు, 'కాప్' సదస్సులు జరిగిపోతూనే ఉన్నాయి. కానీ పెట్టుబడిదారుల విశృంఖల దోపిడీ ఆగట్లేదు. అందుకే లడఖ్‌లో ప్రారంభమైన పోరాటం విజయం సాధించాలని, సాధిస్తుందని ఆశిద్దాం.




వారి డిమాండే అణుబాంబు. రాజ్యానికి అదే ప్రధాన సవాలు. లడఖ్‌కు రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలు వర్తింపజేయాలని, తమకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలనేది వారి డిమాండు. తమ భూములను, ఆ భూగర్భంలోని అపురూప ధాతువులైన ఆర్సెనిక్, బొరాక్స్ వంటి వాటిని, బంగారం, గంధకం, క్వార్ట్జ్ వంటి ఖనిజాలను వారి పాలనలోనైతే అవసరమైన మేరకే తవ్వుతామని, "అ-ఆ"లు రంగంలోకి దిగితే తమ ప్రాంత పర్యావరణమే సర్వనాశనం అవుతుందన్న అభిప్రాయంలో వారున్నారు.

లడఖ్ విద్యా వ్యవస్థలో అనేక నూతన సంప్రదాయాలకు ప్రారంభకుడిగా పేరున్న సోనమ్ వాంగ్‌చుక్ "స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్ (ఎస్ఈసీఎంఎల్) స్థాపకుడు. కృత్రిమ 'గ్లేసియర్స్' ద్వారా ఆయన సృష్టించిన 'మంచు స్తూపాలు' పంటలకనువైన కాలంలో నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానం రూపొందించాయి. 58 ఏండ్ల ఈ వాంగ్‌చుక్ స్వయంగా ఇంజినీర్. ఆయన మాటకు ప్రజల్లో విలువుంది. పర్యావరణ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న పోరాటానికి మద్దతు లభిస్తోంది. దాన్ని ఉపయోగించుకునే 2019లో 370 ఆర్టికల్ రద్దుకు ఆయన మద్దతు నాడు బీజేపీ కూడగట్టింది. "తాము ప్రస్తుతం పెనంమీద నుండి పొయ్యిలో పడ్డామ"ని ఇటీవల ఆయన ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో చెప్పారు. "అనుభవంలోకొస్తేనే తత్వం బోధపడ్తుంద"ని గిరీశం చెప్పింది ఎంత కరెక్టో నేడు వాంగ్‌చుక్‌కి మించిన ఉదాహరణ మరొకటి ఉండదు. "మహాత్ముడు పుట్టిన దేశంలో ఆయన్ను అనుసరించడం ఇంత కష్టమెందుకవుతుందో అర్థంకాదు. ఏదో ఒక దారి అయితే కచ్చితంగా ఉంటుంది" అని వాంగ్‌చుక్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు చెప్పిన మాటలు గమనార్హం. వీరి ధర్నా శిబిరంలో కలిసిన ఒక ఆంగ్ల మ్యాగజైన్ విలేకరి "ఆరవ షెడ్యూల్లో చేరిస్తే మిమ్మల్ని మీరు అభివృద్ధి చేసుకోలేరట కదా" అనే మాట పూర్తికాకముందే నాడు బ్రిటిష్ వారు భారతదేశానికి స్వాతంత్ర్యం ఇస్తే మిమ్మల్ని మీరు అభివృద్ధి చేసుకోలేరన్నట్టు ఉంది మీ ప్రశ్న అంటూ మొహం వాచేలా సమాధానం చెప్పాడు వాంగ్‌చుక్.

ఇది రైతుల పోరాటమంత విస్తృతమైంది కాకపోవచ్చు. ప్రధానో, గృహమంత్రో, రాష్ట్రపతో తమతో చర్చించాలనే డిమాండు చిన్నదే కావచ్చు. రేపు వారోమెట్టుదిగి చర్చలు జరపనూవచ్చు. ఈ ఉద్యమం చల్లారిపోనూవచ్చు. లేదా వాంగ్‌చుక్ చెప్పినట్టు స్విట్జర్లాండ్ నుండి లడఖ్‌కు చెందిన 90 ఏండ్ల పండు ముసలి వచ్చి పాల్గొనవచ్చు. ఢిల్లీలో చదువుకునే లడఖ్ విద్యార్థులు వచ్చి కలిసి ఈ పోరాటం నూతన జవసత్వాలు పుంజుకోనూవచ్చు.

ఏ పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా ఇంతకాలంగా ఎర్రజెండాలు పోరాడుతున్నాయో ఆ పెట్టుబడిదారీ విధానమే పర్యావరణ విధ్వంసం చేస్తోందన్న నూతన చైతన్యం కార్మికవర్గంలో మొగ్గతొడిగింది. "గ్రీన్స్" పార్టీలు అనేక ఐరోపా దేశాల్లో అధికార కూటముల్లో ఉన్నాయి. క్లైమేట్ ఛేంజ్ సదస్సులు, 'కాప్' సదస్సులు జరిగిపోతూనే ఉన్నాయి. కానీ పెట్టుబడిదారుల విశృంఖల దోపిడీ ఆగట్లేదు. అందుకే లడఖ్‌లో ప్రారంభమైన పోరాటం విజయం సాధించాలని, సాధిస్తుందని ఆశిద్దాం.

# తైవాన్ అంశంలో గీత దాటొద్దు...అమెరికాకు చైనా హెచ్చరిక!




ఎం కోటేశ్వరరావు
8331013288

స్వాతంత్ర్యం పేరుతో అమెరికా, ఇతర దేశాల అండచూసుకొని రెచ్చిపోతున్న తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్ పాలకులను హెచ్చరిస్తూ సోమవారం నాడు చైనా భారీ ఎత్తున సైనిక విన్యాసాలు చేపట్టింది. తొలిసారిగా తన తొలి విమానవాహక యుద్ధనౌక, పలు విమానాలు, మిలిటరీ నౌకలు,డ్రోన్లు, ఆయుధాలతో తమ సత్తా ఏమిటో పశ్చిమ దేశాలకు వెల్లడించింది. తైవాన్ స్వాతంత్ర్యం, వేర్పాటు కోరుతున్న శక్తులకు, వాటికి మద్దతిస్తున్న అమెరికాకు కూడా ఇది గట్టి హెచ్చరిక. జాయింట్ స్వోర్డ్ 2024బి పేరుతో జరిపిన విన్యాసాల్లో అవసరమైతే తైవాన్ దిగ్బంధం, దాడులు ఏలా చేయగలమో చూపింది. గతంలో కూడా విన్యాసాలు జరిపినప్పటికీ దీనికి ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. చైనా పిఎల్ఏ తూర్పు కమాండ్ ప్రతినిధి కెప్టెన్ లీ షీ మాట్లాడుతూ ఒకేసారి త్రివిధ దళాల సమన్వయంతో భూ, గగనతల, సముద్రదాడులు, రేవులు, ఇతర ప్రాంతాల దిగ్బంధనం ఎలా చేయగలమో పరీక్షించి చూపినట్లు, ఇది తీవ్రమైన హెచ్చరిక అని చెప్పారు. తైవాన్ నాయకత్వం పదే పదే తమ రక్షణ గగనతలం అని చెప్పుకుంటుందని, దాన్ని ఎలా చీల్చి చెండాడగలమో చూపటమే లక్ష్యంగా పలు వైపుల నుంచి దాడులను సమన్వయం ఎలా చేసేదీ చైనా త్రివిధ దళాలు చూపాయి. అందుకే ఉమ్మడి ఖడ్గం అని పేరు పెట్టారు. మెడమీద వేలాడే ఖడ్గం లేదా సుత్తి మాదిరి రూపొందించారు. చైనా-తైవాన్ మధ్య ఉన్న జలసంధిలో రెండు ప్రాంతాలు, తూర్పున రెండు, ఉత్తర, దక్షిణాన ఒక్కొక్క జోన్‌గా ఈ విన్యాసాలు జరిగాయి. గతం కంటే వీటిని విస్తరిం చారు. ఉత్తర, దక్షిణ ప్రాంతాలో ఉన్న రేవుల ద్వారా తైవాన్ సహజవాయువు దిగుమతి చేసుకుంటు న్నది. ఆ రేవులను దిగ్బంధనం కావించి ఆర్థిక లావాదేవీలను మిలిటరీ ఎలా దెబ్బతీయగలదో ఈ సందర్భంగా ప్రదర్శిం చారు.

తైవాన్ ప్రభుత్వ ప్రతినిధి మాట్లాడుతూ తాము కూడా తమ దళాలతో గమనించామని, ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు తాము 153 విమానాల గమనాన్ని పరిశీలించామని, 90సార్లు తమ గగన తలంలోకి ప్రవేశించాయని, కొన్ని ఒకటి కంటే ఎక్కువసార్లు వచ్చినట్లు చెప్పారు. ఏడు నౌకలు, మరో నాలుగు ఇతర నౌకలు తైవాన్ దీవి చుట్టూ చక్కర్లు కొట్టాయని ఆరోపించారు. ఈ ఏడాది మే నెలలో పిఎల్ఏ ఒకసారి విన్యాసాలు నిర్వహించింది.అక్టోబరు పదవ తేదీన తైవాన్ ప్రాంత ప్రభుత్వ అధ్యక్షుడు లాయ్ మాట్లాడుతూ చైనా పీపుల్స్ రిపబ్లిక్ తమకు ప్రాతినిధ్యవహించదని, దానికా హక్కు లేదంటూ తాము స్వతంత్రంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. విన్యాసాలు పౌరులకు వ్యతిరేకంగా కాదని, వేర్పాటువాద శక్తులను హెచ్చరిం చేందుకేనని, వారికి చీమ చొరబడేంత అవకాశం కూడా ఇచ్చేది లేదని, శాంతియుతంగా విలీనానికే ప్రాధాన్యత ఇస్తామని చైనా చెప్పింది. ఒకే చైనా విధానానికి అనుగుణంగా తైవాన్ దీవి చుట్టూ పహరాకు నౌకాదళాన్ని నిరంతర వినియోగిస్తూనే ఉంటామని కూడా స్పష్టం చేసింది

తైవాన్ ప్రాంతంలో చైనా అంతర్భాగమే అంటూనే శాంతియుతంగా విలీనం చేసే సమయం ఆసన్నం కాలేదంటూ అమెరికా నాటకాలాడుతోంది. బలవంతం చేస్తే తాము చూస్తూ ఊరుకోబోమని పదేపదే ప్రకటిస్తోంది. చైనా అంటే తైవాన్‌లో ఉన్న ప్రభుత్వమే అని ఐరాస 1971వరకు గుర్తించింది. అంతకు ముందు దశకంలో సోవియట్ యూనియన్-చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్య తలెత్తిన వివాదాలను అవకాశంగా తీసుకొని చైనాను తమవైపు తిప్పుకోవచ్చు అనే రాజకీయ ఎత్తుగడతో అసలైన చైనాకు కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న ప్రధాన ప్రాంతాన్నే గుర్తించేందుకు అమెరికా పావులు కదిపింది. దాంతో భద్రతా మండలిలో 71వ దశకంలో శాశ్వత సభ్యదేశంగా కమ్యూనిస్టు చైనాను గుర్తించింది. అయితే ఆ సమయంలో జరిగిన చర్చలు, నిర్ణయాల్లో తైవాన్ విలీనం శాంతియుతంగా జరగాలని పేర్కొంది. దాన్ని సాకుగా చూపుతూ అలాంటి సమయం ఇంకా రాలేదని గత ఐదు దశాబ్దాలుగా అమెరికా భారీ ఎత్తున ఆయుధాలను అందచేస్తూ తిరుగుబాటును రెచ్చగొట్టేందుకు చూస్తున్నది. బలవంతంగా విలీనం చేసుకుంటామంటే తైవాన్‌లో ఉన్న చిప్స్ పరిశ్రమలను పూర్తిగా ధ్వంసం చేస్తామని బెదిరించింది.




> ఐక్యరాజ్యసమితి 1949లో రూపొందించిన దేశాల హక్కులు, విధులకు సంబంధించిన ముసాయిదాలో ప్రతి దేశం అంతర్గత, విదేశీ వ్యవహారాలను ఎలా నిర్వహించాలో స్పష్టంగా పేర్కొన్నది. బయటి నుంచి ఎలాంటి జోక్యం, ఒత్తిడి లేదా మార్గదర్శనానికి తావు లేకుండా సాయుధ దళాల నియామకంతో సహా అనేక అంశాలు దానిలో పొందుపరిచింది. ఐరాస తీర్మానం ప్రకారం తైవాన్ ప్రాంతం చైనాలో అంతర్భాగమే, అది తిరుగుబాటు రాష్ట్రంగా ఉన్నప్పటికీ దాని మీద పూర్తి అధికారం చైనాదే. అందువలన అంతర్గతంగా వేర్పాటు వాదాన్ని అదుపు చేయటంతో పాటు తైవాన్ చుట్టుపక్కల ప్రాంతాల మీద కూడా అంతర్జాతీయ నిబంధనలు అనుమతించిన మేరకు ఆధిపత్యం చైనాకే ఉంది.

తప్పనిసరైతే తప్ప రెండుకోట్ల 30లక్షల జనాభా ఉన్న తైవాన్‌ను బలవంతంగా విలీనం చేసుకోబోమని చైనా చెబుతున్నది. బ్రిటన్, పోర్చుగీసు కౌలు గడువు తీరిన తరువాత ప్రపంచ ఆర్థిక కేంద్రాలలో ఒకటైన హాంకాంగ్, ఆసియా లాస్‌వేగాస్‌గా పేరుమోసిన జూద కేంద్రం మకావు దీవులు చైనా ఆధీనంలోకి వచ్చాయి.వాటిని వెంటనే చైనా సమాజంలో కలిపితే వచ్చే సమస్యలను, అక్కడ ఉన్న విదేశీ పెట్టుబడులను గమనంలో ఉంచుకొని యాభై ఏండ్లపాటు 2047వరకు అక్కడ ఉన్న వ్యవస్థలను కొనసాగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దాన్నే ఒకేదేశం-రెండు వ్యవస్థలుగా పిలుస్తున్నారు. ప్రత్యేక పాలనా యంత్రాంగాలను అక్కడ ఏర్పాటు చేశారు. వాటికి ఎన్నికలను కూడా జరుపుతున్నారు. తైవాన్ పట్ల కూడా అదే విధానాన్ని అనుసరిస్తామని చెప్పినప్పటికీ అమెరికా ఇచ్చిన ఆయుధాలు, అవసరమైతే జోక్యం చేసుకుంటామన్న మాటలను నమ్మి అక్కడి పాలకులు పదే పదే ససేమిరా అంటున్నారు. చైనా తాజా మిలిటరీ విన్యాసాల పూర్వరంగమదే.

పాక్ ఆక్రమిత కాశ్మీరు ఎలా మన అంతర్గత అంశమో తైవాన్ కూడా చైనా స్వంత విషయమే. దానిలో జోక్యం చేసుకోవటం అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధం. మన పాలకులు ఎప్పుడైనా ఆక్రమిత కాశ్మీరును విముక్తం గావిస్తామని ప్రకటిస్తున్న సంగతి విదితమే. అయితే గత ఏడున్నర దశాబ్దాలుగా అలాంటి చర్యకు పూనుకోలేదు. ఎందుకంటే కారణాలనేకం, తైవాన్ విషయంలో కూడా చైనా అదే మాదిరి బలప్రయోగానికి పూనుకోవటం లేదు. అది వారు తేల్చుకోవాల్సిందే. ఆక్రమిత కాశ్మీరు అంశంలో పాకిస్తాన్ జోక్యం చేసుకుంటున్నట్లుగానే తైవాన్ విషయంలో అమెరికా అంతకంటే ఎక్కువగా వేలు పెడుతోంది.పాక్ ఆక్రమిత కాశ్మీరుకు మిలిటరీ, ఆయుధాలు లేవు, అదే తైవాన్‌కు యుద్ధ విమానాలు, క్షిపణులు, నౌకాదళం పూర్తి స్థాయి మిలిటరీ ఉంది. ప్రతి యేటా అమెరికా సమకూరుస్తోంది. తాజా సమా చారం ప్రకారం మిలిటరీ శక్తి ఉన్న 145 దేశాలలో తైవాన్ 24వదిగా ఉంది. సర్వీసులో మొత్తం 2.15లక్షల మంది సైనికులు, 50వేల మంది పారా మిలిటరీ, మిలిటరీలో 35వేల మంది వైమానిక దళ సిబ్బంది,40వేల మందితో నౌకాదళం ఉంది, 286 యుద్ధ విమానాలుండగా వాటిలో ఏ క్షణంలోనైనా దాడి చేసేందుకు 229 సిద్ధంగా ఉంటాయి, ఇవిగాక కొన్ని హెలికాప్టర్లు ఉన్నాయి. నాలుగు జలాంతర్గాములతో సహా 93 రకాల మిలిటరీ నౌకలు ఉన్నాయి. ఇలాంటి శక్తితో తలపడితే ప్రాణనష్టం ఎక్కడ జరిగినా మరణించేది చైనా పౌరులే. అందుకే ప్రతిరోజూ రెచ్చగొడుతున్నా చైనా నాయకత్వం ఎంతో సంయమనంతో ఉంటోంది.

అమెరికా ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తాజా పరిణామాలపై మాట్లాడుతూ..తైవాన్ జలసంధి, ఆ ప్రాంతంలో శాంతి, సౌభాగ్యాలకు ముప్పు రాకుండా చైనా సంయమనం పాటించాలని బోధ చేశారు. తైవాన్ పాలకుడు లాయ్ చేస్తున్న రెచ్చగొట్టే ప్రకటనలు, చర్యలు అక్కడి ప్రజలకు నష్టదాయకమని చైనా పేర్కొన్నది. రాజకీయ స్వప్రయోజనాల కోసం తైవాన్ జలసంధిలో ఉద్రిక్తతలను రెచ్చగొట్టటమే తైవాన్ జాతీయ దినోత్సవం పేరుతో చేసిన లాయ్ ఉపన్యాసమని చైనా విదేశాంగశాఖ ప్రతినిధి మావో నింగ్ చెప్పారు. మే నెలలో లాయ్ బాధ్యతలు చేపట్టారు, అతనొక ప్రమాదకర వేర్పాటు వాది అని అప్పుడు చైనా వర్ణించింది. అమెరికా కూడా తక్కువ తినలేదు. అమెరికా పార్లమెంటు స్పీకర్ నాన్సీ పెలోసి చైనా హెచ్చరికలను ఖాతరు చేయకుండా 2022లో తైవాన్ పర్యటన జరిపి తమ మద్దతు వారికే అన్న సందేశమిచ్చారు. చైనా నాయకత్వ తీరుతెన్నులను చూసినపుడు అనివార్య పరిస్థితుల్లోనే నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుంది తప్ప అనవసరంగా వ్యవహరించదు. రానున్న ఐదేండ్లల్లో చైనా ఎలాంటి దాడులు చేయదని తాము నమ్ముతున్నట్లు సెప్టెంబరు నెలలో చేసిన ఒక సర్వేలో 61శాతం మంది తైవాన్ చైనీయులు చెప్పినట్లు వెల్లడైంది. అమెరికా, ఇతర పశ్చిమ దేశాల తమ ఆర్థిక సమస్యల నుంచి జనాన్ని పక్కదారి పట్టించేందుకు, ఆయుధ కంపెనీలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రాంతీయ ఉద్రిక్తతలను రెచ్చగొట్టటం తద్వారా ఆయుధ అమ్మకాలను పెంచుకోవటం చూస్తున్నదే. అందుకే ఏదో ఒక మూల అలాంటి పరిస్థితిని సృష్టిస్తున్నది. దాన్లో భాగంగానే దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో తైవాన్, దీవులు, అంతర్జాతీయ సముద్రమార్గంలో స్వేచ్ఛగా రవాణా తదితరాల పేరుతో చిచ్చుపెట్టేందుకు పూనుకున్నది. తాను అండగా ఉంటానంటూ దక్షిణ చైనా సముద్ర ప్రాంత దేశాలను నమ్మించేందుకు,చైనాను బెదిరించేందుకు అమెరికా కూడా పదిరోజుల పాటు సాగేమిలిటరీ విన్యాసాలను ప్రారంభించింది. చైనా విన్యాసాలు బాధ్యతా రహితం, ఆ ప్రాంతాన్ని అస్థిరపరిచేవిగా, భారీ ఎత్తున జరిగినట్లు అమెరికా రక్షణశాఖ పెంటగన్ ఆరోపించింది.తైవాన్‌కు 800 కిలోమీటర్ల దూరంలో దక్షిణ చైనా సముద్రంలో ఫిలిప్పీన్స్‌తో కలసి పదిరోజుల పాటు అమెరికా నౌకాదళ విన్యాసాలను నిర్వహిస్తోంది.

తైవాన్ భద్రత విషయంలో తీవ్రంగా ఆలోచించాలంటూ అమెరికా రక్షణశాఖ మాజీ అధికారి ఎల్‌బ్రిడ్జ్ కోల్బీ రాసిన విశ్లేషణను మే 11వ తేదీన తైపే టైమ్స్ పత్రిక ప్రచురించింది. చైనా దురాక్రమణను అడ్డుకోవాలంటే మరింత ఎక్కువగా రక్షణ ఖర్చు పెంచాలని తైవాన్‌కు సూచించారు.తమకు తైవాన్ అవసరం ఎంతో ఉన్నప్పటికీ దాని కోసం త్యాగాలు చేయాలని తమ నేతలు అమెరికన్లను అడిగే స్థితి లేదన్నారు. తమ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలోని టోకియో, సియోల్ వంటి జనసమ్మర్ధం గల ప్రాంతాలకు సమీపంలోని అమెరికా సైనిక స్థావరాల మీద అణ్వాయుధాలను ప్రయోగించి ధ్వంసం చేస్తామని చైనా బెదిరించిందని ఆరోపించారు. అటువంటి పరిస్థితిలో తాము నేరుగా చైనా యుద్ధ విమానాలను ఎదుర్కొనేందుకు సిద్ధం కాదని, రష్యాపై పోరుకు ఉక్రెయిన్‌కు ఇస్తున్న మాదిరి గానే పరోక్షంగా సాయం అందచేస్తామని తైవాన్ ఒంటరిగా పోరాడాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

ఐక్యరాజ్యసమితి 1949లో రూపొందించిన దేశాల హక్కులు, విధులకు సంబంధించిన ముసాయిదా లో ప్రతి దేశం అంతర్గత, విదేశీ వ్యవహారాలను ఎలా నిర్వహించాలో స్పష్టంగా పేర్కొన్నది. బయటి నుంచి ఎలాంటి జోక్యం, ఒత్తిడి లేదా మార్గదర్శనానికి తావు లేకుండా సాయుధ దళాల నియామకంతో సహా అనేక అంశాలు దానిలో పొందు పరిచింది. ఐరాస తీర్మానం ప్రకారం తైవాన్ ప్రాంతం చైనాలో అంతర్భాగమే, అది తిరుగు బాటు రాష్ట్రంగా ఉన్నప్పటికీ దాని మీద పూర్తి అధికారం చైనాదే. అందువలన అంతర్గతంగా వేర్పాటు వాదాన్ని అదుపు చేయటంతో పాటు తైవాన్ చుట్టుపక్కల ప్రాంతాల మీద కూడా అంతర్జాతీయ నిబంధనలు అనుమతించిన మేరకు ఆధిపత్యం చైనాకే ఉంది. ■

> పాక్ ఆక్రమిత కాశ్మీరు ఎలా మన అంతర్గత అంశమో తైవాన్ కూడా చైనా స్వంత విషయమే. దానిలో జోక్యం చేసుకోవటం అంతర్జాతీయ సూత్రాలకు విరుద్ధం. మన పాలకులు ఎప్పుడైనా ఆక్రమిత కాశ్మీరును విముక్తం గావిస్తామని ప్రకటిస్తున్న సంగతి విదితమే. అయితే గత ఏడున్నర దశాబ్దాలుగా అలాంటి చర్యకు పూనుకోలేదు. ఎందుకంటే కారణాలనేకం, తైవాన్ విషయంలో కూడా చైనా అదే మాదిరి బలప్రయోగానికి పూనుకోవటం లేదు. అది వారు తేల్చుకోవాల్సిందే. ఆక్రమిత కాశ్మీరు అంశంలో పాకిస్తాన్ జోక్యం చేసుకుంటున్నట్లుగానే తైవాన్ విషయంలో అమెరికా అంతకంటే ఎక్కువగా వేలు పెడుతోంది.

# 'పోషకాహార హక్కు' కావాలి..!

ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల చైనాను అధిగమించామని గొప్పలకు పోతున్న భారత్ ప్రజలందరికీ పోషకాహారం అందిస్తోందా? జనాభాకు తగిన వనరులున్నప్పటికీ వాటిని సరిగా వినియోగిస్తోందా? దేశంలో ఆకలిచావులు ఎందుకు పెరుగుతున్నాయి? అంతటి జనాభా ఉన్న చైనాలో అందరికీ సరిపడే పోషకాహారం అందించినప్పుడు మనదేశానికి ఎందుకీ సమస్య ఎదురవుతున్నది? ప్రజలు ఆలోచించాల్సిన సందర్భమిది. 1945లో ఐక్యరాజ్య సమితిలోని 'ఆహార, ఆరోగ్య సంస్థ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్)' వ్యవ స్థాపక దినాన్ని పురస్కరించుకుని 1979లో ఐరాస తీర్మానం ప్రకారం 1981 నుండి 150కి పైగా దేశాలలో ప్రతి యేటా 16 అక్టోబర్‌న విశ్వ వ్యాప్తంగా 'ప్రపంచ ఆరోగ్య దినం (వరల్డ్ ఫుడ్ డే)' పాటిస్తున్నది. ఆహార భద్రతకు సంబంధించిన 'వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్, ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్' వేదికలు కూడా ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తాయి. అయిన ప్పటికీ పోషకాహార లోపంతో బాధపడేవారి సంఖ్య, మరణాల రేటు రోజురోజుకూ పెరుగుతుందే కానీ తగ్గడం లేదు.

ప్రపంచవ్యాప్తంగా 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన 821 మిలియన్ల ప్రజలు పోషకాహార లోపంతో బాధపడటం, అది పాలకుల వైఫల్యాల్ని ఎత్తిచూపుతున్నది. ప్రపంచ మహిళల్లో అరవై శాతం ఆకలి/రక్తహీనత సమస్యలతో, ఇరవై మిలియన్ల శిశు మరణాలు తక్కువ బరువువల్ల జరుగుతున్నాయని సర్వేల ద్వారా తేలింది. పోషకాహార లోపంతో ఐదేండ్లలోపు పిల్లలు యాభై శాతం చనిపోతున్నారనేది చాలా



విచారకరం. పేదరికం, కరువులు, ఆకలిచావులు, అవిద్య, అధిక జనాభా, అధిక ధరలు, నిరుద్యోగ సమస్యలు ఆహార భద్రతకు విఘా తాలుగా చాలా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఆహార లభ్యతకు ఆధారం వ్యవసాయమే. ఆహారంతో ఆరోగ్యం, విద్య ముడిపడిఉంటాయి. ఈసారి ప్రపంచ ఆహార దినం-2024 థీమ్‌గా "ఆహార హక్కు, ఉన్నత జీవితానికి ఉన్నత భవిష్యత్తు (రైట్ టు ఫుడ్ : ఫర్ ఏ బెటర్ లైఫ్ అండ్ ఏ బెటర్ ఫ్యూచర్)"ని తీసుకొని ప్రపంచవ్యాప్తంగా పలు కార్యక్రమాలు, సెమినార్లు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆహారధాన్యాల ఉత్పత్తి, పంపిణీ, భద్రతలను శాస్త్రీయంగా చేయాల్సి ఉంటుందనే అంశాలపై చర్చిస్తారు. కానీ, పోషకాహార నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తూతూమంత్రంగానే జరుగుతున్నాయనేది వాస్తవం.

నేడు అందరికీ పోషకాహారం కనీస హక్కు అందని ద్రాక్షగా మారింది. ఆహార కొరత, ఆకలిచావులు జాతికే అవమానకరం. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల్లో ఆహార భద్రత సమస్య ఎండమావిలా వెంటాడుతోంది. కరోనా వైరస్ కల్లోల కాలంలో పోషకాహారమే ఏకైక అవసరమని, సమతుల ఆహారంతోనే రోగనిరోధకశక్తి పెరుగుతుందని విన్నాం. ఆహార కొరత నుండి బయటపడడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు, ఆహార ధాన్యాలను సమర్థవంతంగా సకాలంలో ప్రజలకు పంపిణీ చేయడం లాంటి చర్యలు దోహదపడతాయి. ఆహార పదార్థాలలో బియ్యం, పప్పులు, పండ్లు, మాంసాహారం, చేపలు, గుడ్లు, కూరగాయలు, దుంపలు, తృణధాన్యాలు, చిక్కుళ్లు, కాఫీ, టీ వంటివి వస్తాయి. ప్రపంచీకరణ, పట్టణీకరణ, ఆధునిక ఆహారపు అలవాట్లు, పెరిగిన ఆదాయాలు వంటి అంశాలు కూడా ఆహార భద్రతను ప్రభావితం చేస్తున్నాయని ఐరాస 'ఆహార, వ్యవసాయ సంస్థ' విడుదల చేసిన నివేదిక పేర్కొంది.

దీన్ని అధిగమించడం ఎలా? అనే సందేహం సహజమే. అయితే, మనదేశంలో మాత్రం ఆహార ఉత్పత్తి తగ్గడం, డిమాండ్ పెరగడంతో ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యం, అస్పష్ట జాతీయ విధానాలు, అవినీతి, పేదరికం, నిరక్షరాస్యత వంటి సమస్యల్ని అధిగమించే చర్యల పట్ల పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తోంది. అధిక జనాభా తగిన వనరుల్ని సరిగా ఉపయోగించకపోవడంతో ఈ సమస్య మరింత ఉత్పన్నమవుతున్నది. కరువు కాటకాలు, అనారోగ్యం, పర్యావరణ కాలుష్యం, సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు, పంపిణీలో లోపాలు, మార్కెట్లు అందుబాటు లో లేకపోవడం, రవాణా, సాంఘీక సమస్యలు లాంటి సమస్యలు ఆహార కొరతకు కారణాలుగా నిలుస్తున్నాయి. గ్రామీణ వ్యవసాయానుబంధ మౌలిక వసతుల కల్పనకు తగినంత కృషి లేకపోవడంతో ఆహార భద్రత నేడు ప్రశ్నార్థకంగా మారింది. మద్దతు ధర, ఆధునిక వ్యవసాయ పద్ధతులకు చేయూత, చిన్న సన్నకారు రైతుల కు వ్యవసాయ పెట్టుబడి సకాలంలో అందించడం, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా నిర్వహించడం, రవాణా వ్యవస్థను కల్పించడం లాంటి చర్యలు ఆహార కొరతను తగ్గిస్తాయి.

ఆకలిగా ఉన్నపుడు కడుపు నింపడానికి ఆహారం తీసుకోవడం మాత్రమే ఆరోగ్యానికి పరిష్కారం కాదని, మనం తీసుకునే ఆహారం సమతుల పోషకాలతో నిండి ఉండాలనేది అతి ముఖ్యమని అర్థం చేసుకోవాలి. ఇవన్నీ ఆకలింపు చేసుకొని ఆకలిచావులు లేని సంపన్న భారతదేశాన్ని నిర్మించే లక్ష్యంతో పాలకులు ముందుకు సాగాలి. ప్రజల్ని అందులో భాగస్వామ్యుల్ని చేయాలి.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి,
9949700037


# మరో విషబీజం



సలీమా
9490099083

మతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడం, విద్వేషాలను సృష్టించడం బీజేపీకి పుట్టుకతో అబ్బిన విద్య తన అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు మొదటినుండి మత రాజకీయాలే లక్ష్యంగా పెట్టుకుంది. చాపకింద నీరులా తన హిందుత్వ ఎజెండాను అమలు చేస్తూనే ఉంది. దీనికి తాజా ఉదాహరణే వక్ఫ్ చట్ట సవరణ. తన పబ్బం గడుపు కునేందుకు దీన్ని మరో విషబీజంగా ప్రజల మెదళ్లలో నాటేందుకు సిద్ధమవుతోంది. వక్ఫ్‌బోర్డు ద్వారా ముస్లింలు పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టుకున్నారంటూ బూటకపు ప్రచారం చేస్తున్నది. వాస్తవాలు మాత్రం దీనికి భిన్నంగా ఉన్నాయి. వక్ఫ్ చట్టం 1995లో చేసినది. దీని ప్రకారం వక్ఫ్ ఆస్తిని నిర్ణయించే హక్కు వక్ఫ్ ట్రిబ్యునల్‌కు ఉంటుంది. ఈ ట్రిబ్యునల్ రాజ్యాంగం ప్రకారం ఎన్నికవుతుంది. కనుక దీనికి స్వతంత్ర్య ప్రత్తిపత్తి ఉంటుంది. చట్ట సవరణతో వక్ఫ్‌బోర్డు అధికారాలన్నీ కలెక్టర్లకు, ఆర్‌డీఓలకు అప్పజెప్పబోతున్నారు. ఇక నుండి వక్ఫ్ ఆస్తినా కాదా అనేది వీళ్లే నిర్ణయిస్తారు. కలెక్టర్లపై రాజకీయ నాయకుల ఒత్తిడి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. దీనివల్ల వక్ఫ్ భూములను ప్రభుత్వ భూములుగానో, ప్రయివేటు భూములుగానే మార్చే ప్రమాదముంది. అలాగే ఇప్పటి వరకు వక్ఫ్‌కు హిందువైనా, ముస్లిమైనా భూమి దానం చేయాలనుకుంటే చేయవచ్చు. కానీ ఈచట్ట సవరణతో దానం చేయాలనుకునేవారు గత ఐదేండ్ల నుండి తాము ఇస్లాంను ఆచరిస్తున్నామని కచ్చితంగా రుజువు చేసుకోవాలి. ఇది అత్యంత ప్రమాదకరమైన సవరణ.

ఇప్పటి వరకు వక్ఫ్‌బోర్డ్‌లో ముస్లింలు మాత్రమే ఉండేవారు. ఇప్పుడు ముస్లిమేతరులను కూడా ఈ కమిటీలో పెట్టాలనే నిర్ణయం జరుగుతోంది. నిజానికి వక్ఫ్ ఓ ధార్మిక సంస్థ. అలాంటి సంస్థలో ఇతర మతస్తులను పెట్టడం ఎంతవరకు సమంజసం! నిజంగా మత సామరస్యం కోసమే ఈ నిర్ణయం తీసుకుంటే మంచిదే. అలాంటప్పుడు దేవాదా యశాఖ కమిటీ ల్లోనూ ఇతర మతస్తులకు చోటు కల్పించాలి కదా! అలా చేస్తారా అనేది ప్రశ్న. మహిళలకు కూడా ఈ కమిటీలో చోటు కల్పిస్తామని చెప్పారు. ఇదొక్కటే ఈ చట్ట సవరణలో చెప్పుకోదగ్గ సవరణ. కాషాయదళం చేస్తున్న మరో అబద్ధపు ప్రచారం దేశంలో రైల్వే, మిలటరీ తర్వాత పెద్ద ఎత్తున భూమి ఉంది వక్ఫ్ బోర్డుకే అని. వాళ్ల చెప్పిన ప్రకారమే 8,70,000 స్థిరాస్తులు వక్ఫ్ కింద ఉన్నాయి. అందులో సుమారు 70 నుండి 80 శాతం భూమి ఖబ్రాస్తాన్‌లు(శ్మశానవాటికలు), మసీదుల కిందనే ఉంది. వీటన్నింటినీ ఆస్తులుగా చూపిస్తున్నారు. అయితే ఇవేవీ ఆదాయాన్ని తెచ్చిపెట్టేవి కావు. అలాగే దేశవ్యాప్తంగా వక్ఫ్ బోర్డ్‌కు ఏడాదికి సుమారు రూ.163 కోట్లు ఆదాయం వస్తుందని లెక్కలు చూపిస్తున్నారు. అలా అనుకుంటే ఒక్క తిరుమల తిరుపతి దేవస్థానంలోనే భక్తుల తల నీలాల ద్వారా రూ.150 కోట్ల ఆదాయం వస్తుంది. ఇక మిగిలిన దేవాలయాల నుండి ఎంత వస్తుండాలి? ఏ విధంగా చూసినా వక్ఫ్‌బోర్డుకు విపరీతమైన ఆదాయం వస్తున్నట్లు ఎక్కడా కనిపించడం లేదు.




లోతుగా పరిశీలిస్తే ఇదంతా హిందువులను రెచ్చగొట్టేందుకు బీజేపీ చేస్తున్న కుట్రగా తెలుస్తున్నది.

వక్ఫ్‌బోర్డుకు అపరిమిత అధికారాలు ఉన్నాయని బీజేపీ మరో వాదన. దీన్ని అడ్డుపెట్టుకొని ఏ భూమినైనా వక్ఫ్ కిందకు మార్చుకుంటున్నారనే తప్పుడు ప్రచారం చేస్తుంది. వాస్తవానికి వక్ఫ్‌బోర్డుకు ఎలాంటి హక్కులూ లేవు. వక్ఫ్ ట్రిబ్యునల్‌కు మాత్రమే అధికారం ఉంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వమే దీన్ని నియమిస్తుంది. వక్ఫ్ భూమిని వియోగించుకోవాలంటే కచ్చితంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌పై ఆధారపడాల్సిందే. అంతే తప్ప వక్ఫ్‌బోర్డుకు రాజ్యాం గానికి మించి అతీతమైన హక్కులేమీ లేవు. కేవలం ముస్లింలను టార్గెట్ చేసేందుకు, వక్ఫ్ భూము లను స్వాహా చేసేం దుకే కాషాయ దళం ఈ ప్రచారం చేస్తోంది.

ఇప్పటికే వక్ఫ్ భూములు పెద్దఎత్తున కబ్జాలకు గురై నిరుపేద ముస్లింలకు ఏ మాత్రం ప్రయోజనం జరగడం లేదు. వాస్తవానికి సచార్ కమిటీ సిఫార్సుల ప్రకారం వక్ఫ్ భూములను సరిగా వినియోగిస్తే ముస్లింలు ఈపాటికే ఎంతో అభివృద్ధి చెంది ఉండేవారు. కానీ అలాంటి ప్రయత్నం ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ చేయలేదు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మైనార్టీలనే టార్గెట్ చేసింది. అవకాశం చిక్కినప్పుడల్లా హిందూ, ముస్లింల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నది. ప్రజల మధ్య ఈర్ష్యా, ద్వేషాలను సృష్టిస్తున్నది. అందులో భాగంగానే ఇప్పుడు వక్ఫ్ చట్ట సవరణ తీసుకురాబోతున్నది! ఈ సవరణ రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు నెత్తీనోరు కొట్టుకుంటున్నా బీజేపీ చెవికి ఎక్కడం లేదు. అందుకే కేరళ ప్రభుత్వం అసెంబ్లీలో వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించింది. మిగిలిన రాష్ట్రాలు కూడా ఈ చొరవ చూపాల్సి అవవరసం ఉన్నది. మరీ ముఖ్యంగా బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టేందుకు దేశపౌరులంతా ఏకమవ్వాలి. వారు నాటుతున్న విష బీజాలను కూకటివేళ్లతో సహా పెకిలించాలి. ■

> వాస్తవానికి వక్ఫ్‌బోర్డుకు ఎలాంటి హక్కులూ లేవు. వక్ఫ్ ట్రిబ్యునల్‌కు మాత్రమే అధికారం ఉంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వమే దీన్ని నియమిస్తుంది. వక్ఫ్ భూమిని వియోగించుకోవాలంటే కచ్చితంగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌పై ఆధారపడాల్సిందే. అంతే తప్ప వక్ఫ్‌బోర్డుకు రాజ్యాంగానికి మించి అతీతమైన హక్కులేమీ లేవు. కేవలం ముస్లింలను టార్గెట్ చేసేందుకు, వక్ఫ్ భూములను స్వాహా చేసేందుకే కాషాయ దళం ఈ ప్రచారం చేస్తోంది.

## అంగన్‌వాడీ టీచర్లకు పెండింగ్ వేతనాలివ్వాలి

- మినీ నుంచి మెయిన్ అంగన్‌వాడీలైన వారి పేర్లను ట్రెజరీలో అప్డేట్ చేయాలి
- హెల్పర్లను నియమించాలి : సీఐటీయూ

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

రాష్ట్రంలో మినీ నుంచి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మారిన సెంటర్లలో పనిచేస్తున్న టీచర్లకు ఐదు నెలల పెండింగ్ వేతనాలివ్వాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. వారి పేర్లను ట్రెజరీలో అప్డేట్ చేయాలని కోరింది. వారికి హెల్పర్లను నియమించాలనీ, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని విన్నవించింది. ఈ మేరకు మంగళవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి రాష్ట్ర కోశాధికారి పి.మంగ లేఖ రాశారు. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన నాలుగు వేల మంది అంగన్‌వాడీ టీచర్లను మినీ నుంచి మెయిన్‌గా ప్రమోషన్లు కల్పించిందనీ, కానీ, ఆర్థిక శాఖలో వారి పేర్లను అప్డేట్ చేయలేదని తెలిపారు. దీనివల్ల మార్చి, ఏప్రిల్, జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సగం వేతనాలే పొందారని పేర్కొన్నారు. దీనిపై మంత్రి సీతక్కకు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా నేటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తమల్ని మెయిన్ టీచర్లుగా గుర్తించిందా? లేదా? అనే అనుమానం కలుగుతున్నదని పేర్కొన్నారు. మెయిన్ టీచర్లకు సహాయకులుగా హెల్పర్లను నియమించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 14, 15 ఏండ్ల నుంచి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## అద్దె భవనాల్లో గురుకులాలు

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థుల కనీస అవసరాలు తీర్చలేకపోతున్నాయి. ఈ విషయం ఇప్పటికే సర్కారు దృష్టిలో ఉన్నది. మరో పక్క విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఆ భవనాలను రీ మోడల్ చేయాలని యజమానులకు చెప్పినా.. ఆ విషయంలో ఎలాంటి పురోగతీ లేదు. రాష్ట్రంలో 327 బీసీ గురుకులాలు ఉన్నాయి. వీటిలో 306 అద్దె భవనాల్లోనే ఉన్నాయి. ఈ భవనాల అద్దెకు ఏటా రూ.90 నుంచి రూ.100 కోట్లు వెచ్చిస్తున్నారు. మిగతా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాల పరిస్థితీ ఇదే. మొత్తం రెసిడెన్షియల్ భవనాల నిర్మాణానికి సుమారు రూ.10 వేల కోట్లు అవసరమవుతాయని ఇంజినీరింగ్ అధికారులు అంచనా వేశారు. కానీ ప్రభుత్వం సొంత భవనాలు నిర్మించకపోగా, ఇప్పటికే అదే మోతాదులో అద్దెలు చెల్లించినట్టు విమర్శలున్నాయి.

### ఘనమైన మాటలు

గురుకులాల నిర్వహణపై ప్రభుత్వ పెద్దల మాటలు ఘనంగా ఉన్నాయి. 'రాష్ట్రంలో గురుకులాల విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. ఒక్కో విద్యార్థిపై ఏటా రూ. లక్షా 25 వేలు ఖర్చు చేస్తున్నాం' సంక్షేమ పథకాలపై చర్చ సందర్భంగా ప్రభుత్వ పెద్దలు చెబుతున్న మాటలివి. ఏడాదికి సుమారు రూ. 5వేల కోట్లకుపైగా విద్యార్థులపై ఖర్చు చేస్తున్నట్టు వారు వెల్లడిస్తున్నారు. కానీ..వాస్తవంలో గురుకులాలన్నీ సమస్యలకు కేంద్రాలుగా మారాయి. అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో పిల్లలు నానా అవస్థలు పడుతున్నారు. ఒక్కో గదిలో 12 నుంచి 20మంది విద్యార్థులు ఉంటున్నారు. ఆటస్థలాలు లేకపోవటంతో పాటు .బాత్రూంలు, మరుగుదొడ్ల కష్టాలు.. మంచినీటి వెతలు, ఆరుబయట స్నానాలు, బోధకుల లేమి, నియమబద్ధంగా సాగని చదువులు... వెరసి అద్దె భవనాల్లో విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు.

### చదువు సాగేదెట్లా..?

ప్రశాంతంగా చదువుకోవాల్సిన విద్యాలయాల్లో సమస్యలు చుట్టుముడితే ఆ విద్యార్థి చదువు ఎలా సాగుతుంది? ప్రస్తుత విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులు ఇంటి బాట పట్టారు. కొందరు ఆస్పత్రుల పాలయ్యారు. ఇంకొందరు బెరుకు బెరుకుగా చదువు సాగిస్తున్నారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలంలో బీసీ బాలికల గురుకులంలో 300 మంది విద్యార్థులున్నారు. అక్కడ వర్షం వస్తే.. ఆ గురుకులం వాగులా తయారవుతుంది. మరుగుదొడ్లలోని నీరు, వర్షపు నీరు కలిసి ప్రవహిస్తాయి. .కిటికీలు లేవు. తగిన భద్రత లేదు.

- కోదాడ దగ్గర దోరకుంట పులిచింతల నెమలిపురి కాలనీలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌లో 530 మంది విద్యార్థులున్నారు. అక్కడున్న హైస్కూల్‌లో గురుకులాన్ని నడిపిస్తున్నారు. దీంతో సరైన వసతులు లేక పిల్లలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.
- జోగులాంబ కడుకుంట్ల గ్రామంలో కోళ్ల ఫారంలో గురుకుల పాఠశాలను నిర్వహిస్తున్నారు. కనీసం ప్రహరీ లేదు. సరిపడా గదులు, బాత్రూంలూ లేవు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లిలోనూ అదే పరిస్థితి.
- వనపర్తి జిల్లా వేపనగండ్ల పాఠశాల కొత్తకోటలోని పొలాల మధ్య ఉంది. ఎలాంటి ప్రహరీ, మరుగుదొడ్లు, ఇతర సౌకర్యాలు లేవు. దీంతో విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల అద్దె భవనాల్లో అత్యధికం ఇదే దుస్థితిలో కొనసాగుతున్నాయి.

### సమగ్ర విధానాన్ని రూపొందించాలి :తాళ్ల నాగరాజు

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

రాష్ట్రంలోని గురుకులాలు ఎక్కువ శాతం అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. సరైన సౌకర్యాల్లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది గురుకులాల్లో 39 మంది విద్యార్థులు ఫుడ్‌పాయిజన్, మానసిక ఒత్తిడి, రకరకాల కారణాలతో చనిపోయారు. అయినా సర్కారులో చలనం లేదు. మాటలతోనే కాలం గడుపుతున్నట్టు అర్థమవుతోన్నది. అద్దెలు చెల్లించకపోవటంతో యజమానులు హాస్టళ్లకు తాళాలు వేయటంతో విద్యార్థుల చదువులపై ఆ ప్రభావం పడుతోంది. సరైన సౌకర్యాలు నెలకొల్పేలా ప్రభుత్వం యజమానులతో ఒప్పందాలు చేసుకోవాలి. సకాలంలో అద్దెలు చెల్లించాలి. సొంత భవనాల నిర్మాణానికి పూనుకోవాలి. గురుకులాల నిర్వహణకు సమగ్ర విధానాన్ని ప్రకటించాలి.

### తాళాలు వేసిన వారిపై క్రిమినల్ కేసులు : మంత్రి పొన్నం

గురుకుల పాఠశాల గేట్లకు తాళాలు వేసిన భవన యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. 70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని ఆయన అంగీకరించారు. బకాయిలు అడగలేక యజమానులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. బకాయిలు విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న సమయంలో వారు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారనీ, ఇది సరికాదని తెలిపారు. పెట్టిన బ్యానర్లను వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు అసౌకర్యం కలిగించొద్దన్నారు. లేదంటే ప్రభుత్వ పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. పాత బకాయిలతో సహా మెస్ చార్జీలను మూడు రోజుల క్రితమే చెల్లించామని చెప్పారు. ఎక్కడైనా యజమానులు ఇబ్బందులు పెడితే గురుకుల ప్రిన్సిపల్ , ఆర్సీవోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేయాలనీ, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్లు ప్రత్యామ్నాయాన్ని చూడాలని ఆదేశించారు.

## యువతిపై ఆటో డ్రైవర్ లైంగికదాడి

- గచ్చిబౌలి పీఎస్ పరిధిలో ఘటన

**నవతెలంగాణ-మియాపూర్**

రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలి పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి యువతిపై ఆటో డ్రైవర్ లైంగికదాడికి ఒడిగట్టాడు. ఇందుకు సంబంధించి పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్న ఓ యువతి సోమవారం అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో పటాన్‌చెరులోని ఆర్సీపురం నుంచి నానక్‌రాంగూడకు వెళ్లేందుకు ఆటో మాట్లాడుకుంది. శేరిలింగంపల్లిలోని మసీద్‌బండ ప్రాంతానికి రాగానే ఆటో డ్రైవర్ ఆ యువతిని బెదిరించి ఆమెపై లైంగిక దాడి చేశాడు. అనంతరం బాధితురాలిని అక్కడే వదిలేసి పరారయ్యాడు. బాధితురాలు తనపై లైంగికదాడి జరిగిందని మంగళవారం ఉదయం గచ్చిబౌలి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు.

# గురుకులాలకు తాళాలు

### అద్దె బకాయిలు చెల్లించాలని యజమానుల హెచ్చరిక

- గేట్ల ముందు విద్యార్థులు, తల్లిదండ్రుల నిరీక్షణ
- కొన్ని చోట్ల తాళాలు తీసిన యజమానులు
- క్రిమినల్ కేసులు పెట్టాలని అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు

**దసరా సెలవుల అనంతరం మంగళవారం నుంచి పాఠశాలలు పున్ణప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో గురుకుల విద్యాసంస్థలూ తెరుచుకోవాలి.. కానీ, అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అద్దె సమస్య వచ్చి పడింది. సుమారు 10 నెలలుగా అద్దె చెల్లించడం లేదంటూ పలు జిల్లాల్లో యజమానులు తాళాలు వేశారు. ఈ విషయాలేమీ తెలియని విద్యార్థులు గ్రామాల నుంచి తల్లిదండ్రులతో కలిసి పాఠశాలలకు చేరుకున్నారు. అయితే.. అప్పటికీ తాళాలు తీయక పోవడంతో అయోమయంలో పడ్డారు. కొన్ని పాఠశాలల వద్ద భవనాల యజమానులు బ్యానర్లు పెట్టగా, మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పేవరకూ విషయం తెలియక తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. చివరకు చేసేదేమీ లేక ఇంటి ముఖం పట్టారు. అయితే, గురుకులాలకు తాళాలు వేయడంపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. గురుకుల పాఠశాలలకు తాళాలు వేసిన యజమానులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కలెక్టర్లను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. రెండు, మూడు రోజుల్లో బిల్లులు చెల్లిస్తామని, సమస్య ఉంటే అధికారులను కలవాలని సూచించారు.**

**నవతెలంగాణ- మొఫసిల్ విలేకరులు**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల భవన యజమాని దేవదర్‌రెడ్డి, రేగొండ మండలం లింగాల క్రాస్ వద్ద కొనసాగుతున్న గణపురం మండలం గాంధీనగర్‌కు చెందిన మహాత్మాజ్యోతిబా పూలే(బాలికలు) భవనం యజమాని చిర్ర మహేందర్ గౌడ్, రేగొండలోని భూపాలపల్లి మహాత్మా జ్యోతిబాపూలే (బాయ్స్) గురుకులం భవన యజమాని కటకం రాజు ఆయా గురుకులాలకు ఉదయం తాళాలు వేశారు. తాము నోటీసులిచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ.. అద్దె చెల్లించే వరకు గేటు తెరిచేది లేదని గేట్లకు బ్యానర్‌లు ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు, హాస్టళ్లకు యజమానులు తాళాలు వేశారు. వరంగల్ జిల్లా ఉర్సు గుట్ట వద్ద ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల భవనానికి యజమాని తాళం వేశారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు సమాచారం. అదేవిధంగా, చెన్నారావుపేట మండల కేంద్రంలోని దుగ్గొండి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల హాస్టల్ భవనానికి యజమాని కంది గోపాల్‌రెడ్డి తాళం వేశారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మర్రిమిట్ట సమీపంలో నిర్వహిస్తున్న జ్యోతిబాపూలే బాలికల గురుకుల విద్యాలయ భవన సముదాయ యజమాని నితిన్ మెయిన్ గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు. కొద్దిసేపటి తర్వాత ప్రయివేటు భవన యజమానుల అసోసియేషన్ సూచన మేరకు తాళం తీశారు. అలాగే, తొర్రూరు పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లకు యజమానులు తాళాలు వేసి నిరసన తెలిపారు. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు బిల్డింగ్ యజమాని సురభి శరత్ కుమార్ తాళాలు వేశారు.





సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల, యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సీ బాయ్స్ పాఠశాల భవనాలకు యజమానులు తాళాలు వేశారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ (టీఎస్ డబ్ల్యూఆర్ఎస్) భవనాలకు యజమానులు తాళం వేశారు. పాఠశాల్ ప్రిన్సిపాల్ శారద ఈ విషయాన్ని ఉమ్మడి నల్లగొండ, జనగాం జోనల్ ఆఫీసర్ విద్యారాణి, యాదాద్రి అడిషనల్ కలెక్టర్‌కు తెలియజేశారు.

మండల స్పెషల్ ఆఫీసర్ యాదయ్య, తహసీల్దార్ రాంప్రసాద్, ఎస్ఐ నాగరాజు, ఎంఈవో గోపాల్‌రెడ్డి పాఠశాల వద్దకు వచ్చి భవన యజమానితో మాట్లాడినా తాళాలు తీసేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల గేటు వద్ద బైటాయించి.. సమస్యను పరిష్కరించాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి.. త్వరలోనే అద్దెలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో భవన యజమాని గేటుకు తాళం తీశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం న్యూటౌన్‌లోని మైనార్టీ బాలుర-2 రెసిడెన్షియల్ పాఠశాలకు ఆ భవన యజమాని తాళం వేశారు.

### విధిలేని పరిస్థితుల్లోనే నిరసనలు.. : గురుకుల పాఠశాలల అద్దె భవనాల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమాన్ల దేవేందర్ రెడ్డి

దాదాపు 8 నెలలకుపైగా ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో మాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఇన్ని రోజులు వేచి చూశాం. అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదు. ఒక్క తొర్రూరు పట్టణంలోనే సుమారు రూ.60లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉంది. ఉన్నతాధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినం. అయినా సమస్య పరిష్కారం కాలేదు. విధిలేని పరిస్థితుల్లో.. మా బాధలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి మాత్రమే తాళాలు వేసి నిరసన తెలిపాం. ఇప్పటికైనా బకాయిలు చెల్లించి ఆదుకోవాలి.

# గురుకులాల అద్దె చెల్లించాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాల యజమానులు దసరా సెలవుల తర్వాత వాటి తాళం తీయడం లేదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ తెలిపింది. 12 నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం అద్దె చెల్లించడం లేదంటూ అందుకే మూసేస్తున్నట్టు యజమానులు ప్రకటించారని పేర్కొంది. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు తక్షణమే అద్దె చెల్లించాలని డిమాండ్ చేసింది. గురుకులాలకు వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అంతా బయటే ఉన్నారనీ, అధికారులు మాట్లడినా తాళాలు తీయడం లేదనీ, ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తుంగతుర్తి, బెల్లంపల్లి, తాండూరు, వరంగల్, భూపాలపల్లి, హుజూర్‌నగర్, తొర్రూర్, భువనగిరిలోని గురుకులాలకు భవన యజమానులు తాళాలు వేశారని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ గురుకులాలు అంటూనే ఉన్న వాటిలో సమస్యలు పరిష్కారం చేయడం లేదని పేర్కొన్నారు. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని తెలిపారు. వాటికి తాళాలు వేయడంతో సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయనీ, ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



### ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి : టీపీటీఎల్ఎఫ్

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఏ విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రూ.ఎనిమిది వేల కోట్లకుపైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలున్నాయని తెలిపారు. ప్రయివేటు విద్యాసంస్థలతో చర్చలు జరిపి విద్యార్థులకు నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల యాజమాన్యాలు, అధ్యాపకులతోపాటు విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఫీజులు రాలేదనే సాకుతో అధ్యాపకులకు సకాలంలో యాజమాన్యాలు జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. చదువు పూర్తయిన విద్యార్థులు ధ్రువపత్రాలను తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఫీజు చెల్లిస్తేనే ఇస్తామంటూ యాజమాన్యాలు చెప్పడంతో అప్పులపాలవుతున్నారని పేర్కొన్నారు. ఫీజులను విడుదల చేసి విద్యార్థులతోపాటు యాజమాన్యాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### రాష్ట్రంలో గందరగోళంగా విద్యావ్యవస్థ : ఏఐఎస్ఎఫ్

రాష్ట్రంలో విద్యావ్యవస్థ గందరగోళంగా మారిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటి విడుదల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. అద్దె చెల్లించడం లేదంటూ గురుకులాలకు యజమానులు తాళాలు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యారంగం, గురుకులాలపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించాలనీ, అప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని కోరారు. ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కావడం లేదంటూ డిగ్రీ, పీజీ కాలేజీ యాజమాన్యాలు రెండు రోజుల నుంచి బంద్ చేపట్టాయని తెలిపారు. యాజమాన్యాలతో ప్రభుత్వం సంప్రదించాలనీ, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

## జీవో 81,85 ప్రకారం ఉద్యోగాలివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

హామీ ఇచ్చారు. అనంతరం వీఆర్ఏల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెఏసి కన్వీనర్ వంగూరు రాములు మాట్లాడుతూ గత ప్రభుత్వం వీఆర్ఎలకు పే స్కేలు, వారసులకు ఉద్యోగాలిస్తామని అసెంబ్లీలో ప్రకటించి నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. దీంతో వారు 80 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మకమైన సమ్మె చేయటంతో ప్రభుత్వం దిగొచ్చి వీఆర్ఏ జేఏసీ నాయకులతో చర్చలు జరిపిందనీ, జీవో 81, 85ను విడుదల చేసిందని తెలిపారు. దాని ప్రకారం 20,555 మంది వీఆర్ఏల్లో డిగ్రీ చదివిన వారికి జూనియర్ అసిస్టెంట్‌గా, ఇంటర్మీడియట్ చదివిన వారికి రికార్డ్ అసిస్టెంట్‌గా, పదో తరగతి చదివిన వారికి ఆఫీసు సబార్డినేటర్లుగా రెవెన్యూతో పాటు మున్సిపల్ పంచాయతీరాజ్ సాగునీటి పారుదల శాఖలో సర్దుబాటు చేసిందని గుర్తు చేశారు. మిగిలిన 3,797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇస్తామని జీవోలో ప్రకటించి, ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తండ్రుల స్థానంలో తమకు ఉద్యోగాలొస్తాయని వారి ఆస్తులను పంచుకున్నారని తెలిపారు. గత 15నెల్లుగా ఉద్యోగం కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ ఉద్యోగ సంఘాలు, ఎమ్మెల్యే, ఎంపీలు, మంత్రులు, ముఖ్యమంత్రి చుట్టూ కాలికి బలపం కట్టుకొని తిరిగినా ప్రభుత్వం నుండి ఎలాంటి సానుకూల స్పందన కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఎల సమస్యల పరిష్కారం కోసం ఐదుగురు ఐఏఎస్ ఆఫీసర్లతో నవీన్ మిట్టల్ చైర్మెన్ గా కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీని నియమించిందని గుర్తు చేశారు.

ఆ కమిటీ రిపోర్ట్ ప్రభుత్వానికి సమర్పించినా.. సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. కమిటీ పేరుతో, ఎన్నికల పేరుతో, వర్షాలు వరదల పేరుతో కాలయాపన చేస్తూ వారి జీవితంతో ఆడుకోవద్దని హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించటంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గతంలో తమ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఆందోళనలకు మద్దతిచ్చి, అధికారంలోకి వచ్చాక విస్మరించటం తగదన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏల జేఏసీ నాయకులు సాగర్, కె. రమేష్, అంజనేయులు, రమేష్ పటేల్, శివ, మధు, భరత్, యాదవ్, శ్రీకాంత్, అనిల్, వెంకట్, శేఖర్, ఇమాంపాషా, సతీష్, గంగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## రుణభారం తగ్గింపునకు నీటిపారుదల శాఖ కసరత్తు

- దీర్ఘకాలిక అప్పులవైపు సర్కారు మొగ్గు
- ఏఐఐబీ ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ భేటీ
- కొత్త ప్రాజెక్టులతో పాటు పాతవాటి పూర్తికి సన్నాహాలు

**నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్**

నీటిపారుదల రంగంలో దీర్ఘకాలిక రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. స్వల్పకాలిక రుణాలు రాష్ట్ర ఖజానాకు పెనుభారం అనే భావనతో సర్కారు ఉంది. స్వల్పకాలిక రుణాలతో దీర్ఘకాలిక అప్పులను పోల్చినప్పుడు తిరిగి చెల్లించే ఈఎంఐతోపాటు వడ్డీ చెల్లింపులతో వెసులుబాటు లభిస్తుండడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. దీంతో ఆ శాఖ ప్రస్తుతం దీర్ఘకాలిక రుణాలవైపు మొగ్గు చూపుతున్నది. అందులో భాగంగా మంగళవారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌధలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్(ఏఐఐబీ) ప్రతినిధులతో భేటీలో అయ్యారు. ఇందులో రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యనాథ్ దాస్, కార్యదర్శి రాహుల్ బొజ్జ, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఈఎన్సీలు అనిల్‌కుమార్, నాగేందర్‌రావు, డిప్యూటీ ఈఎన్సీ కె. శ్రీనివాస్‌తోపాటు ఏఐఐబీ ప్రతినిధులు సంగ్మా కిమ్, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల శాఖకు ప్రస్తుతం ఉన్న స్వల్పకాలిక రుణాలను సైతం దీర్ఘకాలిక రుణాలుగా మార్చడం ద్వారా ప్రభుత్వ ఖజానా మీద పడుతున్న భారం తగ్గడంతో పాటు వడ్డీ చెల్లింపులలో వెసులుబాటు ఉంటుందన్నారు.

తద్వారా రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంగా పెట్టుకున్న పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తిచేసి కొత్త ఆయకట్టు సృష్టించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఆ క్రమంలోనే ఈ రుణాలు కొనసాగు తున్న ప్రాజెక్ట్‌లకు వర్తింపజేయాలని బ్యాంక్ ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సూచించారు. వెనుకబడిన ప్రాంతాలతో పాటు గిరిజనులు అత్యధికంగా ఉన్న ములుగులో ఫ్లోరోసిస్ బారిన పడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్ట్‌ల పూర్తికి ఈ రుణాలు వినియోగించేలా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

ఎస్ఎల్‌బీసీ పాలమూరు-రంగారెడ్డి, డిండిలతోపాటు నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాలు, ఉత్తర తెలంగాణా జిల్లాల్లో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్ట్‌లకు దీర్ఘకాలిక రుణాలు ఉపయోగిం చాలని చెప్పారు. అంతే కాకుండా ఏఐఐబీ ప్రతినిధులు, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి రామకష్ణారావుతో సమావేశం నిర్వహించి సాధ్యాసాధ్యాలను లోతుగా పరిశీలించాలని నీటిపారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జాను మంత్రి ఆదేశించారు. అదే సమయంలో అన్ని ప్రాజెక్టులకు పాలనాపరమైన అనుమతులు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## హెచ్‌సీయూ విద్యార్థి సంఘం పాలకవర్గం రద్దు

- నెల ముందే డీఎస్‌డబ్ల్యూ నిర్ణయం
- ఖండించిన ఎస్ఎఫ్ఐ

**నవతెలంగాణ- మియాపూర్**




హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ)లో ఎన్నికైన విద్యార్థి సంఘం కమిటీ (పాలకవర్గం)ని రద్దు చేస్తూ డీఎస్‌డబ్ల్యూ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ బాడీకి నెల రోజుల కాల వ్యవధి ఉన్నప్పటికీ ఉన్న ఫలంగా రద్దు చేయడం పట్ల విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయాన్ని ఎస్ఎఫ్ఐ హెచ్‌సీయూ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికలు ఏడాదికోసారి నిర్వహిస్తుందని తెలిపింది. ఈ ఏడాది ఎన్నికలకు ఇంకా నెల సమయం ఉండగా.. ఒక విద్యార్థి సంఘం ఒత్తిడి మేరకు ఎన్నికైన విద్యార్థి సంఘం కమిటీ (బాడీ)ని రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యాజమాన్యం పూర్తిగా ఒక విద్యార్థి సంఘానికి అనుకూలంగా.. తన విధానాలను మార్చుకుంటూ ఇలాంటి చర్యలకు పూనుకుంటోందని పేర్కొంది. యూనివర్సిటీలో ప్రజాసామ్యాన్ని కూనీ చేసే కుట్ర జరుగుతోందని చెప్పింది. ఇలాంటి చర్యలను విద్యార్థి లోకం గమనించాలని, వచ్చే ఎన్నికల్లో ఆ విద్యార్థి సంఘానికి, యూనివర్సిటీ యాజమాన్యానికి తగిన బుద్ధి చెప్పాలని విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

## ఇంటర్ ప్రవేశాల గడువు 20 వరకు పొడిగింపు

- ప్రయివేటు కాలేజీల్లో రూ.500 ఆలస్య రుసుంతో చేరేందుకు అవకాశం : ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల గడువును ఈనెల 20వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది.ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలను పొందాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో చేరేందుకు ఆలస్య రుసుం రూ.500 చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీలకు ఆలస్య రుసుం నుంచి మినహాయింపు ఉందని పేర్కొన్నారు. అనుబంధ గుర్తింపు ఉన్న జూనియర్ కాలేజీల్లోనే చేరాలని విద్యార్థులకు, చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఆ కాలేజీల జాబితాను acadtgbie.cgg.gov.in , tgbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు.గుర్తింపు లేని కాలేజీల్లో చేరొద్దని సూచించారు. విద్యార్థులకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఈనెల 20వ తేదీ వరకు ప్రవేశాలను కల్పించాలని జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లను ఆమె ఆదేశించారు.

## రెండు వేల మందితో విపత్తు నిర్వహణ విభాగం

- ఫైర్‌సర్వీస్ నుంచి 10, టీజీఎస్పీ నుంచి 10 బృందాల ఏర్పాటు
- మొదటి బ్యాచ్‌కు వచ్చే నెల నుంచి శిక్షణ : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగాన్ని మరింత పటిష్టం చేసేందుకు వీలుగా రెండు వేల మందితో 20 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదల వల్ల లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన నేపథ్యంలో ఈ విభాగాన్ని మరింత ఆధునికంగా విస్తరించాలని సీఎం ఆదేశించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖకు చెందిన సిబ్బందితో 10, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ సిబ్బందితో 10 బృందాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన బడ్జెట్‌ను ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు వీలుగా ఈ విభాగాన్ని పటిష్టం చేస్తామని తెలిపారు. వచ్చే నెల మొదటి వారం నుంచి మొదటి బ్యాచ్‌కు శిక్షణ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రెస్క్యూ ఆపరేషన్లకు అవసరమైన వాహనాలు, పరికరాలు, వ్యక్తిగత రక్షణ సాధనాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్డీఆర్ఎఫ్ స్టేషన్లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్టు ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి ఈ సందర్భంగా సీఎస్‌కు తెలిపారు.

## ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయండి

- విద్యుత్‌శాఖమంత్రికి జేఏసీ వినతి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ కోరింది. ఈ మేరకు మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. జేఏసీ చైర్మెన్ కే ఈశ్వరరావు, కన్వీనర్ ఎమ్‌ఏ వజీర్, జాయింట్ సెక్రటరీ కే లింగం, సెక్రటరీ పీ కోటిగౌడ్, ఆర్‌ఆర్ రంజిత, మీడియా ఇంచార్జి జే ప్రసాద్‌రాజు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్టిజన్ల సమస్యల్ని వివరించారు. రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో 23,667 మందిని ఆర్టి జన్లుగా గుర్తిస్తే, నేటికి 19,587 మంది మాత్రమే మిగిలారని తెలిపారు. సీజేఎల్‌ఎం పోస్టుల్ని ఆర్టిజన్లతో భర్తీ చేయాలని కోరారు. అర్హులైన వారిని ఆయా విభాగాల్లో పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారనీ, త్వరలో సమావేశం ఏర్పా టు చేసి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## కరక గూడెం ఎన్‌కౌంటర్‌పై స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలి

- మానవ హక్కుల వేదిక డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భద్రాది కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం బోడగుట్ట ప్రాంతలో గత నెల 5న జరిగిన ఎన్‌కౌంటర్‌పై స్వతంత్ర సంస్థతో దర్యాప్తు జరిపించాలని మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ సమన్వయ కమిటీ సభ్యులు విఎస్.కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముగ్గురు సభ్యులతో కూడిన తమ బృందం ఈ నెల 13న ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతాన్ని సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడిందని తెలిపారు. పోలీసులు చెబుతున్నట్టు రెండు వైపులా కాల్పులు జరగలేదనీ, దట్టమైన అడవిలో తెల్లవారు జామున మావోయిస్టులపై ఏక పక్షంగా కాల్పులు జరిపారని పేర్కొ న్నారు. ఈ ఘటనలో ఆరుగురు గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ, ఇతర స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించడంతో పాటు ఎన్‌కౌంటర్లో పాల్గొన్న పోలీసు లందరిపైనా హత్యానేరం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా శ్రీపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర శాసనమండలికి జరగబోయే రెండు ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థులను పీఆర్టీయూటీఎస్ ఖరారు చేసింది. వరంగల్- ఖమ్మం-నల్లగొండ నియోజకవర్గానికి పింగిలి శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్ - మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ నియోజకవర్గానికి వంగ మహేందర్ రెడ్డిని తమ అధికారిక అభ్యర్థులుగా ప్రకటించారు. పింగిలి శ్రీపాల్ రెడ్డి వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట హవేలీ పాఠశాలలో పని చేస్తూ ప్రస్తుతం పీఆర్టీయూటీఎస్ సంఘానికి రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. సిద్ధిపేట జిల్లాకు చెందిన వంగ మహేందర్ రెడ్డి పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా పని చేస్తూ ఎమ్మెల్సీ బరిలో నిలిచేందుకుగాను ఏడాదిన్నర క్రితమే ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ చేశారు. సంఘ నియమావళి ప్రకారం 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో వీరిద్దరినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బి.మోహన్ రెడ్డి, పూల రవీందర్ , రాష్ట్ర సంఘ మాజీ బాధ్యులు పి.వెంకట్ రెడ్డి, గుర్రం చెన్నకేశవరెడ్డి, బీరెల్లి కమలాకర్ రావు, గుండు లక్ష్మణ్, ఇన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 406 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖకు 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖకు 38, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు 34, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 30, ఇతర శాఖలకు 92 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మెన్ డాక్టర్ చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు సమాచార, పౌర సంబంధాల శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.

## కుల, మతాంతర వివాహితుల సంఖ్యనూ గణించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కుల గణనతోపాటే కుల, మతాంతర వివాహితుల సంఖ్యను కూడా గణించాలని కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్.వినయకుమార్, అధ్యక్షులు టి.స్కైలాబ్ బాబు, కార్యదర్శి ఎం దశరథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక వ్యక్తి తాను పుట్టిన కులం కాకుండా వేరే కులానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంటే దాన్ని కులాంతర వివాహంగా పరిగణించి గణించాలని వారు సూచించారు. ఎస్సీ, ఎస్సీ ఉపకులాల మధ్య, బీసీ, బీసీ ఉపకులాల మధ్య వివాహాలను కూడా కులాంతర వివాహాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సాంఘిక, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ సంక్షేమ శాఖల్లో నమోదైన కుల, మతాంతర వివాహాల వివరాలను వెల్లడించాలని కోరారు ఇప్పటివరకు రాష్ట్రంలో కుల, మతాంతర వివాహాలు చేసుకున్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మేరకు ప్రోత్సాహకం అందించాయో గణాంకాలతో సహా వివరాలు విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మేడ్చల్ జిల్లాకు భారీగా టీచర్ల డిప్యుటేషన్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు భారీగా డిప్యూటేషన్ల కింద ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించింది. అదే జిల్లాలో ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు ఉపాధ్యాయులను బదిలీ చేశారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. డిప్యూటేషన్ ప్రక్రియను నూతన ఉపాధ్యాయుల పోస్టింగ్‌లకు ముందే చేపట్టారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జగ్గంగూడ ఎంసీ పల్లి ఎంపీపీఎస్ నుంచి అదే జిల్లా నాగోల్ ఎంపీపీఎస్‌కు ఎస్జీటీ టి విజయలక్ష్మిని బదిలీ చేశారు. సంగారెడ్డి జిల్లా అన్నారం గ్రామం, గుమ్మడిదల మండలం జెడ్పీ హెచ్‌ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న డి చంద్రకళను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలం నాగోల్ జెడ్పీహెచ్‌కు బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ సిహెచ్ అనురాధను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాగోల్ జెడ్పీ హెచ్‌కు బదిలీ చేశారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చాల్వాయి జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ జి జెరుష రాణిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ జెడ్పీహెచ్‌ఎస్‌కు బదిలీ చేశారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం కోటంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ బుర్రా సురేఖను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మౌలాలి జెడ్పీహెచ్‌కు బదిలీ చేశారు. నారాయణపేట జిల్లా గూడె బల్లూర్ ఎంపీపీఎస్‌లో ఎస్జీటీగా పనిచేస్తున్న జి ప్రతిభను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలం జనతానగర్ ఎంపీపీఎస్‌కు బదిలీ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారం జెడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ కె కవితను అదే జిల్లా మూసాపేట్ జెడ్పీ హెచ్‌ఎస్ బాలుర పాఠశాలకు బదిలీ చేశారు. ప్రస్తుత విద్యాసంవత్సరం వరకు వారు ఓడీ లేదా డిప్యూటేషన్‌పై కొనసాగుతారని ఉత్తర్వుల్లో ప్రకటించారు.

# పారిశ్రామికవేత్తల సమస్యలు పరిష్కరిస్తాం

ఐసీసీ బిజినెస్ మీట్‌లో పరిశ్రమలశాఖ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి




నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో కొత్త పరిశ్రమల్ని ఆహ్వానిస్తూనే, ఇప్పుడున్న పరిశ్రమల సమస్యల్ని పరిష్కరిస్తామని పరిశ్రమలశాఖ స్పెషల్ సెక్రటరీ ఈ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఆధ్వర్యంలో మంగళవారంనాడిక్కడి ఓ హోటల్‌లో జరిగిన బిజినెస్ మీట్ హైదరాబాద్-2024 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పాటైన స్కిల్ యూనివర్సిటీ ద్వారా మొదటి సంవత్సరం దాదాపు పదివేల మంది నిపుణులు తయారవుతారనీ, వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత పారిశ్రామికవేత్తలదేనని చెప్పారు. పరిశ్రమల్ని ప్రోత్సహిస్తూ, యువతకు ఉపాధి కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నదని తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాలలతో పాటు విద్యాశాఖ అనుసంధానంతో స్కిల్ యూనివర్సిటీ పనిచేస్తుందనీ, పారిశ్రామిక అవసరాలు, డిమాండ్‌ను బట్టి నిపుణుల తయారీ జరుగుతుందని స్పష్టం చేశారు. ఐటీ సెక్టార్ వికేంద్రీకరణ జరుగుతుందనీ, జిల్లాలకు వాటిని విస్తరిస్తామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్ మధ్య తొలి ఏడాదిలో పది ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామనీ, వాటిలో మహిళల కోసం ప్రత్యేక పార్కు ఉంటుందని వివరించారు. పారిశ్రామికవేత్తల ప్రోత్సాహకాలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటికోసం బడ్జెట్ కేటాయింపులు జరిగాయనీ, వాటి విడుదలపై ప్రభుత్వం త్వరలో ప్రకటన చేస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన పారిశ్రామిక పాలసీలో మరికొన్ని క్లాజులు చేర్చే అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైనర్స్ (ఎఫ్ఎస్ఎమ్ఈ) జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి మాట్లాడుతూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటుకు తాము తోడ్పాటు అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు రూ.4,400 కోట్ల ప్రోత్సాహకాల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదనీ, వీటిని ఆయా పరిశ్రమల వివిధ పద్దుల కింద బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పారిశ్రామిక పాలసీకి బడ్జెట్ కేటాయింపులు చేస్తే, దాని అమలుపై పారిశ్రామికవేత్తల్లో భరోసా వస్తుందని అన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఇండస్ట్రియల్ పార్కుల (ఐలా)కు ఓఆర్ఆర్, ట్రిబుల్ ఆర్ మధ్య ఏర్పాటయ్యే పారిశ్రామిక పార్కుల్లో ఐదు శాతం కన్వర్షన్ కల్పించాలని కోరారు. ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలనీ, దానివల్ల రైతులకు లబ్ధి చేకూరడంతో పాటు సూక్ష్మ చిన్న, మధ్య తరహా పారిశ్రామికాభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. ఐసీసీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ శాఖల చైర్మెన్ రఘునాథన్ కన్నన్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పారిశ్రామికాభివృద్ధి, విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఐసీసీ అధ్యక్షులు అమేయప్రభు తమ సంస్థ లక్ష్యాలు, పురోగతి ప్రణాళికలు, పారిశ్రామిక అవకాశాలను వివరించారు.

అనంతరం కేంద్ర ఫారిన్ ట్రేడ్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌బెల్ పలువురు పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. కార్యక్రమంలో ఐసీసీ కో చైర్మెన్ వినీత్ టిబ్రేవాల్, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల హెడ్ నవీన్ మేడిశెట్టి, ఐసీసీ డైరెక్టర్ జనరల్ రాజీవ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర అధ్యయనశీలి కలాం

- ప్రతి అంశంపై అధ్యయనం తర్వాతే ఆచరణలోకి : ఎస్.ఆర్. శంకరన్ ఐఏఎస్ అకాడమీ అడ్వైజర్ అండ్ చీఫ్ గార్డినర్ వై.సత్యనారాయణ
- అబ్దుల్ కలాం 93వ జయంతి కార్యక్రమం



నవతెలంగాణ-ముషీరాబాద్

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గొప్ప శాస్త్రవేత్త అని, నిరంతరం అధ్యయనం చేసే వారని కమర్షియల్ టాక్సెస్ మాజీ అడిషనల్ కమిషనర్, ఎస్.ఆర్.శంకరన్ ఐఏఎస్ అకాడమీ అడ్వైజర్ అండ్ చీఫ్ గార్డినర్ వై.సత్యనారాయణ అన్నారు. కలాం ప్రతి అంశంపైనా అధ్యయనం చేసిన తర్వాతే ఆచరణలో పెట్టేవారని చెప్పారు. హైదరాబాద్ చిక్కడపల్లిలోని ఎస్ఆర్.శంకరన్ ఐఏఎస్ అకాడమీలో ప్రిన్సిపాల్ కె.సురేందర్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. కలాం జీవితాన్ని చదివితే కచ్చితంగా లక్ష్యసాధన సాధ్యమవుతుందని అన్నారు. ఆయన లాంటి వ్యక్తులు సమాజంలో ఉన్నత స్థానాల్లో రాణిస్తారని, అందుకు ఆయన జీవితం ఉదాహరణగా చెప్పారు. కలలు కనండి.. వాటి సాకారానికి కృషి చేయండని ఆయన చెప్పిన మాట చిన్న విషయం కాదన్నారు. చాలామంది దానిని నిద్రపోయి కలగనడం అనుకుంటున్నారని.. కానీ మనం సమాజానికి ఏం చేయగలం, మన జీవితం ఉన్నతంగా ఒక లక్ష్యం వైపు వెళ్లాలంటే ఏం చేయగలం అనే ఆలోచనలు చేయడమే వారు చెప్పిన కొటేషన్ అర్థం అని వివరించారు. మనిషి జననానికి అర్థం ఉందో లేదో తెలియదు కానీ మరణానికి మాత్రం కచ్చితంగా అర్థాన్ని చూపించాలని చెప్పిన గొప్ప వ్యక్తి కలాం అని కొనియాడారు. తాను నేర్చుకున్న విషయాలను నిత్యం ముఖ్యంగా యువతకు నేర్పించాలనే పట్టుదల వారిలో కనబడేదని, చివరి వరకు బోధిస్తూనే ఉన్నారని చెప్పారు. ప్రతి విద్యార్థి కూడా కలాం జీవితాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. కె.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో రెండు రకాల ధోరణులు ముందుకు వెళ్తున్నా యని, ఒకటి ఆధ్యాత్మికమైతే.. మరొకటి సైన్స్ అని తెలిపారు.

కలాం నిరంతరం సైన్స్ వైపే నిలబడ్డారని, సైన్స్ మాత్రమే సమాజాన్ని మరింత అభివృద్ధి వైపు తీసుకెళ్తుందని అన్నారు. అకాడమీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కె.సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మొదటి విజయం సాధించిన తరువాత రెండు లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించొద్దని కలాం చెప్పిన మాటను మనం నిరంతరం గమనంలో ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డిపార్ట్‌మెంట్ హెడ్ కోట మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది సంధ్యారాణి, రంజిత్ కుమార్, సుమన్ థలోడ్, బి.రాజేందర్, అల్లు వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మెడికోలకు హాస్టళ్లు

- మంత్రి దామోదర శంకుస్థాపన
- ఐవీఎఫ్ సేవలు షురూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


సంతానలేమితో బాధపడుతున్న దంపతులకు గాంధీ ఆస్పత్రిలో ఉచితంగా ఐవీఎఫ్ చికిత్స అందిస్తున్నట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లోని గాంధీ ఆస్పత్రిలో మెడికోల వసతి కోసం రూ.75 కోట్ల అంచనాతో గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్ భవనాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆస్పత్రిలోని ఫర్టిలిటీ సెంటర్‌లో ఐవీఎఫ్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ జూనియర్ డాక్టర్లు అడిగిన వెంటనే రూ.75 కోట్ల అంచనాతో భవనాల నిర్మాణం మొదలు పెట్టామనీ, ఆ హాస్టళ్లలో అవసరమైన వసతులు కల్పించనున్నట్టు తెలిపారు. జూనియర్ డాక్టర్లకు గతంలో 3 నెలలకోసారి, 4 నెలలకోసారి స్టైఫండ్ వచ్చేదనీ, ఆ పరిస్థితి నుంచి ప్రస్తుతం ప్రతి నెలా పదో తేదీ లోపల స్టైఫండ్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికలకు ముందు గతేడాది అక్టోబర్‌లో బీఆర్ఎస్ సర్కారు ఆస్పత్రులు, భవనాలు లేకుండానే 8 మెడికల్ కాలేజీలకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. డిసెంబర్‌లో తాము అధికారంలోకి వచ్చాక ఏడు నెలల్లో ఇబ్బందులను అధిగమించి నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) నిబంధనలకు అనుగుణంగా ఆస్పత్రులను, భవనాలను తయారు చేసి అనుమతులు సాధించినట్టు దామోదర రాజనర్సింహ వివరించారు. ప్రస్తుతం ఆ 8 కాలేజీల్లో 400 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వెల్లడించారు. 6 రీజనల్ కేన్సర్ కేర్ సెంటర్ల ప్రారంభంతో పాటు 74 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు. త్వరలోనే ఉస్మానియా ఆస్పత్రికి శంకుస్థాపన చేయ బోతున్నట్టు తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫర్టిలిటీ సెంటర్‌ను పట్టించుకున్న నాథుడే లేడని విమర్శించారు. 2018లో పేపర్ మీద చూపెట్టి, ఐదారు సంవత్సరాలు గడిచినా అవసరమైన సిబ్బందిని నియమించలేదని తెలిపారు. ఒక్క ఐవీఎఫ్ కూడా చేయలేదని చెప్పారు. సమస్య తమ దృష్టికి రాగానే అవసరమైన సిబ్బందినీ, ఎంబ్రియాలజిస్ట్‌ను నియమించినట్టు తెలిపారు. సంతానలేమితో బాధపడు తున్న దంపతులు ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లి లక్షలాది రూపాయలను ఖర్చు చేసుకుంటున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ఖర్చుల నుంచి వారికి విముక్తి కల్పిస్తున్నామనీ, లక్షల ఖరీదయ్యే ఐవీఎఫ్‌ను ఉచితంగా అందిస్తున్నామని ప్రకటించారు. రాబోయే 15 రోజుల్లో పేట్లబురుజు ప్రసూతి ఆస్పత్రిలోనూ మరో ఐవీఎఫ్ సెంటర్‌ను ప్రారంభించు కోబోతున్నట్టు వెల్లడించారు. ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ ఈ సేవలను విస్తరిస్తామని స్పష్టం చేశారు. అవసరమైతే సుల్తాన్ బజార్ ప్రసూతి ఆస్పత్రిలోనూ ఐవీఎఫ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్యూయల్ డెస్క్‌లను త్వరగా పాఠశాలలకు చేర్చాలి

నాణ్యతలో రాజీ పడొద్దు.. మన్నికగా ఉండాలి

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- చంచల్‌గూడ కేంద్ర కారాగారంలోని తయారీ కేంద్రంలో డ్యూయల్ డెస్క్‌ల పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలలకు అందించాల్సిన డ్యూయల్ డెస్క్‌లను తొందరగా తయారు చేసి ఇవ్వాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ కేంద్ర కారాగారం చంచల్‌గూడలోని డ్యూయల్ డెస్క్ తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి.. అక్కడ తయారవుతున్న డ్యూయల్ డెస్క్‌లను పరిశీలించారు. ఆర్డర్ ఇచ్చి ఇప్పటివరకు రెండు నెలలు గడిచినా ఎందుకు డ్యూయల్ డెస్క్‌లను అందజేయడం లేదని, ఇప్పటివరకు ఎన్ని సరఫరా చేశారని, మిగతావి ఎప్పటి వరకు అందజేస్తారని అడిగి తెలుసుకున్నారు. జాప్యం లేకుండా డ్యూయల్ డెస్క్‌లను తయారు చేసి త్వరగా పాఠశాలలకు అందజేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. డ్యూయల్ డెస్క్ తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, క్వాలిటీ కంట్రోల్ అధికారులు చెక్ చేసిన తర్వాత పాఠశాల హెచ్ఎంలు తీసుకోవాలని సూచించారు. నాణ్యతలో ఏ మాత్రం రాజీ పడొద్దన్నారు. ప్రతి వస్తువూ నిబంధన ప్రకారం ఉన్నాయా లేదా అని చూసుకొని తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజూ డ్యూయల్ డెస్క్‌లు ఎన్ని తయారవుతున్నాయనే విషయాన్ని గూగుల్ షీట్‌లో నమోదు చేయాలన్నారు. ఎక్కువ మంది విద్యార్థులున్న పాఠశాలలకు ప్రాధాన్యత ఇచ్చి డ్యూయల్ డెస్కులను త్వరగా పంపాలని చెప్పారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి చంచల్‌గూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల ఆవరణలో రూ.5 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్లోరింగ్, కిటికీలు తదితర ఏర్పాట్లు త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చంచల్‌గూడ కేంద్ర కారాగారం సూపరింటెండెంట్ నవాబ్ శివకుమార్ గౌడ్, ఈఈ షఫీమియా ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, విద్యాశాఖ కో-ఆర్డినేటర్ రజిత, దేవుల నాయక్, లెక్చరర్లు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి విద్యార్థిని మెడిసిన్ చదువుకు ఎన్ఆర్ఐ చేయూత

- కేటీఆర్ చేతుల మీదుగా రూ.50 వేలందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పేదింటి విద్యార్థిని మెడిసిన్ చదువుకు ఎన్ఆర్ఐ శ్రీనివాస్ పొట్టి చేయూతనందించి గొప్ప మనసు చాటుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా మంగళవారం హైదరాబాద్‌లో రూ.50 వేలు అందజేశారు. షాద్‌నగర్‌కు చెందిన బైరమోని రమేష్, మంజుల దంపతులకు మేఘన సహా ముగ్గురు ఆడపిల్లలు. చిన్న టిఫిన్ సెంటరే ఆ కుటుంబానికి ఆధారం. చదువులో టాపర్ అయిన మేఘన ఇటీవల మెడిసిన్‌లో సీటు సాధించింది. ఆమె చదువుకు కావాల్సిన ఫీజు కట్టే స్తోమత వారికి లేదు. ఈ విషయం కేటీఆర్ దృష్టికి రావడంతో మేఘన చదువుకు సాయం అందిస్తానని మాటిచ్చారు. కేటీఆర్ చేస్తున్న సాయంలో తాను కూడా భాగమవుతానంటూ ఎన్ఆర్ఐ పొట్టి శ్రీనివాస్ ఫస్ట్ ఇయర్ ఫీజును కట్టేందుకు ముందుకొచ్చారు.

## రిజిస్ట్రేషన్ల శాఖలో భారీగా బదిలీలు

- 12 మంది గ్రేడ్-1, ఏడుగురు గ్రేడ్-2 సబ్ రిజిస్ట్రార్ల బదిలీ
- ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం 19 మంది సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేసింది. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రేడ్-1కు చెందిన వనజ కుమారిని దూద్‌బౌలి నుంచి కాప్రాకు, బి.రాజశేఖరరెడ్డిని శేరిలింగంపల్లి నుంచి రంగారెడ్డి (ఎంపీఏ)కి, గండిపేట సబ్‌రిజిస్ట్రార్ కె.మహేందర్‌ను వికారాబాద్‌కు, జి.జగన్‌మోహన్‌రావును సరూ నగర్ నుంచి గోల్కొండకు (చిట్స్), కె.మధుసూధన్‌రెడ్డిని పరిగి నుంచి రంగారెడ్డికి (ఆర్వో), ఆర్. సతీష్‌కుమార్ కాప్రానుంచి దూద్‌బౌలికి బదిలీ అయ్యారు. కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ జె.సురేందర్‌ను పటాన్‌చెరుకు (ఆర్వో), ఉప్పల్ సబ్‌రిజిస్ట్రార్ ఆర్. సతీష్‌ను మేడ్చల్‌కు (ఎంపీఏ), బి.సురేష్‌ను కూకట్‌పల్లి నుంచి హైదరాబాద్‌కు (ఎంపీఏ), ఎం.రవికాంత్‌ను పటాన్‌చెరు (ఆర్వో) నుంచి కొడంగల్‌కు, బి.శ్రీనివాస్‌ను పటాన్‌చెరు నుంచి పరిగికి, ఘన్‌పూర్ సబ్‌రిజిస్ట్రార్ ఎమ్‌డీ. అమ్జద్‌అలీని జనగామ సబ్‌రిజిస్ట్రార్‌గా నియమించింది. గ్రేడ్-2కు చెందిన ఎం.బాలకిషన్‌ను రామగుండం నుంచి గండిపేటకు, ఎం.డి.ఆసీఫుద్దీన్‌ను మెట్‌పల్లి నుంచి శేరిలింగంపల్లికి, ఎం.సరితను మెదక్ నుంచి సరూర్‌నగర్‌కు, ఎం.భాస్కర్‌ను సత్తుపల్లి నుంచి మేడ్చల్‌కు, ఎ.గిరిధర్‌ను నర్సంపేట నుంచి కూకట్‌పల్లికి, వి.అశోక్‌ను మోత్కూర్ నుంచి కుత్బుల్లాపూర్‌కు, ఎం.డి. అఫ్జలుద్దీన్‌ను నాగర్‌కర్నూల్ నుంచి పటాన్‌చెరుకు బదిలీ చేసింది. పరి పాలనలో భాగంగానే సాధారణ బదిలీలు చేసినట్టు ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.

## మిగిలిన కాంట్రాక్టు అధ్యాపకులనూ క్రమబద్ధీకరించండి

- వేం నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీజీజేఎల్‌ఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో క్రమబద్ధీకరణ కాకుండా మిగిలిపోయిన కాంట్రాక్టు అధ్యాపకులనూ రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్‌ఏ-475) డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితోపాటు టీజీజేఎల్‌ఏ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. జీవో నెంబర్ 16 ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులను, అధ్యాపకులను రెగ్యులరైజ్ చేశారని తెలిపారు. కొంతమంది అధికారులు సమాచార లోపం, ఇతర కారణాల వల్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 452 మంది కాంట్రాక్టు అధ్యాపకులు, డిగ్రీ కళాశాలల్లో సుమారు 700 మంది కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ జరగలేదని వివరించారు. వారందరూ 20 ఏండ్లకుపైగా ప్రభుత్వ కళాశాలల్లో బోధన చేస్తున్నారని తెలిపారు. అధికారుల సమాచార సమన్వయ లోపం, ఎన్నికల కోడ్, ఇతర కారణాల వల్ల ఈ క్రమబద్ధీకరణ ఆగిపోయిందని పేర్కొన్నారు. వారితోపాటు పనిచేస్తున్న వాళ్లందరూ రెగ్యులరైజ్ అయ్యారని వివరించారు. క్రమబద్ధీకరణ కాని కాంట్రాక్టు అధ్యాపకులు, వారి కుటుంబాలు చాలా మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పరిశీలించి క్రమబద్ధీకరణ చేయాలని విజ్ఞప్తి చేశారు. వేంనరేందర్‌రెడ్డి సాను కూలంగా స్పందించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్య క్రమంలో టీజీజేఎల్‌ఏ మహిళా కార్యదర్శి రజియా సుల్తానా, మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు చిట్టి మల్ల భాస్కర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇది శిక్షా కాలం కాదు శిక్షణా కాలం

- మంచి లక్షణాలతో బయటకు వెళ్ళాలి
- జ్యువైనల్ హోమ్‌లో విద్యార్థులతో సీతక్క మాటాముచ్చట
- వారితో కలిసి భోజనం
- విలువిద్యను చూసి ఆశ్చర్యపోయిన మంత్రి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జ్యువైనల్ హోమ్ అంటేనే పరివర్తన కేంద్రమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) అన్నారు. తెలిసీతెలియని వయస్సులో చేసిన తప్పులతో వచ్చిన 72 మంది చిన్నారులు ఇక్కడ బాలనేరస్తులుగా ఉన్నారనీ, ఇది శిక్షా కాలంగా కాకుండా శిక్షణా కాలంగా భావించి జీవితంలో ఎదగడానికి తమను తాము తీర్చుదిద్దుకోవాలని పిల్లలకు సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని స్టేట్ జ్యువైనల్ హోమ్‌ను మంత్రి సీతక్క సందర్శించారు. పిల్లలు ప్రదర్శించిన విలువిద్యను చూసి మంత్రముగ్ధులయ్యారు. వారితో కలిసిపోయి తానూ బాణాలు సంధించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి భోజనం చేశారు. నూతన వస్త్రాలను అందజేశారు. హోమ్‌లోని బాలనేరస్తులు తాము తయారు చేసిన బెడ్‌షీట్లు, కార్పెట్లు, ఇతర వస్తువులను సీతక్కకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, డైరెక్టర్ కాంతి వెస్లీ, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండారు శోభారాణి, తదితరులు పాల్గొన్నారు. పిల్లలనుద్దేశించి సీతక్క మాట్లాడుతూ..ఇక్కడ నుంచి మంచి లక్షణాలు అలవర్చుకుని బయటకు వెళ్లాలని సూచించారు. అందరూ త్వరగా అమ్మానాన్నల చెంతకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ హోమ్‌లో మానసికంగా బలోపేతమవుతూ మంచి పౌరులుగా ఎదిగి పేరుతెచ్చుకోవాలని దీవించారు. పిల్లలు తమ సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టాలని సూచించారు. మానవతా దృక్పథంతో హోమ్ సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. సొంతపిల్లల్లాగా భావించి వారి ఎదుగుదలకు సహకరించాలని కోరారు. త్వరలో ఇక్కడ గ్రంథాలయం, యోగ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. హోమ్‌లో పిల్లలకు కావాల్సిన విద్యను అందిస్తున్నామనీ, వృత్తిపరమైన కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నామని చెప్పారు. విలువిద్యలో నేషనల్ గేమ్స్ వరకు విద్యార్థులు వెళ్లడం అభినందించాల్సిన విషయమన్నారు. బాలనేరస్తుల్లో సత్ప్రవర్తన తీసుకొచ్చి త్వరలోనే ఇంటికి పంపిస్తామన్నారు.

## నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు గడువు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో నర్సింగ్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 19న సాయంత్రం 5 గంటల వరకు పొడిగించారు. ఈ మేరకు మంగళవారం వైద్యారోగ్య సేవల నియామక మండలి సభ్య కార్యదర్శి ఎస్.గోపీకాంత్ రెడ్డి నోటిఫికేషన్ జారీ చేశారు. అదే విధంగా దరఖాస్తుల్లో సమాచారాన్ని ఎడిట్ చేసుకునేందుకు అక్టోబర్ 21న ఉదయం 10.30 గంటల నుంచి 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించారు.

## నల్లగొండ బైపాస్ రోడ్డుకు రూ.516 కోట్లు మంజూరు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

జాతీయ రహదారి నెంబరు 565లో నల్లగొండ పట్టణం గుండా సాగే నకిరేకల్-నాగార్జునసాగర్ మార్గంలో ట్రాఫిక్‌రద్దీని తగ్గించేందుకు రూ.516 కోట్లతో 14 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల బైపాస్‌రోడ్డును నిర్మించనున్నారు. ఈమేరకు నిధులు మంజూరు చేస్తున్నట్టు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రాష్ట్రాల అనుసంధానానికి 565 జాతీయ రహదారి అత్యంత ప్రధానమైంది. తెలంగాణలో నకిరేకల్ కూడలి నుంచి మొదలయ్యే ఈ జాతీయ రహదారి నల్లగొండ, ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్ల, ఎర్రగొండపాలెం, కనిగిరి మీదుగా సాగుతుంది. ప్రస్తుతం నల్లగొండ నుంచి సాగే సెక్షన్‌లో భారీగా వాహనాల రద్దీ ఉంటున్నది. తాజాగా మంజూరు చేసిన బైపాస్ రోడ్డు నిర్మాణం మూలంగా నల్లగొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంతోపాటు నకిరేకల్-నాగార్జునసాగర్ మధ్య అనుసంధానం మెరుగవడంతోపాటు సురక్షితమైన ప్రయాణానికి దోహదం చేస్తుంది.

కేంద్రం నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తంచేశారు.



హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. నవతెలంగాణ - హస్తినాపురం


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



## డబీర్‌పుర సీఐగా నాను నాయక్ బాధ్యతల స్వీకరణ



**నవతెలంగాణ - చంపాపేట్**

డబీర్‌పుర నూతన సీఐగా నియమితులైన ధరావత్ నాను నాయక్ బాధ్యతలు స్వీకరించారు. 2007 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో మలక్‌పేట్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా, స్పెషల్ బ్రాంచ్‌లో పని చేశారు. స్పెషల్ బ్రాంచ్ నుంచి డబీర్‌పుర పోలీస్ స్టేషన్ సీఐగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్థానిక ఎస్సైలు, ఎస్‌ఐ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# యువత వజ్రం లాంటి వారు

**నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్**



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

యువత వజ్రం లాంటి వారని నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్‌లో నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువత - సవాళ్ళు అనే అంశంపై ఉచిత సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ యువ శక్తిని సాన పెడితే ఉన్నతంగా ఎదగుతారని చెప్పారు.యువత దేశానికి మౌలిక స్థంభం వంటి వారన్నారు. వారు సమాజానికి మార్పును తీసుకురావడంలో, భవిష్యత్ పటిష్టతను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. అయితే, ఈ మార్పును సాధించడంలో యువత అనేక సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సవాళ్లు వారి వ్యక్తిగత అభివృద్ధి, కుటుంబ, సమాజ అవసరాలకు సంబంధించినవిగా ఉంటాయన్నారు. ఆర్థిక పరిస్థితులు, మార్కెట్ అస్థిరతలు కూడా యువతకు ఇబ్బందికరంగా మారుతున్నాయన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ యువతను మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తయారు చేయడంలో కొంత వెనుకబడి ఉందన్నారు. సాంకేతికతలోని మార్పులు, వృత్తిపరమైన నైపుణ్యాల్లో ఆధునికత తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. జీవన ప్రయాణంలో కష్టాలు, విఫలాలు ఎదురవుతాయి, కానీ వాటిని అధిగమించే ధైర్యం యువతలో ఉండాలన్నారు. తీవ్రమైన పోటీ, భవిష్యత్తు భయాలు, నిరాశ వంటి అంశాలు యువత మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యల వల్ల వారికి మానసిక అండ చాలా అవసరమని తెలిపారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు సాగర్ల రఘు మాట్లాడుతూ సమాజంలో సాంప్రదాయాలు ఆధునికత మధ్య పోరాటం, కుటుంబం, సంస్కృతి, వ్యవహారాల్లో సమతౌల్యం కుదుర్చుకోవడం యువతకు కష్టం అవుతోందన్నారు. ఆహారపు అలవాట్లు, ఫిట్‌నెస్ మీద శ్రద్ధ తీసుకోవాలన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో వచ్చే మార్పులను అర్థం చేసుకోవాలన్నారు. విలువలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.టెక్నాలజీ సద్వినియోగం పట్ల చైతన్యం రావాలన్నారు. యువతకు సరైన మార్గదర్శనం, సౌకర్యాల పట్ల మద్దతు ఇవ్వడం ద్వారా వారు తమ సవాళ్లను జయించి, దేశాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించ గలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణవేణీ, పి.స్వరూపారాణి, కె.శోభారాణి యువత పాల్గొన్నారు.

# 'ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి'



**నవతెలంగాణ -నాగోల్**

ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టి భూగర్భ జలాలను కాపాడుకోవడం ప్రతి ఇంటి యజమాని బాధ్యత అని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. సీవరేజ్ పైపులైన్ వ్యర్థాల తొలగింపు మరియు ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణంలో భాగంగా సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా 90 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మంగళవారం నాగోల్ డివిజన్‌లోని పలు కాలనీలలో హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై సేవరేజ్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి యజమాని ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టినట్లయితే వర్షం నీరు వృధాగా పోకుండా ఇంకుడు గుంతలలో ఇంకి భూగర్భ జలాలు మెరుగుపడతాయని అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలు లేకపోవడం వల్ల తమ ఇండ్ల నుండి వచ్చే వర్షపు నీరు నేరుగా డ్రైనేజీలలో కలవడంతో డ్రైనేజీలు పూర్తిగా చెత్తతో నిండిపోయి డ్రైనేజీ మ్యాన్ హోల్స్ లో మురుగునీరు రోడ్లపై పొంగి పొర్లుతున్నాయని, దీంతో అనేక సమస్యలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వామి, సీజీఎం నాగేశ్వర్ ,జీఎం శ్రీనివాస్ రెడ్డి , డీజీఎం మాధవి, మేనేజర్ అర్చన సేవరైజ్ సూపర్వైజర్ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మొగిలయ్య ఇంటి స్థలం విషయంలో

# స్పందించిన రెవెన్యూ అధికారులు



**నవతెలంగాణ-హయత్‌నగర్**

పద్మశ్రీ కిన్నెర మొగిలయ్య ఇంటి స్థలం విషయంలో రెవెన్యూ అధికారులు స్పందించారు. పద్మశ్రీ కిన్నెర మొగిలయ్యకు హయత్ నగర్‌లో ఉన్న బాగ్ హయత్‌నగర్‌లో 600 చదరపు గజాల స్థలాన్ని తెలంగాణ ప్రభుత్వం కేటాయించింది. రెవెన్యూ అధికారులు, పోలీసుల సమక్షంలో ఆ స్థలానికి ఫెన్సింగ్ వేయగా...కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆ ప్రహరిని కూల్చివేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ సమక్షంలో తహసీల్దార్ జానకి ఆ స్థలానికి ప్రహరీ నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహా యాదవ్ ఉన్నారు.

# పాఠశాల ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ - మలక్‌పేట్**

చంచల్‌గూడలోని చౌని డివిజన్‌లో జూనియర్, డిగ్రి కళాశాలలో ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే అబ్దుల్ బలాల, కలెక్టర్ అనుదిప్ దురిసెట్టి, ఉన్నత అధికారులు కలసి కళాశాల ఆవరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో పేద విద్యార్థులకు విద్యనందించాలనే లక్ష్యంతో పాఠశాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఈఈ, డీఈ, ప్రిన్సిపాల్, అధ్యాపకుల బృందం, జీహెచ్ఎంసీ, ఎంహెచ్‌ఓ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదు

- గతంలో అతనిపై పలు కేసులు
- రియల్ వ్యాపారస్తుల ఆందోళన

**నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్**

బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై కేసు నమోదైన ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామానికి చెందిన మారగోని శ్రీరాములు, కృష్ణ జిల్లా విజయవాడకు చెందిన నరసయ్యల మధ్య ఓ ప్లాట్‌కు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై వివాదం జరిగింది. ఇరువురి ఫిర్యాదు మేరకు కౌంటర్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మారగోని శ్రీరాములుపై గతంలో కూడా పలు భూ వివాద కేసులు ఉన్నాయి.

**ప్లాట్స్ తక్కువ ధరకు ఇవ్వాలని బెదిరిస్తున్నారు : నర్సయ్య బాధితుడు (విజయవాడ)**

అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ రెవిన్యూ పరిధిలోని తమకు సంబంధించిన ప్లాట్స్ తక్కువ ధరకు ఇవ్వాలని ఇదే గ్రామానికి చెందిన మారగోని శ్రీరాములు గత కొంతకాలంగా బెదిరిస్తూ తన అనుచరులతో భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నేను లోకల్ నువ్వు ఆంధ్రోనివి ఇక్కడ నువ్వు ప్లాట్స్ ఎలా అమ్ముతావో చూస్తామని బెదిస్తున్నారు. గతంలో తన వద్ద 400 గజాల ప్లాట్‌ను మధ్యవర్తిగా ఓ వ్యక్తికి ఇప్పించారని, అందుకు సంబంధించి ఇవ్వాల్సిన మూడు లక్షల రూపాయలు పెండింగ్ ఉండగా.. 35 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అందుకు మీ దగ్గర ఏమైన ఆధారాలు ఉంటే తీసుకురామంటే దాడులకు దిగుతున్నారన్నారు. ఇక చేసేది ఏమి లేక పోలీసులకు ఫిర్యాదు చేశాను ఆంధ్రా వాడంటూ బేదిరించడం ఎంత వరకు న్యాయమన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి





- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త

**నవతెలంగాణ-నాగోల్**

ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి సమాజానికి, తల్లీదండ్రులకు, పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షుడు ఉప్పల ఫౌండేషన్ చైర్మెన్ ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. అండర్ 14 ప్రో కబడ్డీ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నాగోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనిఫాం మరియు షూలను మంగళవారం ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏసీపీ నరేష్ రెడ్డితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జాతీయ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయం అని కొనియాడారు. అనంతరం ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో రాణించాలని, చిన్నప్పటి నుండి క్రీడల మీద ఆసక్తి కలిగి ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కోచ్ శంకర్, మమత, వెంకటేష్, రవి కుమార్ జయప్రద, మాధవి, విమల తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



**నవతెలంగాణ- చంపాపేట్**

వీఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం వ్యవస్థాపక అధ్యక్షులు గుంజి. సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సంతోష్ కుమార్ మాట్లాడుతూ..వీఆర్పీఎస్‌ను స్థాపించి నేటికీ మూడు సంవత్సరాలు అవుతుందని, ఈ మూడు సంవత్సరాల కాలంలో వీఆర్పీఎస్ ఎన్నో విజయాలను సాధించిందని తెలిపారు. వడ్డెర జాతి అభివృద్ధికి వీఆర్పీఎస్ చేస్తున్న కృషిని చూసి వడ్డెర యువత వీఆర్పీఎస్‌లో చేరేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి శివకృష్ణ, రాష్ట్ర ముఖ్య నాయకులు బత్తుల ఉపేంద్ర, గంగాధర్, భాను ప్రసాద్, శంకర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ కమిటీలు

# త్వరగా పూర్తి చేయాలి : కేఎల్ఆర్



**నవతెలంగాణ-బడంగ్‌పేట్**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసే ందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తు న్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీలో ముగ్గురు సభ్యులు ఎస్సీ, ఎస్టీ, బీసీల నుండి ఇద్దరు డ్వాక్రా సంఘాల మహిళలతో ఇంది రమ్మ కమిటీలను ఎంపీడీఓలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని అన్ని ఇందిరమ్మ కమిటీల పేర్లను సాయంత్రం 5 గంటలలోపు తుక్కుగూడ కేఎల్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో అందించాలని కోరారు.



**నవతెలంగాణ- బడంగ్‌పేట్**

మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం అని మహే శ్వరం నియోజకవర్గం కాంగ్రె స్ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మా రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా బీసీ, ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ విద్యా ర్థులకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిని నింపారు. అనం తరం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**నవతెలంగాణ-హయత్ నగర్**

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం హయత్‌నగర్‌లో ఉన్న మహీంద్ర రాగ్ వీల్స్ ఎదురుగా ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడని 100కు ఫిర్యాదు వచ్చింది. వెంటనే ఘటనాస్థలానికి వెళ్లి చూడగా సుమారు 50సంవత్సరాల వయస్సు, బ్లూ కలర్ టీ షర్ట్, నలుపు కలర్ ప్యాంట్ ధరించి, ఎడమ వైపు చెయ్యి లేదని, ఎత్తు 5ఫీట్లు ఉంటాడని వివరించారు. తర్వాత మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వ్యక్తిని ఢీ కొన్న లారీ



**నవతెలంగాణ-హయత్‌నగర్**

నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని లారీ ఢీ కొట్టింది. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద అంబర్ పేటకు చెందిన ఇమ్మడి సత్యనారాయణ(50)... మంగళవారం తన పని నిమిత్తం పెద్ద అంబర్ పేటలోని తన నివాసం నుండి నడుచుకుంటూ జాతీయ రహదారి దాటుతుండగా అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో సత్యనారాయణ వెనుక టైర్ కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూగర్భ డ్రయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయండి



**నవతెలంగాణ-వనస్థలిపురం**

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శివారు కాలనీలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కాలనీల వాసులు కోరుతున్నారు. ఈ విషయంపై కాలనీల వాసులు మంగళవారం కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని కలిశారు. వారి ఆధ్వర్యంలో కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి జలమండలి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శివారు కాలనీలలో అతి త్వరలోనే భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించక పోతే కాలనీ సభ్యులందరితో కలిసి నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. తర్వాత వినతి పత్రం అందజేశారు. శివారు ప్రాంతమైన బీఎన్‌రెడ్డి డివిజన్ దినదిన అభివృద్ధి చెందుతూ అనేక కొత్తగా గృహ సముదాయాలు ఏర్పడుతున్నాయన్నారు. మురుగునీరు రోడ్ల మీద పారుతూ దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైపాడ్ వ్యాధులతో చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్, కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు నందకిషోర్, చిత్రంజన్, శ్రీశైలం, సత్యనారాయణ, యాదిరెడ్డి, రమేష్ కుమార్, రాజు గౌడ్, పాండు రంగారెడ్డి, యాదయ్య, శశికాంత్, మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి, రవికుమార్, సుదర్శన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, నారాయణ, దేవేందర్, శర్మ, వెంకటేష్, కాలనీల సంక్షేమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఎల్బీనగర్ రోడ్డు విస్తరణ పనుల్లో

# యూ టర్న్‌తో సమస్యలు

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**నవతెలంగాణ-హయత్‌నగర్**

జాతీయ రహదారి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఎల్బీనగర్ నుంచి మల్కాపూర్ వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల హయత్ నగర్‌లో యూ టర్న్ సమస్య ప్రధానంగా మారిందని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ట్రాఫిక్, జాతీయ రహదారుల రోడ్ విస్తరణ అధికారులతో కలిసి హయత్ నగర్ పుల్లారెడ్డి స్వీట్ హౌస్ వద్ద ఎల్బీనగర్ నుండి మల్కాపూర్ నిర్మిస్తున్న జాతీయ రోడ్డు విస్తరణ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రోడ్డు విస్తరణ పనుల వల్ల హయత్ నగర్‌లో యూ టర్న్ సమస్య ప్రధానంగా ఏర్పడుతుందని, హయత్ నగర్ నుండి వనస్థలిపురం వరకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఒక యూ టర్న్ ఉంటే దాదాపు 3km తర్వాత ఆటో నగర్ వద్ద ఒక యూ టర్న్ ఉందని, రోడ్డుకు ఇరువైపులా వందలాది కాలనీలు ఉండడంతో కాలనీ వాసులు చిన్న పని కోసం రోడ్ ఎక్కిన దాదాపు 3km మేర ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. అంతేకాకుండా రోడ్ నిర్మాణ పనుల విషయానికి వస్తే పనులు ప్రారంభించి సంవత్సరాలు గడుస్తున్నా కానీ హయత్ నగర్ ఆర్టీసీ కాలనీ, అదేవిధంగా పలుచోట్ల రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాకుండానే మధ్యలోనే నిలిపి వేయడం జరిగిందని అధికారులకు వివరించారు. అనంతరం ఈ సమస్యల పైన తగు చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ డీసీపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా భాగ్యలత వద్ద ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ను కూడా ఏర్పాటు చేయాలని వినతి లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ రెడ్డి, జాతీయ రోడ్డు విస్తరణ అధికారులు, బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వినర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు గంగాని శ్రీను, పలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ధూమపానం, స్టెరాయిడ్స్‌తో ఎముకలకు హానికరం



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

పేలవమైన భంగిమలో ఎక్కువసేపు కూర్చోవడం, ధూమపానం, స్టెరాయిడ్స్ తీసుకోవడం, శుద్ధి చేసిన ఉత్పత్తులను కలిగి ఉన్న ఆహారాలు ఎముకలకు హానికరం అని మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరో అండ్ స్పైన్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాదీ అక్టోబర్ 16వ తేదీన వెన్నెముక ఆరోగ్యం ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి, వెన్నెముక ఆరోగ్యం తీవ్రతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ "దీర్ఘకాలిక వెన్నునొప్పి కోసం సరైన భంగిమ, వివిధ స్థాయిలలో గాయాల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం. ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్ల మంది వెన్నునొప్పి, వెన్నెముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని ఒక అంచనా. సరైన భంగిమ, క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన ఆహారం, నిద్రను ఉపయోగించడం ద్వారా ఆరోగ్యకరమైన వెన్నెముకను నిర్ధారించుకోవచ్చు" అని తెలిపారు. కణితులు, ఇన్ఫెక్షన్లు వెన్నెముకను కూడా ప్రభావితం చేస్తాయని తెలిపారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా, మొబైల్‌గా ఉండటం ద్వారా, వెన్నెముక వ్యాధులను నివారించవచ్చు అని అభిప్రాయపడ్డారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

## ఎంబీబీఎస్ విద్యార్థి చదువుకు ఉప్పల్ ఎమ్మెల్యే చేయూత



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ డివిజన్ ఎండోమెంట్ కాలనీకి చెందిన ప్రసన్న కుమార్, రేఖ దంపతుల కుమార్తె యోగిత ఆర్వీఎం ములుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఆ విద్యార్థికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్‌కు అయ్యే ఫీజు రూ. 60,000 చెక్కు రూపంలో వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు, పసుల ప్రభాకర్ రెడ్డి , సర్వబాబు యాదవ్, పవన్ శంకర్, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, చాంద్ పాషా, జహంగీర్, మహేందర్, సాగర్, మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

- కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అమ్మ వారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సికింద్రాబాద్ కుమ్మరి గోడలోని ముత్యాలమ్మ దేవాలయాన్ని మంగళవారం స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కాణం రాజలక్ష్మిలు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దుండగులు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటన చాలా బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, జ్యోతి, సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికతో డివిజన్ అభివృద్ధి : బన్నాల గీత



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌ను అన్ని రంగాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీలో రూ.23 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శ్రీనగర్ కాలనీ బీరప్ప గడ్డతో పోల్చుకుంటే 10 నుంచి 15 ఫీట్లు డౌన్ స్ట్రీమ్‌లో ఉండడం వలన వర్షం నీరు ఎక్కువగా నిలిచే సమస్య నుండి సీసీ రోడ్డుతో పాటు స్ట్రాం మోటార్ డ్రెన్ నిర్మించుటకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. త్వరలో ఓపెన్ డ్రెన్ పూర్తి చేసి శ్రీనగర్ కాలనీలో నీళ్లు నిలవకుండా కావేరి నగర్ కల్వకు వెళ్లే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ హరిలాల్, ఏఈ రాజ్ కుమార్ వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ఏదుల్లా కొండల్‌రెడ్డి, కోకొండ జగన్, అధ్యక్షులు కొండయ్య, గొరిగి మల్లేష్, సాయి, ఐలయ్య, సుదర్శన్ రెడ్డి, సాజిద్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ విద్యార్థి చదువుకు బాసటగా బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ సూర్య నగర్ కాలనీకి చెందిన బొజ్జ సురేష్ కూతురు బొజ్జ తులసి భవాని ఉస్మానియా ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి సొంత నిధులతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్‌కు అయ్యే ఫీజు రూ.29,000 చెక్కు వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేంద ర్‌రెడ్డి, నాయకులు వాసు, కుంటి కృష్ణ, అల్లాడి కృష్ణ యాదవ్, వీర స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్ ప్రదర్శన



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞానోత్సవాల్లో భాగంగా ఈసీఐఎల్ ఏరియాలో ఎస్ ఆర్‌డీజీ స్కూల్ విద్యార్థులకు స్కూల్ ఆవరణలో విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి. రమేష్ వైజ్ఞానిక విషయాలను బోధించారు. అనంతరం డాక్టర్ ఏఎస్‌రావు బయోపిక్ సినిమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపన్యాసకులు విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి. రమేష్ మాట్లాడుతూ..డాక్టర్ ఏఎస్‌రావు చదువు కోసం తినటానికి తిండికి కష్టమైనా, పట్టుదలతో చదివి దేశానికి వన్నె తెచ్చారని అన్నారు. ఆయన పడిన కష్టాలు బాధలు నేడు విద్యార్థులకు తెలియవని తెలిపారు. డాక్టర్ ఏఎస్ రావు స్ఫూర్తిని తీసుకొని శాస్త్రవేత్తల స్వభావాలను అర్థం చేసుకోవాలని, ప్రశ్నించే గుణంతో ముందుకు సాగాలని చెప్పారు. న్యూటన్, ఐన్‌స్టిన్, హ్యాకిన్స్ లాంటి శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకోవాల న్నారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండి శాస్త్రీయ విజ్ఞానంతో నడవాలని చెప్పారు. అనంతరం డాక్టర్ ఏఎస్ రావుపై డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక నిర్మించిన మహా మనిషి డాక్టర్ ఏఎస్ రావు చిత్రాన్ని ప్రదర్శించామని తెలిపారు. ప్రదర్శన అనంతరం విద్యార్థులు ఎంతో ప్రేరణ పొందామని, డాక్టర్ ఏఎస్ రావును సరిగ్గా అర్థం చేసుకున్నామన్నారు. భవిష్యత్తులో శాస్త్రీయ దృక్పథంతో నడుచుకుంటామని చెప్పారు. డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పి.బి చారి మాట్లాడుతూ.. డాక్టర్ ఏఎస్‌రావు బాల్యం నుం డి పేదరికం అనుభవించి, ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని ఉన్నత చదువులు చదివార ని తెలిపారు. విదేశాల్లో చదివినప్పటికీ భారతదేశంలోనే తన చదువుకు పరమార్థం ఉందని భావించి, భారతదేశ స్వావలంబన కొరకు పనిచేశారని చెప్పారు. ఎస్ఆర్‌డీజీ స్కూల్ ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఇటు వంటి అవకాశం కలిగించిన స్ఫూర్తి గ్రూపునకు, విజ్ఞాన దర్శిని రమేష్‌కు ధన్య వాదాలు తెలిపారు. అధ్యక్షులు యాదగిరిరావు మాట్లాడుతూ అక్టోబర్ 31లోపు విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు జరుగుతాయని, అందులో పాల్గొనాల్సి ందిగా విజ్ఞప్తి చేశారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతల వినోద్ యాదవ్ అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జమ్మిగడ్డలోని నవీన్ కుమార్ వ్యాగమోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి నిమజ్జన కార్యక్రమానికి ముఖ్యతిథులుగా మౌలాలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ పోతుల ఉమామహేశ్వరి, కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్తార్ శోఖత్, నరసింహ, మల్లేష్, జగదీష్, నర్సింగ్, భాను హరీష్, నాని, పాల్గొన్నారు.

# గ్రూప్-1 సజావుగా జరిగేలా చూడాలి

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 సర్వీసెస్ మెయిన్స్ రాత పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేసి, పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు (లోకల్ బాడీస్) రాధికా గుప్తా సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో టీజీపీఎస్సీ గ్రూప్-1 రాత పరీక్షపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్ మాట్లాడారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు వారికి కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ప్రతి అంశమూ నియమ నిబంధనల ప్రకారం చేయాలనీ, ఎవ్వరికి కేటాయించిన విధులను వారు మాత్రమే నిర్వహించాలని సూచించారు. చీఫ్ సూపరింటెడెంట్లు పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన మౌళిక వసతులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

అందరితో సమన్వయం చేసుకుంటూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. భద్రత పోలీసుశాఖ వారితో, నిరంతరాయ విద్యుత్, తాగునీరు సంబంధిత శాఖల అధికారులతో కో-ఆర్డినేట్ చేసుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు ఒకరోజు ముందుగానే సంబంధిత అధికారులకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను పరిశీలించుకోవాలన్నారు. పరీక్షా సెంటర్లలో రూట్ మ్యాప్‌లు, సైన్ బోర్డ్స్, సీటింగ్ అరేంజ్‌మెంట్ వంటి వాటిని సరిగా ఉన్నాయా..? అని పరిశీలించాలని తెలిపారు. ఈ పరీక్షలకు విధులు నిర్వహిస్తున్న అధికారులందరి మొబైల్ ఫోన్లను పరీక్షా కేంద్రాలోంలనికి అనుమతించబోమని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు వారి నిర్ణీత సమయంలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అధికారులకు అందించే డైరీ ప్రకారం టైమ్ టు టైమ్ సరైన విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# కొత్త ఓటర్ల నమోదుకు చొరవ చూపాలి

- జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో వార్డు మెంబర్ల సహకారంతో 18 ఏండ్లు నిండిన యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డు నమోదు చేసుకునేలా పార్టీల ప్రతినిధులు చొరవ తీసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో డీఆర్‌వో హరిప్రియతో కలిసి ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 ఏండ్లు నిండిన యువత శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, ఓటరు నమోదు శాతం పెరగడం లేదన్నారు. ఇందుకు గాను వార్డు మెంబర్ల భాగస్వామ్యంతో యువత కొత్తగా ఓటరు గుర్తింపు కార్డులు నమోదు చేసుకునేలా చూడాలని ఆయా పార్టీ ప్రతినిధులను కోరారు. జిల్లాలో ఓటరు నమోదు శాతాన్ని పెంచాలన్నారు. భారత ప్రభుత్వ ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లాలో ఓటర్లకు అనుకూలంగా ఉండేలా, 1500 మందికి ఒక పోలింగ్ బూత్ ప్రకారం జిల్లాలో అదనంగా 38 పోలింగ్ బూతులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో అదనంగా నియోజకవర్గాల వారీగా మేడ్చల్‌లో 21, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్‌లో 10 పోలింగ్ బూతులను ఏర్పాటు చేయడంతో, ప్రస్తుతం జిల్లాలో 2,435 పోలింగ్ బూతులు ఉన్నాయన్నారు. ఓటర్లకు సమీపంగా, సౌకర్యవంతంగా ఉండేలా పరిశీలించి ఈ బూతులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అదనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూతుల నెంబర్ల సవరింపులో కొన్ని బూతుల నెంబర్లు మారుతాయనీ, బూత్ పోలింగ్ అధికారులు ఈ మార్పుపై ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, ఆయా పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి..
# ప్రొఫెసర్ సాయిబాబా



- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

సాయిబాబా నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి, నిరంకుశ ఎన్‌డీఏ ప్రభుత్వానికి గుణపా ఠం చెప్పడానికి వామపక్షాలు ఒక వేదిక మీదకు రావాల ని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన సాయిబాబా కుటుంబ సభ్యులను మౌలాలి జవహర్ నగర్‌లోని శ్రీనివాస్ హైట్స్‌లోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 90 శాతం వికలాం గుడు అయినా కష్టపడి చదివి ఢిల్లీ యూనివర్శిటీలో ప్రొఫెసంగ్‌గా ఎదగడమంటే ఆయన పట్టుదలకు నిదర్శనమన్నారు. మార్క్సిజం సిద్ధాంతాన్ని అమలు చేయుటకు జీవితం మొత్తం పోరాటం చేశారని, వామపక్ష భావజాలాన్ని విస్తరింపచేసేందుకు పాటుపడ్డా రని అన్నారు. మతోన్మాద, నియంతృత్వ, ఫాసిస్టు, నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సాయిబాబా, వరవరరావు లాంటి వారందరిపైన కుట్ర కేసులు, రాజద్రోహం కేసులు పెట్టి కొన్ని సంవత్సరాల పాటు జైల్లో బంధించారని, సాయిబాబాను నిర్దోషిగా సుప్రీంకోర్టు ప్రకటించడమంటే నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు. నరేంద్రమోడీ తలదించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టేందుకు, పౌరహక్కులను కాపాడేందుకు సాయిబాబా జీవితమంతా పోరాడారని అన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్నదని, మన దేశంలో కూడా కమ్యూనిస్టులు విడిపోయి ఉన్నా గమ్యం ఒక్కటే అని తెలిపారు. సాయిబాబా ఆశయాలు కొనసాగించేందుకు వామపక్ష భావం జాలం కలిగినవారందరూ ఒకే వేదిక మీదకు వచ్చి బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మారుపాక అనిల్‌కుమార్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యప్రసాద్, శ్రీమాన్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్. శంకర్ రావు, రొయ్యల కృష్ణమూర్తి, మల్కాజిగిరి మండల కార్యదర్శి యాదయ్య, నర్సింహా రావు, అజీజ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

**సాయిబాబా కుటుంబ సభ్యులకు మైనంపల్లి పరామర్శ**



ఇటీవల నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మర ణించిన ప్రొఫెసర్ సాయిబాబా నివాసానికి మంగళ వారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, నాయ కులు జీఎన్‌వీ సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, బికే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, సత్యానారాయణ, ఫారుక్, వెంకటేశ్వరరావు, చుంకు శ్రీనివాస్, సందీప్ గౌడ్, రఘు యాదవ్, షకీల్, మల్లేష్, పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రేణుక ఎల్లమ్మ కల్యాణం



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్ పేట మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మేడ్చల్ ఎమ్మెల్యే చామకురా మల్లారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్ తదితరులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కల్యాణాన్ని వీక్షించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ అనీతలాలి, శామీర్‌పేట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి, అధ్యక్షులు బి. నర్సింహా రెడ్డి (బి ఎన్ ఆర్), బీజేపీ నాయకులు సుదర్శన్, వంగ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మ్యాగని నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీ వడ్డెర సంఘం అధ్యక్షులు మ్యాగని నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఘట్కేసర్ జరిగిన వేడుకల్లో ఎమ్మార్పీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మల్లేష్, ఘట్కేసర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మేకల దాసు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సంఘం నాయ కులు, కులస్తులు, యువకులు, అభిమానులు పాల్గొని నర్సింగ్ రావును శాలువా, పూలమాలలతో సన్మానించి కేక్కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నవీన్, రవి, నర్సింహ, ఎల్లేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## దేవాలయాలను రక్షించడంలో ప్రభుత్వం విఫలం



- కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గత కొద్ది కాలంగా జంట నగరాలలో దుర్గామాత విగ్రహాలపై ముష్కరులు చేస్తున్న దాడులకు నిరసనగా మంగళవారం మౌలాలి డివిజన్ లోని ఓల్డ్ సఫిల్ గూడ నుండి సంతోషిమాత చౌరస్తా వరకు స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షు లు సాయిబాబుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలను రక్షించలేని ఈ ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫల మైందని, దీనికి నైతిక బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పోలీసు శాఖదే అని విమర్శించారు. అనంతరం కిరణ్ మాట్లాడుతూ అమ్మవారి విగ్రహాల మీద దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి, శిక్ష విధించాలని, అలా జరగని ఎడల రాబోయే రోజుల్లో హిందూవులందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి పెద్ద తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్, మల్కాజిగిరి బీజేపీ సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మల్కాజిగిరి అసెంబ్లీ ఓబీసీ కన్వీనర్ కిరణ్, మౌలాలి డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, శ్రీనివాస్, డివిజన్ సెక్రటరీలు శివ గౌడ్, వెంకటేష్ నేత, ఓబీసీ నాయకులు మహేష్, మహిళా అధ్యక్షురాలు రాధాబాయి, అరుణ, డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు మురళి, కిరణ్ యాదవ్, భరత్, భూషణ్ యాదవ్, జగదీష్ యాదవ్, జహంగీర్, రమణ, రాము, ఎంజె కాలనీ స్థానికులు, సీనియర్ నాయకులు ప్రసాద్ చౌదరి, శాంతరావు, మహేష్, పవన్ గౌడ్, సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీలతో అణగారిన వర్గాలకు న్యాయం



- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-శామీర్‌పేట

పేద, అణగారిన వర్గాలకు న్యాయం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు సేవలందిస్తాయని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ఏర్పాటులో భాగంగా మేడ్చల్ నియోజకవర్గం తూంకుంట మున్సిపల్ కేంద్రంలోని వెంకట్ రెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న 'ఇందిరమ్మ ఇండ్ల స్కీం' ను అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసం ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కమిటీలో ఐదుగురు సభ్యులు ఒక ప్రజా ప్రతినిధి ఉంటారని ప్రజా ప్రతినిధి లేనిచోట స్పెషల్ ఆఫీసర్ ఉంటారని అన్నారు. కమిటీలో ఇద్దరు డ్వాక్రా సభ్యులు, ఎస్సీ, టీసీ, ఓసీల నుంచి ఒక్కొక్క సభ్యుడు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సింహులు యాదవ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వై శంకర్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులుగా పుట్నాల కృష్ణ



నవతెలంగాణ-ఆల్వాల్

పుట్నాల కృష్ణను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షులుగా నియమించిన తెలంగాణ ఫోరం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైన పుట్నాల కృష్ణను చైర్మెన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉద్యమకారులు రుక్మిణి ఎంక్లేవ్‌లో గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం తెలంగాణ సెక్రటరీ సురేందర్ రెడ్డి, స్థానిక ఉద్యమకారులు ఉదయ్, శోభన్ బాబు, వెంకటేష్ యాదవ్, ముత్యాలు, ఆనంద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
బుధవారం | అక్టోబర్ 16, 2024 | www.navatelangana.com

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ**

పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కలిసి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలోని పార్క్ లు , గ్రేవ్ యార్డులు, కమ్యూనిటీ హాల్స్, పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అవసరమైతే నిధులు కూడా విడుదల చేయాలన్నారు. అందుకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పదించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. గోవర్ధన్ , చెన్నా రెడ్డి లు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి



**నవతెలంగాణ - కుత్బుల్లాపూర్**

భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని జరుగుతున్న నిత్య పూలమాల కార్యక్రమం 61వ రోజుకు చేరుకుంది.. మంగళవారం దళిత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ముఖ్య సలహాదారులు మాచనపల్లి బుచ్చన్న చేతులమీదుగా అంబేద్కర్ , బాబూ బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొత్తం అందరికీ కూడా సర్వహక్కులను , విధులను ఆదేశిక సూత్రాలను, ఆర్టికల్స్ అన్నిటిని కూడా పొందుపరిచి రాజ్యాంగాన్ని ప్రజలకు అందించినటువంటి మహానాయకుడు అంబేద్కర్ అని ఆయన జీవిత చరిత్ర, భారత రాజ్యాంగాన్ని ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్యాంశంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలోని బాల ,బాలికలు అందరికీ భారత రాజ్యాంగం విలువలు విశిష్టత తెలియజేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాజ్యాంగబద్ధంగా పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకుడు మంచింటి అంజన్న పాల్గొన్నారు.

# 46 కేంద్రాల్లో గ్రూప్-1 పరీక్షలు

- హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో ఏర్పాటు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు (కన్వెన్షనల్/డిస్క్రిప్టివ్ టైప్), హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల్లో ఈ నెల 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు.హాల్ టిక్కెట్లు ఈ నెల 14వ తేదీ నుంచి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులను మధ్యాహ్నం 12:30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారనీ, పరీక్షా కేంద్రాల గేట్లు మధ్యాహ్నం 1:30 గంటలకు మూసేస్తారనీ, మధ్యాహ్నం 1.30 తర్వాత అభ్యర్థులెవరూ పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని తెలిపారు. మొదటి పరీక్షకు ఉపయోగించిన అదే హాల్ టిక్కెట్‌ను మిగిలిన ఆరు పరీక్షలకు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు, పెన్సిల్ అండ్, ఎరేజర్, హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడీ కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలని సూచించారు. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే రాయాలని తెలిపారు. అభ్యర్థి ఫోటోగ్రాఫ్, సంతకం ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్న హాల్ టికెట్ మాత్రమే చెల్లుబాటు అవుతుంనీ, దీన్ని నిర్ధారించుకోవడానికి, లేజర్ ప్రింటర్‌తో ఏ-4 సైజు కాగితం పై ముద్రించిన హాల్ టిక్కెట్‌ను తీసుకురావాలనీ, ఉత్తమంగా తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్‌తో పాటు కలర్ ప్రింటర్‌ను పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ప్రింటెడ్ హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అతికించాలనీ, లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరిస్తారని చెప్పారు. డౌన్‌లోడ్ చేసిన హాల్ టిక్కెట్‌లో అస్పష్టమైన ఛాయాచిత్రం ఉంటే, అభ్యర్థి మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సక్రమంగా చివరిగా అధ్యయనం చేసిన సంస్థ గెజిటెడ్ అధికారి/ప్రిన్సిపాల్‌తో ధవీకరించబడిన ఒక అండర్‌టేకింగ్‌తో పాటు (www.tspsc.gov.in) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌ను తీసుకురావాలనీ, పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు అప్పగించాలనీ, విఫలమైతే అభ్యర్థి పరీక్ష హాల్‌లోకి అనుమతించబడరని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి తమ గ్రూప్-1 సర్వీసెస్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లో ఎంచుకున్న భాషలో అన్ని మెయిన్స్ పరీక్షలను (జనరల్ ఇంగ్లీష్ మినహా) రాయాలనీ, పరీక్షను ఎంచుకున్న భాషలో కాకుండా ఇతర భాషలో రాస్తే, ఆ సమాధానాల బుక్‌లెట్‌లు మూల్యాంకనం చేయబడవు అని తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్‌పై ముద్రించిన సూచనలను తప్పకుండా చదవాలని కలెక్టర్ సూచించారు.

# పుల్లినం ఏరోస్పేస్‌తో 'ఎంఎల్ఆర్ఐటీ' ఒప్పందం



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఏరోనాటికల్ ఇంజినీరింగ్ విభాగం చెన్నైకి చెందిన పుల్లినం ఏరోస్పేస్ అనే సంస్థతో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, సెక్రెటరీ మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, ఏరోనాటికల్ విభాగాధిపతి డాక్టర్ ఎం.సత్యనారాయణ గుప్త, పుల్లినం ఏరోస్పేస్ ఫౌండర్ కరుణాకరన్, కో-ఫౌండర్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ఒప్పందం కుదిరింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న విమానాల రవాణాలకు సంబంధించి ఈ ఒప్పందం ద్వారా పది సీట్ల విమానాలను తయారు చేసి పులినం ఏరోస్పేస్ సంస్థకు అప్పగించే బాధ్యతను కళాశాల ఏరోనాటికల్ విభాగం తీసుకోనుంది. దీని ద్వారా ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఈ ప్రాజెక్టుపై పని చేసే అవకాశం లభించనుంది. ఈ సందర్భంగా కాలేజీ చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరం అన్నారు. కాలేజీ సెక్రెటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తమ కళాశాలలో విద్యార్థులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పది సీట్ల విమానాలను తయారు చేయడానికి తమ కళాశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం శుభ పరిణామమని తెలియజేస్తూ, ఈ ఒప్పందాన్ని కుదిర్చిన తమ కళాశాల ఏరోనాటికల్ విభాగాధిపతి డాక్టర్ ఎం.సత్యనారాయణ గుప్తా, అధ్యాపకులను అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విమాన రవాణా చాలా వేగంగా అభివద్ధి చెందుతున్నదనీ, అందుకు అనుగుణంగా కళాశాలలు కూడా ప్రజలకు ఉపయోగపడే వినూత్నమైన విమానాల తయారీ చేపట్టడం ఎంతో అవసరమన్నారు. తమ కళాశాలకు చెందిన ఏరోనాటికల్ విభాగానికి ఇంతటి మంచి అవకాశం రావడం గర్వకారణమని తెలిపారు. ఏరోనాటికల్ విభాగాధిపతి డాక్టర్ ఎం.సత్యనారాయణ గుప్తా మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి రోజు తమ కళాశాల ఈ ఒప్పందం చేసుకోవడం ద్వారా ఎంతో ఆనందంగా ఉందనీ, విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బయో ఇంధనంతో పనిచేసే విమానాలు తయారు చేసే ఈ ప్రాజెక్టులో విద్యార్థులు పాలు పంచుకోవడం ద్వారా వారికి ఎంతో ఆచరణాత్మక అనుభవం చేకూరుతుందని తెలిపారు. అనంతరం ఏరోనాటికల్ విభాగం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏరోనాటికల్ అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు

- ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు...
- ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి
- పాదాచారులు జీబ్రా క్రాసింగ్ లోనే రోడ్డు దాటాలి, ఫుట్ పాత్ లను ఉపయోగించాలి
- బాలానగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం. సురేష్



**నవతెలంగాణ - బాలానగర్**

బాలానగర్ డివిజన్ పరిధిలోనికాలేజీలకు వెళ్ళే విద్యార్థులు, మార్కెటింగ్, ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగులు వాహనాలను డ్రైవింగ్ చేస్తూ మరోవైపు సెల్ ఫోన్లలో సంభాషణలతో, అలాగే రోడ్ల మీద బందాలుగా ఏర్పడి, తిష్ట వేస్తూ వాహన దారులకు, ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారుతున్నారని బాలానగర్ ట్రాఫిక్ సీఐ సురేష్ తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను డ్రైవ్ చేస్తూ మన మత్యువును మనమే కొని తెచ్చుకున్నట్టేనని, నిత్యం ట్రాఫిక్, శాంతి భద్రతల పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు ప్రధాన ప్రాంతాలలో వాహనాలను ఆపి కేసులు నమోదు చేస్తూ, భారీగా జరిమానాలు, శిక్షలు విధిస్తున్నప్పటికీ, యువతలో ఎలాంటి మార్పు రాక పోవడం పట్ల సంబంధిత శాఖల ఉన్నతాధి కారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం బాలానగర్ ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ వాహనదారులు సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలతో ప్రమాదం పొంచి ఉండడమే కాకుండా ఎదుటి వారిని సైతం ప్రమాదాలకు, ఇబ్బందులకు గురిచేసిన వారవుతున్నారని తెలిపారు. ప్రతి ఏటా రోడ్డు భద్రత వారోత్సవాలు జరుపుకుంటున్నామని, అయినప్పటికీ వాహనదారులు నిబంధనలు అతిక్రమించడం వల్ల ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి డ్రైవర్లు కీలక పాత్ర వహించాలని, కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకుని జాగ్రత్తతో వాహనాలను నడపాలని, ప్రతి డ్రైవర్ వాహనాలు నడపడంలో శిక్షణ పొందాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ నిభందనలు పాటించాలని, హై-వేలపై సూచించే మేరకు స్పీడ్ తో మాత్రమే వాహనాలను నడపాలని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, ఇన్సూరెన్స్, వాహనరిజిస్ట్రేషన్ తదితర ధవీకరణ జీరాక్స్ ప్రతులను వాహన దారులు, డ్రైవర్లు వెంట తెచ్చు కోవాలని సూచించారు. ప్రధానంగా మద్యం మత్తులో వాహనాలు నడుపరాదని తెలిపారు. అంతేకాకుండా బహిరంగ ధూమ పానం చేయ వద్దని, డ్రైవర్‌తో పాటు నలుగురికి మించి ఆటోల్లో ప్రయాణం చేయరాదని, ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి ప్రయాణించవద్దని, వాహనాల వెనుకా ముందు తప్పని సరిగా వాహన రిజిస్ట్రేషన్ నంబర్ రాయించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదని, నిర్లక్ష్యం, అజాగ్రత్త, అతి వేగంగా వాహనాలను నడపవద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేస్తే ప్రభుత్వ పరంగా పోలీస్ శాఖ, ట్రాఫిక్, మోటార్ వాహన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, అత్యవసర ఫోన్ వస్తే తమ వాహనాలను పక్కకు నిలిపి ఎవరికి ఇబ్బంది లేకుండా ఫోన్ మాట్లాడాలని, డ్రైవ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడితే చట్ట పరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# ఆరు నెలల పాపకు పెరిటోనియల్ డయాలసిస్



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

ఆరు నెలల పాపకు అత్తాపూర్‌లోని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ ప్రాణం పోసింది. రీనల్ ట్యూబులర్ అసిడోసిస్‌తో బాధపడుతున్న చిన్న పాపకు నిపుణులైన వైద్యులు పెరిటోనియల్ డయాలసిస్ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అంకుష్ కొమ్మవార్ మాట్లాడుతూ "క్లినికల్ పరీక్ష ఫలితాల ఆధారంగా, రోగి మూత్రపిండ గొట్టపు అసిడోసిస్‌తో బాధపడుతున్నట్లు నిర్ధారించాం. శిశువుకు మూత్రం, మూత్రపిండాలు రావడంలో ఇబ్బంది ఉంది. రోగికి పెరిటోనియల్ డయాలసిస్ అనేది సాధారణంగా పని చేయడం లేదు. ఈ ప్రక్రియ గురించి పిల్లల తల్లిదండ్రులతో చర్చించి, వారి ఆమోదం పొందిన తర్వాత, డాక్టర్ రవిదీప్ పీడియాట్రిక్ నెఫ్రాలజిస్ట్ మార్గదర్శకత్వంలో వైద్య బందం అత్యంత సున్నితమైన, కష్టతరమైన ఈ ప్రక్రియను నిర్వహించింది. అత్యంత నైపుణ్యం గల వైద్యుల మార్గదర్శకత్వంలో, తల్లిదండ్రుల సహాయక ప్రమేయంతో అత్యాధునిక సదుపాయంలో అందించిన సమగ్ర సంరక్షణ ఫలితంగా శిశువు జీవితాన్ని కాపాడుతుంది, బిడ్డ క్రమంగా మెరుగుపడింది, బరువు పెరిగింది. మరింత ఇంటరాక్టివ్, వయస్సు తగిన మైలురాళ్లను చేరుకుంది. చిన్నారిని విజయవంతంగా డిశ్చార్జి చేశారు" అని తెలిపారు.

## బాలానగర్ సీఐకు మాజీ కార్పొరేటర్ శుభాకాంక్షలు



**నవతెలంగాణ-బాలానగర్**

ఇటీవల బాలనగర్ సీఐ నరసింహారాజు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బాలానగర్ మాజీ కార్పొరేటర్ కాందూరి నరేంద్ర ఆచార్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి మైనార్టీ నాయకులు ఎండీ నసీర్, అఫ్జల్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ డివిజన్‌లో గల సంస్కృతి రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఇంటర్నేషనల్ వైట్ కేన్ సేఫ్టీ డే -2024 కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి,ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఐఏఎస్, ప్రభుత్వ ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ - బంజారాహిల్స్

## కేటీఆర్ ను కలిసిన మార్కెట్ మాజీ చైర్మన్



**నవతెలంగాణ-కంటోన్మెంట్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మంగళవారం బోయిన్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు ఆయన పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం కేటీఆర్ టీఎన్ శ్రీనివాస్‌ను కంటోన్మెంట్‌లోని రాజకీయాల గురించి, పార్టీ పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం చర్యలు చేపట్టాలని కోరినట్టు తెలిసింది.

## హైదరాబాద్‌ను క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చాలి

- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి




**నవతెలంగాణ-ఓయూ**

ప్రతి ఇంటి నుంచి 100 శాతం చెత్త సేకరణ చేసి హైదరాబాద్ సిటీని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పారిశుధ్య కార్మికులకు సూచించారు. మంగళవారం డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయం వద్ద టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి స్వచ్ఛ ఆటో రిక్షాలను పారిశుధ్య కార్మికులకు డిప్యూటీ మేయర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, కాలనీలతో పాటు స్లమ్ ఏరియాలో కూడా చెత్త సేకరణ చేపట్టాలన్నారు. స్వచ్ఛ ఆటో రిక్షాలు ప్రతి రోజూ 5:00 గంటలకు తమకు కేటాయించిన ఏరియాలో క్రమం తప్పకుండా చెత్త సేకరణను చేపట్టడం ద్వారా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా చెత్త ను బయట పారవేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు, డ్రెస్ కోడ్‌తో కూడిన టీ-షర్టులను, హెల్త్ కార్డులతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో హైదరాబాద్‌ను ముందంజలో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవన్ కళ్యాణ్, సన్నీ, రాజ్ పాల్గొన్నారు.

## చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి జీహెచ్ఎంసీ కృషి

- 16 నుంచి నవంబర్ 8 తేదీ వరకు లెగిసి వెస్ట్ తొలగింపుపై ప్రత్యేక డ్రైవ్

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

నగరంలో చెత్త రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, జీహెచ్ఎంసీ వినూత్న ఆలోచనలతో పరిశుభ్రమైన నగరాన్ని తయారు చేసేందుకు చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా హైదరాబాద్‌ను చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి జీహెచ్ఎంసీ విశేష కృషి చేస్తోంది. జీహెచ్ఎంసీ అధికారులు లెగసీ వెస్ట్ (పాత చెత్త) తొలగింపుకు 21 రోజుల కార్యాచరణ రూపొందించారు. అక్టోబర్ 16వ తేదీ నుండి నవంబర్ 8వ తేదీ వరకు నగరంలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నారు. ప్రస్తుత ప్రణాళికల్లో లెగసీ వెస్ట్ (పాత చెత్త) తొలగింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నగరంలోని రహదారులు, డ్రైన్లు, పార్కులు, వాటర్ వర్క్స్ , విద్యుత్ శాఖ పనుల కారణంగా పేరుకుపోయిన చెత్తను సక్రమంగా తొలగించేందుకు సర్కిల్ స్థాయిలో ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నగరంలోని లేగసి వెస్ట్‌తోపాటుగా భవన నిర్మాణ వ్యర్థాలు కూడా తొలగించేందుకు సర్కిల్ స్థాయిలో జేసీబీ వాహనాలతోపాటు మానవ వనరులను వినియోగిస్తారు. సర్కిల్ స్థాయిలో వాహనాలు, జేసీబీలు, మానవ వనరులను ఏర్పాటు కంటే ముందు లెగిసి వెస్ట్ గుర్తించి జీపీపీ ట్రాక్ చేసి నివేదిక అందజేసి తద్వారా ఈ కార్యాచరణతో ముందుకు వెళ్తొంది.




## అబ్దుల్ కలాంకు డిప్యూటీ మేయర్ నివాళ్లు

**నవతెలంగాణ-ఓయూ**



మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతిని పురస్కరించుకుని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు కలాం దేశసేవకు చేసిన అపూర్వమైన కృషిని స్మరించుకున్నారు. విద్య, విజ్ఞానం, సాంకేతికత రంగాలలో ఆయన చేసిన మార్గదర్శక పాత్రను గురించి మాట్లాడారు. కలాం జీవితం ప్రతి యువకుడికి ప్రేరణగా నిలవాలన్నారు. విద్యలో పురోగతి సాధించడం ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందనీ, ప్రభుత్వం విద్యా రంగానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పవన్ కళ్యాణ్, భాస్కర్, రాజు గంట, అనిల్, చంద్రమౌళి పాల్గొన్నారు.



## ఫుట్‌పాత్ ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారికి నోటీసులు జారీ

- మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్

**నవతెలంగాణ-బేగంపేట**

మారేడ్‌పల్లిలో ఫుట్ పాత్‌లు ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వారికి మాడపల్లి ట్రాఫిక్ పోలీసులు నోటీసులు అందజేశారు. మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ ప్రజల ఇబ్బంది చూడడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు మారేడ్‌పల్లి తెలిపారు. ఇకనైనా మారకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టాఫిక్ కష్టాలు పోవాలంటే ఇలాంటి ఫుట్ పాత్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ సిబ్బందిని ప్రజలు అభినందిస్తున్నారు

## ఆటో డ్రైవర్ నిజాయితీ..

- ప్రయాణికులు ఆటోలో మరిచిపోయిన బ్యాగును సీపీఐ(ఎం) నాయకునితో కలిసి మధురానగర్ ఇన్‌స్పెక్టర్‌కు అందజేసిన డ్రైవర్



**నవతెలంగాణ- జూబ్లీహిల్స్**

ఆటోలో ప్రయాణికులు మరచిపోయిన నగదు, విలువైన వస్తువులతో ఉన్న బ్యాగును మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో సీపీఐ(ఎం) నాయకులు ఆటో డ్రైవర్ ఆర్ సికందర్ అప్పగించి తన నిజాయితీని చాటుకున్నాడు. స్థానిక సీపీఐ(ఎం) నాయకులు సాయి శేషగిరి రావుతో కలిసి వెళ్లిన ఆయన.. మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వర్మకు అప్పజెప్పారు. బ్యాగును పరిశీలించిన ఇన్‌స్పెక్టర్ ఆధారాలను సేకరించారు. ఈ మేరకు బ్యాగు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చీమకుర్తి యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి దంపతులదని గుర్తించారు. వారు ఎస్సార్ నగర్ ప్రాంతంలో ఆటో ఎక్కి మోతీ నగర్ లో దిగి వారి లగేజీలో ఒక బ్యాగు ఆటోలోనే మర్చిపోయారు. ఆటో వెనుక భాగంలో బ్యాగు పెట్టడం వల్ల ఆటో డ్రైవర్ కూడా రెండు గంటల దాకా చూసుకోలేదు. తరువాత ఆ బ్యాగును గమనించిన ఆటో డ్రైవర్, సీపీఐ(ఎం) బోరబండ కార్యకర్త ఆర్. సికిందర్ వెంటనే విషయాన్ని సీపీఐ(ఎం) నాయకులు టి సాయి శేషగిరిరావుకు తెలియజేసి, ఇద్దరూ కలిసి మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పారు. అనంతరం బ్యాగు పోగొట్టుకున్న వారిని పిలిపించి సీఐ శ్రీనివాస వర్మ సమక్షంలో వారికి అందజేశారు. ఆ బ్యాగులో రూ. 20వేల నగదు, రూ. 20 వేలు ఖరీదు చేసే సెల్‌ఫోన్, ఇంకా విలువైన వస్తువులు ఉన్నాయి. నిజాయితీగా వ్యవహరించిన ఆటో డ్రైవర్‌ను సీఐ అభినందించారు. అలాగే సంధ్యారాణి దంపతులు ఆటో డ్రైవర్‌కు రూ.2 వేలు బహుమతిగా అందజేశారు.

## 'కేర్'లో ఆర్‌డీఎన్ చికిత్స విజయవంతం



- మల్టీ డిసీస్ వృద్ధుని ప్రాణాలను నిలబెట్టిన కేర్ ఆస్పత్రి వైద్యులు..

**నవతెలంగాణ - బంజారా హిల్స్ ..**

బహుళ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న హైదరాబాద్‌లోని చికడపల్లి చెందిన వృద్ధునికి బంజారా హిల్స్‌లోని కేర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి రోగి ప్రాణాలను నిలబెట్టారు. అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్), మధుమేహం, తీవ్రమైన హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న 74 ఏండ్ల వద్దుడికి అధునాతన ఆర్‌డీఎన్ (రేనల్ డినర్వేషన్ ట్రీట్మెంట్) వైద్య విధానంలో చికిత్స అందించి స్వాంతన చేకూర్చడం ద్వారా ఈ విభాగంలో కేర్ ఆస్పత్రి పురోగతి సాధించింది.

బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రుల మెడికల్ సూపరింటెండెంట్ డా.అజిత్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. అధిక రక్తపోటు,మధుమేహం,కరోనరీ ఆర్టరీ డిజీస్ తదితర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధుడు గతంలోనే కరోనరీ యాంజియోప్లాస్టీ చేయించుకున్నారు. అయినప్పటికీ ప్రమాదకర రక్తపోటు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఇటీవల బంజారా హిల్స్‌లోని కేర్ ఆస్పత్రిలో చేరారు.అతని ఆరోగ్య ప్రమాణాలు ఆందోళనకరంగా ఉన్నట్టు వైద్యుల పరిశీలనలో తేలింది.అధిక మోతాదులో ఔషధాలను వినియోగించడం సైతం ఇందుకు దోహదం చేసిందన్నారు. ఈ క్రమంలో రోగి నాన్- ఇస్కీమిక్ హైపర్టెన్సివ్ లెఫ్ట్ వెంట్రిక్యులర్ వైఫల్యాన్ని పొందే ప్రమాదం పొంచి ఉందని.. ఈ నేపథ్యంలో కేర్ ఆస్పత్రి వైద్యులు క్యాథ్ ల్యాబ్ క్లినికల్ డైరెక్టర్,సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.పి ఎల్ ఎస్ కపర్ది రోగికి మూత్రపిండ ధమనులపై ఏర్పడ్డ అపోహలను తొలగించి అధునాతన ఆర్‌డీఎన్ (రేనల్ డిన్నర్ వేషం ట్రీట్మెంట్) వైద్య విధానం ద్వారా 11 మార్లు (11 సైకిల్ అబ్లేషన్) సురక్షితమైన చికిత్సను అందించామని తెలిపారు. చికిత్స అనంతరం వారం రోజుల్లో రోగి రక్తపోటు మెరుగుపడి రోగి ఆరోగ్యం సాధారణ స్థితికి చేరుకోవడంతో అతడు వినియోగించే ఔషధాలను తగ్గించేందుకు వీలు కలిగిందన్నారు.

ఆస్పత్రి క్యాథ్ ల్యాబ్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.పి ఎల్ ఎస్ కపర్ది మాట్లాడుతూ.. "రెసిస్టెంట్ హైపర్ టెన్షన్" నిర్వహణలో మూత్రపిండ నిర్మూలన ప్రక్రియ ప్రభావాన్ని ఈ కేసు ఉదాహరణగా చూపుతుందన్నారు. తీవ్రమైన హైపర్టెన్సివ్ అనారోగ్యంతో బాధపడుతున్న రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో ఈ విధానం సామర్థ్యం వెల్లడవుతుందని చెప్పారు. అనంతరం ఎండీ డా.అజిత్ సింగ్ మాట్లాడుతూ..రోగి సంరక్షణ, వైద్య శ్రేష్ఠతకు కేర్ కట్టుబడి ఉందన్నారు. వినూత్న వైద్య చికిత్సలను అవలంబించడంలో తమ నిబద్ధతకు ఈ కేసు ఒక ఉదాహరణ అన్నారు.అత్యంత సవాలుతో కూడిన ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించడంలో కేర్ ఆస్పత్రి అంకితభావాన్ని కలిగి ఉంటుందని తెలిపారు.



## స్వయం ఉపాధి అవకాశాన్ని మహిళల సద్వినియోగించుకోవాలి

- స్వచ్ఛంద సంస్థల అధినేతలు

**నవతెలంగాణ-బంజారాహిల్స్.**

ఖైరతాబాద్ డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో పీజేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పి విజయ రెడ్డి,అభయ ఫౌండేషన్ చైర్మెన్ బాలచంద్ర సుంకులు మహిళలకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించి మహిళల ఎదుగుదలకు వారి ఆర్థిక అభివృద్ధికి స్వయం ఉపాధి కార్యకలాపాలు ఏ విధంగా చేయాలనే వివిధ అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అతి ముఖ్యమైన టైలరింగ్, బ్యూటీషియన్,పేపర్ ప్లేట్స్ తయారు చేయుట, డ్రైవింగ్ నేర్పించి తదుపరి మిషనరీ కొనుగోలుకై 70 శాతం డబ్బులు ఫౌండేషన్ వారు ఇస్తారని 30 శాతం డబ్బులు శిక్షణ తీసుకున్న వాళ్లు భరిస్తే వారికి మిషనరీ ఇప్పిస్తామని వారు తెలిపారు.ఈ సదవకాశాన్ని పొందాలనుకునే మహిళలు, పురుషులు తమ పేర్లను అప్లికేషన్స్ ద్వారా సమర్పించాలని కోరారు.

## దుర్గామాత నిమజ్జనం వేడుకల్లో ముస్లిం సోదరులు..

**నవతెలంగాణ-జూబ్లీహిల్స్**



మతసామరస్యానికి, గంగ-జమున తెహజీబ్‌కు ప్రతీకగా బోరబండలోని ఎస్ఆర్ఆర్ పురం సైట్ -1లో నెలకొల్పిన అమ్మవారి విగ్రహ నిమజ్జనానికి హిందూ సోదర, సోదరీమణులు వెళుతుండగా గౌసీఆజాం మసీదు వద్ద ఏర్పాటు చేసిన స్వాగత వేదిక పై నుండి ముస్లీం మసీదు కమీటీ సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ బాబా ఫసియుద్దిన్, ఎస్ ఆర్ నగర్ జోన్ ఏసీపీ వెంకటరమణ, సీఐ వీరశేకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోరబండ డివిజన్‌లో హిందు వుల పండుగ అయినా ముస్లింల పండగ అయినా, హిందూ, ముస్లిం సోదరులు కలిసి చేసుకుంటారని, ఎలాంటి విభేదాలు లేకుండా అన్నదమ్ములు వలే జీవిస్తున్నారని అన్నారు. ఏసీపీ మాట్లాడుతూ బోరబండ డివిజన్‌లో ఉన్న హిందూ, ముస్లిం సోదరులు ఐక్యత ఎంతో అభినందనీయమని, అందుకు కృషి చేస్తున్న బాబా పసియుద్దీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హేమా, కేశవ చార్యులు, సత్తార్, జహంగీర్, రజ్వి, రజాక్, జావేద్, ఖయూమ్, నిజాం పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్య తొలిసోపానం పద్యం



**నవతెలంగాణ-కల్చరల్**

తెలుగు సాహిత్య తొలి సోపానం పద్యం అని ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం అన్నారు. పౌరాణిక నాటకం లోనే పద్యాలు కాకుండా సామాజిక చైతన్యం కోసం రాసిన సాంఘిక నాటకాలు చింతామణి వంటి వాటిల్లో పద్యాలు ఉంటాయని చెప్పారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా దీక్షితులు కళా వేదిక పై ఆరాధన సాంస్కృతిక సంస్థ నిర్వహణ లో జరుగుతున్న పద్య నాటక వేడుకల్లో భాగంగా మంగళవారం చింతామణి గా చాగంటి సాయి లక్ష్మి భవానీ శంకర్‌గా సాయి వెంకట్ ప్రణయ సన్నివేశంలో హృద్యం గా నటించి ప్రశంస లందుకున్నారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వోలేటి పార్వతీశం మాట్లాడుతూ పౌరాణిక నాటకం లేకుంటే రామాయణ మహా భారతం కథలు ప్రజలకి అందేవి కావన్నారు. అధ్యక్షత వహించిన దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ పద్యం తులసీ దళము వంటిదన్నారు యువ కళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఐదు రోజుల పాటు పద్య నాటక ప్రదర్శన నిర్వహించడం సులువు కాదని లోకం కృష్ణయ్య అభినందనీయులు అని ప్రశంసించారు. వేదిక పై సాయి లక్ష్మి , నటులు సత్య నారాయణ, సాయి వెంకట్, హర్మోనిస్ట్ చంద్ర బాబు నాయుడు, నటీమణులు పూజిత,మది నస్రీన్ లను అతిథులు సత్కరించారు. వేదిక పై నాట్య గురువు నిర్మల ప్రభాకర్ కళా పోషకులు ఉమర్ ఖాన్ ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొనగా లోకం కృష్ణయ్య స్వాగతం పలికారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించండి

- జేటీసీ రమేష్‌కు ఆటో యూనియన్ నాయకుల విజ్ఞప్తి

**నవతెలంగాణ-సిటీబ్యూరో**



ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్‌ను మంగళవారం ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు బి. వెంకటేశం(ఏఐటీయూసీ), ఏ.సత్తిరెడ్డి(టీఏడీఎస్) కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రం అందజేశారు. ఎలక్ట్రికల్ ఆటోలు ఇవ్వాలనీ, ఆటోడ్రైవర్లకు మీటర్ చార్జీలు పెంచాలనీ, అక్రమంగా నడుస్తున్న ద్విచక్ర వాహనాలను నిషేధించాలని ఈ సందర్భంగా జేటీసీ దృష్టికి తీసుకువెళ్లారు.

## పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్
- ఆర్థికశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావుకు వినతిపత్రం



**నవతెలంగాణ-ఓయూ**

భారత కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడుదామని హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ఎల్ పద్మ, వి.ప్రవీణ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయు) హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల కమిటీ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని మార్క్స్ భవన్ లో టీయుసీఐలో ఐఎన్టీయు విలీన చేస్తున్నట్లు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎల్ పద్మ, వి. ప్రవీణ్ మాట్లాడుతూ ఈ నెల 20న ఐఎఫ్‌టీయు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీయుసీఐలో ఐఎన్టీయు విలీన సభ నిర్వహిస్తున్నారని, ఈ సభకు హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లాల కార్మికవర్గం హాజరై జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ ప్రభుత్వ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టటమే కాకుండా కార్మిక వర్గ హక్కులను హరించి వేస్తున్నదని, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చడాన్ని నిరసిస్తూ కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం, ఉపాధ్యక్షులు ఎం. హన్మేశ్, నగర నాయకులు జి. లింగం గౌడ్, ఎస్. సల్లన్న, బి. ప్రభాకర్, మొహమ్మద్, అఫ్జల్, జె. వెంకటేష్, ఎస్.డి. నిస్సార్, టీ, నారాయణ, శంకర్, పి. విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఉపాధ్యాయులకు పోస్టింగ్‌లు

- జిల్లాలో 584 మంది అభ్యర్థులకు కౌన్సిలింగ్ పూర్తి
- నేడు బడుల్లో రిపోర్టింగ్ చేయనున్న ఉపాధ్యాయులు
- వివిధ కారణాలతో ఉదయం కౌన్సెలింగ్ వాయిదా
- మధ్యాహ్నం తర్వాత ప్రారంభమై.. అర్ధరాత్రి వరకు కొనసాగిన కౌన్సిలింగ్ ప్రక్రియ
- కొన్ని ఇబ్బందులు తలెత్తినా.. కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రశాంతం



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

కొత్త ఉపాధ్యాయులకు పోస్టింగ్ లభించింది. డీఎస్సీ-2024లో ఎంపికై.. నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు మంగళవారం కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా జిల్లా విద్యాశాఖ పోస్టింగ్‌లను కేటాయించింది. వాస్తవానికి ఉదయం 9 గంటలకే అభ్యర్థులు కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఒకరోజు ముందే సమాచార మివ్వడంతో.. సెలెక్టడ్ అభ్యర్థులు అబిడ్స్‌లోని స్టాన్లీ గర్ల్స్ హై స్కూల్‌కు కుటుంబ సభ్యులతో చేరుకున్నారు. ఫలితంగా అభ్యర్థులు, వారితో వచ్చిన వారితో పాఠశాల బయట, లోపల కిక్కిరిపోయింది. చాలాకాలం నుంచి సర్కారు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నవారి కల నిజం కాబోతున్న వేళ వారి మొహాల్లో ఆనందం వెల్లివిరిసింది. జిల్లాలో మొత్తం 584 మంది డీఎస్సీ పోస్టులను అధికారులు ఫైనల్ చేయగా అందులో ఎస్జీటీ 386 మంది, స్కూల్ అసిస్టెంట్ 107, లాంగ్వేజ్ పండిత్‌లు 91 మంది అభ్యర్థులు మంగళవారం పోస్టింగ్ ఆర్డర్లు తీసుకున్నారు. పోస్టింగ్ ఆర్డర్లు పొందిన అభ్యర్థులు నేడు పాఠశాలల్లో రిపోర్టింగ్ చేయనున్నారు.

**ఉదయం కౌన్సిలింగ్ వాయిదాతో గందరగోళం..**

నియమాక పత్రాలు అందుకున్న అభ్యర్థులకు షెడ్యూల్ ప్రకారం మంగళవారం ఉదయమే కౌన్సెలింగ్ ప్రక్రియ జరగాలి. కానీ 317 జీవో బాధిత ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లారని, మరికొన్ని జిల్లాలో జాబితా ప్రకటించలేదని ప్రచారం జరిగింది. అధికారులు మాత్రం సాంకేతిక సమస్య తలెత్తడంతో కౌన్సెలింగ్ వాయిదా వేశామని చెప్పారు. అయితే అప్పటికే అపాయింట్‌మెంట్ లెటర్లతో అబిడ్స్‌లోని చాపెల్ రోడ్‌లోని స్టాన్లీ గర్ల్స్ స్కూల్‌కు వచ్చిన అభ్యర్థులు.. అధికారుల ప్రకటనతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. కౌనిల్సింగ్ తేదీలను త్వరలో ప్రకటిస్తామని చెప్పడంతో.. అక్కడ కొద్దిసేపు గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే మధ్యాహ్నంలోగా సమస్యను అధికారులు పరిష్కరించటంతో.. 2గంటల నుంచి తిరిగి కౌన్సిలింగ్‌ను ప్రారంభించారు. ఎస్జీటీలకు, ఎస్ఏలకు, పండిత్‌లకు వేరు వేరుగా కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ఆలస్యంగా ప్రారంభించడంతో మంగళవారం అర్ధరాత్రి వరకు కౌన్సిలింగ్ ప్రక్రియ కొనసాగింది.

**నేడు పాఠశాలల్లో కొత్త టీచర్లు రిపోర్టింగ్**

పోస్టింగ్ ఆర్డర్లు తీసుకున్న డీఎస్సీ అభ్యర్థులు నేడు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. పోస్టింగ్ ఆర్డర్లు పొందిన స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు వారికి పోస్టింగ్ ఇచ్చిన పాఠశాల్లోని ప్రధానోపాధ్యాయులకు రిపోర్టింగ్ చేయనుండగా.. ఎస్జీటీలు మాత్రం వారి మండలంలోని డిప్యూటీ ఐవోఎస్‌ల వద్ద రిపోర్టింగ్ చేయాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు. పాఠశాలలో, డిప్యూటీ ఐవోఎస్ వద్ద రిపోర్టింగ్‌కు వెళ్లే అభ్యర్థులు తప్పనిసరిగా తమ వెంట అపాయింట్‌మెంట్ ఆర్డర్స్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తోపాటు, రెండు సెట్ల జిరాక్స్‌లు తీసుకు వెళ్లాలని సంబంధిత అధికారులు తెలియజేశారు. 584 మంది అభ్యర్థులు వస్తారని తెలిసినప్పటికీ.. కొంత ఏర్పాట్ల విషయంలో అధికారులు అలసత్వం ప్రదర్శించారని తెలిసింది. పిల్లల తల్లులకు ఇబ్బందులు తప్పలేదు. మొత్తానికి జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు, సిబ్బంది కొత్త ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేశారు.

## దశలవారీగా డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తాం



- ఎమ్మెల్యే ముఠా గోపాల్

**నవతెలంగాణ-ముషీరాబాద్**

దశలవారీగా నియోజకవర్గంలోని డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం నియోజక వర్గంలోని కవాడిగూడ డివిజన్ అరవింద్ నగర్‌లో డ్రయినేజీ పైప్‌లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన డ్రయినేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో అస్తవ్యస్తమైందన్నారు. వర్షపు నీరు మురుగునీరు రోడ్లపై చేరి ప్రవహిస్తుందని వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా డ్రయినేజీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి నూతన పైప్ లైన్ పనులను ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే అరవింద్ నగర్‌లో డ్రయినేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభించామన్నారు. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకు రావాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జయసింహ, డివిజన్ ప్రెసిడెంట్ వల్లల శ్యామ్ యాదవ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, రామ్ చందర్, బీజేపీ నాయకులు వెంకటేష్, డివిజన్ ప్రెసిడెంట్ మహేందర్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 'ఖులీ ఖుతుబ్ షా నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగుల జీతభత్యాలను వెంటనే చెల్లించాలి'



**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

ఖులీ ఖుతుబ్ షా నగరాభివృద్ధి సంస్థలో గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల జీతభత్యాలను వెంటనే చెల్లించాలని ఖులీ ఖుతుబ్ షా నగరాభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ శంషాద్ ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ శర్మాకి సంజీవ్ తోటి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అస్లామ్ తదితరులు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు లేక ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయినా విధులు నిర్వహిస్తున్నాం´న్నారు. మూడు నెలల నుంచి పెండింగ్ లో ఉన్న జీతభత్యాల విషయంలో ఖులీ ఖుతుబ్ షా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చొరవ తీసుకుని ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. జీవో నెం.212 ప్రకారం అర్హులైన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి పి.ఆనంద్, ఉపాధ్యక్షులు ఆర్.సిద్దప్ప, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## కలుషిత మంచినీటి సరఫరా సమస్య పరిష్కరించాలి

- గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్
- జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి వినతి పత్రం



**నవతెలంగాణ-ముషీరాబాద్**

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీ నగర్ డివిజన్ లో కలుషిత మంచినీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా చిక్కడపల్లిలోని అనేక బస్తీల్లో కలుషిత మంచినీటి సరఫరా వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. సమస్యపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఇంతవరకు ఇలాంటి చర్యలు తీసుకోలేదని ఈ సమస్య తీవ్రతను ఎండి. అశోక్ రెడ్డికి తెలిపామన్నారు. పెండింగ్ వున్న నూతన మంచినీటి, డ్రయినేజీ పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలని, వాటితో పాటు మరికొన్ని అభివృద్ధి పనులకు గాను నిధులు మంజూరు చేసి డివిజన్ అభివృద్ధి ప్రజా సంక్షేమానికి తోడ్పడాలని కోరినట్టు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎండి వెంటనే సమస్య పరిష్కారానికి అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## జూనియర్ వైద్యుల నిరాహార దీక్షకు ఐఎంఏ మద్దతు



**నవతెలంగాణ-సుల్తాన్ బజార్**

గత పది రోజులుగా బెంగాల్‌లోని జూనియర్ వైద్యులు నిర్వహిస్తున్న నిరవధిక నిరాహారదీక్షకు ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర శాఖ మద్దతు ఇస్తుందని అధ్యక్షులు డాక్టర్ పి ఖాళీ ప్రసాద్ రావు, సెక్రటరీ జనరల్ డాక్టర్ జే విజయ్ రావు తెలిపారు. మంగళవారం కోఠిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయం ముందు బెంగాల్‌లోని జూనియర్ వైద్యుల నిర్వహిస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు మద్దతుగా ఐఎంఏ దేశ వ్యాప్తంగా తన జూనియర్ వైద్యుల నెట్‌వర్క్ ద్వారా ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది రోజుల ఈ దీక్షల వలన అస్వస్థులైన ముగ్గురు వైద్యులు ఆరోగ్యం ఆందోళనకరంగా ఉందన్నారు. బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సత్వరం ఆ వైద్యుల డిమాండ్లను పరిశీలించి నెరవేర్చాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. కోల్‌కత్తా వైద్యుల తొమ్మిది డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్ తక్షణమే తొలగించాలన్నారు. ప్రతి మెడికల్ కాలేజీలో విద్యార్థి పరిషత్లకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలన్నారు. కోల్‌కత్తాలో నిరాహార దీక్ష చేస్తున్న వైద్యుల ఆరోగ్యం క్షీణించడం పట్ల చాలా ఆందోళన చెందుతున్నామన్నారు. బెంగాల్ రాష్ట్రం అధికారులు వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్, వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ రాహుల్ ,డాక్టర్ దీపాంకర్, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ చంద్రిక, డాక్టర్ రవీందర్ రెడ్డి, డాక్టర్ జె రామ్మోహన్, డాక్టర్ ధనశ్రీ నాయుడు, డాక్టర్ ద్వారక నాథ్ రెడ్డి, డాక్టర్ అశోక్ రెడ్డి డాక్టర్ నరేందర్ రెడ్డి పెద్ద ఎత్తున వైద్యులు పాల్గొన్నారు.

## 'ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి'

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



**నవతెలంగాణ-హిమాయత్ నగర్**

ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రూ.4 వేల కోట్ల విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను రెండు రోజుల్లో వెంటనే విడుదల చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల, విద్యా శాఖ కార్యాలయాల ముట్టడి, నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజెస్ మేనే జ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం నేత వేముల రామకృష్ణ అధ్యక్షతన మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఫీజు బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ కాలేజీ కోర్సులు చదివే విద్యార్థుల పూర్తి ఫీజులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, విద్యార్థులకు స్కాలర్ షిప్ ఏడాదికి రూ.5,500 నుండి రూ.20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలను చెల్లించాలని కాలేజీ యజమాన్యా లు డిగ్రీ కాలేజీలు నిరవధిక బంద్ చేస్తామనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, దీని వల్ల విద్యార్థుల చదువులు దెబ్బతింటా యన్నారు. శాంతి యుతంగా కాలేజీ యజమాన్యాలు తమ డిమాండ్‌ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.బొజ్జ సూర్య నారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాడ రామకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.పరమేశ్వర్, టి.శ్రీధర్ రావు, బీసీ విద్యార్థి సంఘం నేతలు జిల్లపల్లి అంజి, అనంతయ్య, రాందేవ్, జి.మల్లేష్, నీల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై సమీక్ష

- పాల్గొన్న టెస్కాబ్ చైర్మెన్ శ్రీ మార్నేని రవీందర్‌రావు



**నవతెలంగాణ-సుల్తాన్ బజార్**

హైదరాబాద్ నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో గ్రామీ ణ సహకార క్రెడిట్ సంస్థల పనితీరు, పురోగతిపై నిర్వహిం చిన మొదటి ఉన్నత స్థాయి (హెచ్ఎల్సి) సమావేశానికి వ్యవసాయ సహకారశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం రఘునందన్ రావు (ఐఎఎస్)తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చె ర్మెన్ మార్నేని రవీందర్ రావు ఈ సందర్భంగా వారు గ్రామీణ సహకార సంస్థల పనితీరుపై, టెస్కాబ్, నాబార్డ్, ప్యాక్స్‌ల పని తీరుపై, డీసీసీబీ బ్యాంక్‌ల అభివృద్ధి ప్రణాళికలపై, వడ్డీ లేని రుణాలు, రైతుల ఆధార్ వాలిడేషన్‌పై రైతు రుణ మాఫీ 2024 పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టెస్కాబ్ ఎండీ డాక్టర్ బి.గోపి (ఐఏఎస్), నాబార్డ్ సీజీఏం ఉదయ్ భాస్కర్, టెస్కాబ్ సీజీఎం జ్యోతి, ఆర్బీఐ జీఎం రుచి ఎఎస్ హనుమంకర్, నాబార్డ్ జీఎం గణపతి, టెస్కాబ్ జీఎం సురేఖ, అడిషనల్ ఆర్సీఎస్ శ్రీనివాస్ రావు, నాబార్డ్ డీజీఎం శ్రీనివాసులు, టెస్కాబ్ డిజిఎం అన్నపూర్ణ వివిధ జిల్లాల డీసీసీబీ సీఈఓలు, అధికారులు పాల్గొన్నారు.

## 'ఫాలున్ దాఫా' సాధన ద్వారా మనిషి జీవన ప్రమాణం పెరుగుతుంది'

- ఫాలున్ దాఫా ఆధ్యాత్మిక సాధన శిక్షకులు సుబ్రహ్మణ్యం, భరత్



**నవతెలంగాణ-హిమాయత్ నగర్**

'ఫాలున్ దాఫా' ఉన్నతమైన ఆధ్యాత్మిక సాధన మార్గం ద్వారా మనిషి జీవన ప్రమాణం పెరుగుతుం దని, ఈ సాధన ద్వారా 70 శాతం రుగ్మతలు మన శరీరం నుంచి తొలగిపోతాయని ఫాలున్ దాఫా (ఫాలున్ గాంగ్) ఆధ్యాత్మిక సాధన శిక్షకులు సుబ్ర హ్మణ్యం, భరత్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 'ఫాలున్ దాఫా' సాధనకు సంబంధించిన ఆసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వ్యక్తి సత్యం, దయ, సహనములనే విశ్వ సూత్రాలననుసరించి, తన శరీరం, హృదయం, మనస్సు, అంతఃకరణ యొక్క సంస్కరణ లేక ఉన్నతీ కరించుకోవడానికి దోహదం చేసే ఒక అత్యున్నత ఆధ్యాత్మిక సాధన అన్నారు. చైనా లో 'ఫాలున్ దాఫా' అనే ఈ సాధన ప్రాచుర్యం పొందిందని, 114 దేశాల్లో 10 కోట్ల మందికి పైగా ఈ సాధన అనేక రకాల ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. అన్ని వయస్సుల వారు ఈ సాధనను చేయవచ్చునని, మానసిక ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుందని, శారీరక శక్తిని పెంచి, శరీరాన్ని శుద్ధి పరుస్తు ందని, అనేక శారీరక రుగ్మతలను నయం చేసి శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందన్నారు. వ్యక్తి మానసిక వికాసంలో మార్పు తీసు కొచ్చి తనకు తద్వారా తన కుటుంబం, వృత్తి, సంఘంలో మంచి వ్యక్తిగా పరిణితి చెందుటకు ఫాలున్ దాఫా సాధన సహాయకారిగా పని చేస్తుంద న్నారు. ఈ సాధనపై 'జువాన్ ఫాలున్' అనే పుస్తకాన్ని 60 దేశ భాషల్లో అనువాదించారని చెప్పారు. ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఫాలున్ దాఫా సాధనపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు.

## ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలి

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ రాజు వస్తాద్



**నవతెలంగాణ-ముషీరాబాద్**

ఎస్సీ వర్గీకరణ అంశంపై అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ రాజు వస్తాద్ అన్నారు. మంగళవారం దోమలగూడలోని లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్‌లో మాలల దసరా సమ్మేళ´నం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్వీనర్ రాజు వస్తాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుల గణన చేపట్టకుండా, వర్గీకరణపై కమిటీ ఎలా వేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు అయినప్పటికీ దళితుల స్థితిగతులను అధ్యయనానికి ఉమ్మడి ఏపీ జనాభా లెక్కలు తీసుకుంటామని సీఎం చెప్పడాన్ని ఖండిస్తున్నామన్నారు. మాల మంత్రి లేని ఉత్తమ్‌కుమార్ రెడ్డి కమిటీని రద్దు చేయాలని కోరారు. మాల, మాల ఉపకులలలో చైతన్యం తీసుకొచ్చేందుకు రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. త్వరలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి నేతృత్వంలో హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై పునః సమీక్షిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గ్రేటర్ హైదరాబాద్ కో చైర్మన్.. జంగా శ్రీనివాస్, నాను, రవీందర్, రంగా, బలవంత్, నవీన్, చేతన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొ.సాయిబాబా మృతి తీరని లోటు

- వికలాంగుల సంఘం జాతీయ నాయకులు కాటమోని వెంకటేష్ గౌడ్



**నవతెలంగాణ-ముషీరాబాద్**

ప్రొఫెసర్ సాయిబాబా మృతి సమాజానికి తీరని లోటని వికలాంగుల సంఘం జాతీయ నాయకులు కాటమోని వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆయన మృతిపై సంతాపం ప్రకటిస్తూ మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొ.సాయిబాబా అనునిత్యం పుస్తక పఠనమే కాకుండా సమాజాన్ని కూడా చదివేవారని అటువంటి మేధావిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌కు ఘన సన్మానం

- సమగ్ర కులగణన పట్ల కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ హర్షం



**నవతెలంగాణ-ముషీరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సమగ్ర కులగణన చేపడుతున్నందుకు హర్షిస్తూ మంగళవారం తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కులగణనలో మహేష్‌కుమార్‌గౌడ్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని అందుకు తమ సమన్వయ కమిటీ తరుపున అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా సమగ్ర కులగణన చేపడుతున్న ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ గౌడ్, వి. హనుమంతరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన వారిలో గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు దుర్గయ్య గౌడ్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బండి సుధాకర్ గౌడ్ తదితరులున్నారు.

## డా.లక్ష్మణ్ నియమామకం పట్ల పెరిక సురేష్ హర్షం



**నవతెలంగాణ-అంబర్‌పేట**

బీజేపీ సంస్థాగత ఎన్నికల కోసం జాతీయ రిటర్నిం గ్ అధికారిగా డాక్టర్ లక్ష్మణ్ నియామకంతో పార్టీ అంతర్గత ఎన్నికలను సజావుగా సమర్ధవంతంగా నిర్వహించగలరని బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా ఇంచార్జ్ పెరిక సురేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. నేషనల్ రిటర్నింగ్ అధికారిగా ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్‌ను నియమిడం పట్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం లక్ష్మణ్‌ను సురేష్ శాలువాతో సత్కరించారు. బీజేపీ జాతీయ కార్య నిర్వాహక కమిటీ రాబోయే పార్టీ సంస్థాగత ఎన్నికలను పర్యవేక్షిం´డానికి అధికారులను నియమించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు, జగత్ ప్రకాష్ నడ్డా ఈ నియామకాలు చేశారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, ఎంపీ - జాతీయ రిటర్నింగ్ అధికారిగా, ఎంపీ నరేష్ బన్సాల్ నేషనల్ కో-రిటర్నింగ్ ఆఫీసర్, జాతీ య ఉపాధ్యక్షురాలు రేఖా వర్మ - జాతీయ కో-రిటర్నింగ్ అధికారిగా, ఎంపీ, డాక్టర్ సంబిత్ పాత్ర, జాతీయ కో-రిటర్నింగ్ అధికారిగా నియమించం పట్ల హర్షం వెలిబుచ్చారు. డాక్టర్‌లక్ష్మణ్ నియామకంతో పార్టీ అంతర్గత ఎన్నికలను సజావుగా సమర్ధవంతంగా నిర్వహించి పార్టీకి తమ విలువైన సేవలు అందించ గలరని సురేష్ ధీమా వ్యక్తం చేశారు.

## పెండింగ్ ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

- పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర కమిటీ

**నవతెలంగాణ-ముషీరాబాద్**

రాష్ట్రంలో గత 3 ఏండ్ల నుండి రూ.6 వేల కోట్లకు పైగా పెండింగ్‌లోన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలని పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్‌లు మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. గత 3 ఏండ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ఇప్పటికే కొన్ని ప్రవేశ పరీక్షలు పూరై పై చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యలో విప్లవాత్మక మార్పులంటూ ఇంటర్నేషనల్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు ప్రారంభం చేస్తూనే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను విడుదల చేయక పోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేని యెడల విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్న అంబర్‌పేట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ్ ముదిరాజ్, నాయకులు రవి, గంగు, రాజేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

# జ్ఞానాన్ని పొందటం సులభం కాదు..



శాస్త్రీయ విద్యను వెదుకుతూ విదేశాలకు వెళ్లారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయ ఆహ్వానంతో తిరిగి స్వదేశానికి వచ్చారు. అనేక అడ్డంకులను అధిగమించి భారతదేశంలోనే ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో వెటర్నరీ, యానిమల్ సైన్సెస్ ఫ్యాకల్టీ వ్యవస్థాపక డీన్‌గా చరిత్ర సృష్టించారు. ఆమె రమాదేవి నిమ్మనపల్లి. ఇటీవల హర్‌స్టోరీ వెబ్‌సైట్ కోసం ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు నేటి మానవిలో...

రమాదేవి తమిళనాడులో పుట్టిపెరిగారు. 1994లో బరేలీలోని ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేశారు. శాస్త్రీయ విద్యను కొనసాగించేందుకు విదేశాలకు వెళ్లాలనుకున్నారు. అయితే తల్లిదండ్రులు మాత్రం 'ముందు పెండ్లి చేసుకో, తర్వాత నీకు కావల్సింది చదువుకో' అన్నారు. తల్లిదండ్రుల కోరిక మేరకు పెండ్లి చేసుకున్నారు. చదువు విషయంలో భర్త ఆమెకు పూర్తిగా సహకరించారు. ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో చదువుకోవడానికి ఒంటరిగా వెళ్లారు. కొంతకాలానికి భర్త కూడా పీహెచ్‌డీ కోసం అక్కడకు చేరుకున్నారు. చదువు పూర్తి చేసిన తర్వాత ఇద్దరూ పశువైద్యులుగా అక్కడే స్థిరపడ్డారు.

### అమెరికా వదిలి

రమాదేవి ఇద్దరు పిల్లలు యూఎస్‌లోనే జన్మించారు. కూతురు యుక్తవయసులోకి వచ్చినప్పుడు ఇంటి వెలుపల అమెరికన్ సంస్కృతి, లోపల భారతీయ సంస్కృతి మధ్య నలిగిపోవడం ఆమె గుర్తించారు. 'నా కూతురు అక్కడ చాలా ఒత్తిడిలో జీవించింది. ఐదు, ఆరో తరగతిలో ఉన్నప్పుడే ప్రతి ఒక్కరికీ అక్కడ బాయ్‌ఫ్రెండ్ ఉండాలి. అలా లేకపోతే ఎందుకూ పనికి రాని వ్యక్తిగా అక్కడ పరగణిస్తారు. టీనేజ్ అత్యంత విలువైనది. ఇంట్లో మేము ఆమెకు భారతీయ విలువల గురించి చెప్పేవాళ్లం. కానీ పాఠశాలలో దీనికి విరుద్ధంగా ఉంటుంది. దాంతో ఆమె గందరగోళ పడేది. తను ఎలా ఉండాలనుకుంటుందో తననే నిర్ణయించుకోమని చెప్పాను. ఇది ఆమె భవిష్యత్‌కు సహాయపడింది. నీ తల్లిదండ్రులు రెండు ప్రపంచాలకు చెందినవారని వివరంగా చెప్పాము. మాకు మా జీవితం ఉంది. ఇప్పుడు వారి జీవితాల గురించి ఆలోచించాలి. మా పిల్లలు రెండింటిలో ఉత్తమంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. అందుకే భారతదేశానికి వెళ్లాలని నా కూతురు నిర్ణయం తీసుకుంది' అని రమాదేవి పంచుకున్నారు.

### తిరిగి భారతదేశానికి

2014 డిసెంబరులో రమాదేవి తన కూతురు కోరికతో స్వదేశానికి వచ్చారు. అప్పటికే వెటర్నరీ, జంతు శాస్త్రాల కోసం కొత్త ఫ్యాకల్టీని ఏర్పాటు చేయడానికి హిందూ విశ్వవిద్యాలయం వెతుకుతుందని ఓ స్నేహితురాలు ఆమెతో చెప్పింది. అయితే అప్పటి వరకు ఆమెకు బనారస్ హిందూ యూనివర్సిటీ(బీహెచ్‌యూ) గురించి తెలియదు. రమాదేవి అక్కడ చేరిన వెంటనే కొత్త కోర్సులను ప్రారంభించే ప్రక్రియ ద్వారా శక్తిని పొందారు. అనేక సమావేశాలు ఏర్పాటు చేసి ఆరు నెలల్లో కొత్త అధ్యాపకులు స్థాపించారు. కానీ చివరి దశ మిగిలి ఉంది. అదే రాష్ట్రపతి అనుమతి. బీహెచ్‌యూలో ఏదైనా కొత్త కోర్సును ప్రారంభించేందుకు చట్టబద్ధమైన ఆమోదం అవసరం. 'ఈ కోర్సును ప్రారంభించడానికి ఇక్కడ చాలా ప్రతికూలత ఉంది. మొదటి వైస్ ఛాన్సలర్ ఇక్కడ ఉన్నంత వరకు పని బాగానే ఉంది. కానీ వైస్-ఛాన్సలర్ వెళ్లిన తర్వాత విషయాలు తలకిందులయ్యాయి. ఒకానొక సందర్భంలో ఇక్కడి నుండి తిరిగి విదేశాలకు వెళ్లాలనుకున్నాను' అని ఆమె గుర్తు చేసుకున్నారు.

### భిన్నమైన విద్యా ప్రమాణాలు...

వాస్తవానికి రమాదేవి విదేశాల్లో ఉన్నప్పుడు పరిశోధనా అభిరుచులు మారిపోయాయి. దాంతో భారతదేశంలోని విద్యా జీవితం గురించి అవగాహన తగ్గిపోయింది. బ్లూటాంగ్ వైరస్ (పశువులు, జింకలకు సోకేది) అధ్యయనం చేసే మైక్రోబయాలజిస్ట్‌గా ఆమె తన కెరీర్ ప్రారంభించారు. అయితే గ్లీవెక్ ఔషధం కోసం రసాయన మార్గాలను అధ్యయనం చేసేంత వరకు మానవ క్యాన్సర్లను పరిశోధించడానికి వెళ్లారు. 'భారతదేశంలో అగ్రశ్రేణి వెటర్నరీ ఇన్‌స్టిట్యూట్ అయిన ఐవీఆర్ఐ నుండి ఆక్స్‌ఫర్డ్‌కి వెళ్లడం ఆమెకు అంత సులభం కాలేదు. అక్కడికి వెళ్లిన తర్వాత చాలా షాక్‌లు తగిలాయి. విద్యా ప్రమాణాలు చాలా భిన్నంగా ఉన్నాయి. నా పీహెచ్‌డీ హర్మోర్ బయోకెమిస్ట్రీలో ఉంది. భారతీయ వెటర్నరీ సైన్స్ లేదా మెడిసిన్ కోర్సులు లోతైన శాస్త్రాలను బోధించవు. జ్ఞానాన్ని పొందడం అంత సులభం కాదు' అని ఆమె గుర్తుచేసుకున్నారు.

### మళ్లీ నేర్చుకున్నాను

స్వదేశంలో బెస్ట్ స్టూడెంట్ అయినప్పటికీ విదేశాలలో మొదటి నుండి ప్రారంభించవలసి వచ్చింది. 'నేను వెటర్నరీ ఇన్‌స్టిట్యూట్‌లో బీఎస్సీ టాపర్‌గా ఉన్నప్పటికీ దేని గురించీ నాకు అవగాహన లేదు. నేను ప్రతిదీ మళ్లీ నేర్చుకోవలసి వచ్చింది. క్యాన్సర్ కెమిస్ట్రీ, వెటర్నరీ సైన్సెస్‌తో కూడిన పరిశోధనల కలయిక రమాదేవికి బీహెచ్‌యూలో మార్గదర్శకత్వం వహించే అనేక మంది విద్యార్థి శాస్త్రవేత్తలను ప్రభావితం చేయడానికి విస్తృత పరిధిని అందించింది. ఆమె 40కి పైగా పరిశోధనా పత్రాలను రచించారు. అమెరికాలోని అనేక ఇన్‌స్టిట్యూట్‌లలో బోధనలో అపారమైన అనుభవం ఉంది. 'జంతువుల నిర్వహణ గురించి విదేశాల్లో నేర్చుకున్న మెరుగైన ప్రమాణాల గురించి పంచుకోవడానికి మాత్రమే నేను ఇక్కడ చాలా కష్టపడుతున్నాను. చేయాల్సింది ఇంకా చాలా ఉంది' అంటూ ఆమె తన మాటలు ముగించారు. ■



## పెద్ద సవాళ్లు ముందున్నాయి

అప్పటి వరకు తను ఉన్న దేశంలో పనులన్నీ వేగంగా జరిగిపోయేవి. కానీ భారతదేశంలో దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది. చివరకు వైస్ ఛాన్సలర్‌ని కలవడం కూడా కష్టంగా మారిపోయింది. దాంతో తన రాజకీయ పరిచయాలతో రాష్ట్రపతి ఆమోదం తీసుకున్నారు. ఇప్పుడు బీహెచ్‌యూలో కొత్త ఫ్యాకల్టీకి రమాదేవి వ్యవస్థాపక డీన్. క్యాంపస్‌లోని గొర్రెలు, డెయిరీ ఫామ్‌లకు కూడా ఆమె బాధ్యత వహిస్తున్నారు. మొదటి ఏడాది వరకు ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భవనం ఖాళీగా ఉంది. ఏడాది తర్వాత మొదటి బ్యాచ్ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు చేరారు. ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది కలిసి బృందం మొదటి బ్యాచ్ కోసం ప్రయోగశాలలను ఏర్పాటు చేశారు. అలా వైద్యులు బీహెచ్‌యూ నుండి పట్టభద్రులయ్యారు. తర్వాత కాలంలో ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ కూడా అక్కడ ప్రారంభించారు.



## ముక్కు దిబ్బడా..?

ముక్కు దిబ్బడ సాధారణమైన సమస్య. ఈ సమస్యతో చాలా అసౌకర్యం కలుగుతుంది. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తో పాటు, నిద్రకూ అంతరాయం కలిగిస్తుంది. ఈ సమస్యకు కొన్ని ఇంటి చిట్కాలను చూద్దాం.

### ఉప్పు నీటితో గార్గిల్

ఉప్పు కలిపిన నీటిని ముక్కులో వేసుకోవడం ద్వారా ముక్కులో ఉండే తేమ పెరుగుతుంది. ఫలితంగా దిబ్బడ తగ్గుతుంది. ఉప్పు నీరు ముక్కులో ఉండే వ్యర్థాలను తొలగించి శ్వాసనాళాలను శుభ్రం చేస్తుంది. గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలిపి, ఆ ద్రావణాన్ని ముక్కులో తీసుకోవాలి.

### వేప లేదా యూకలిప్టస్ నూనె

యూకలిప్టస్ ఆయిల్ లేదా వేప ఆయిల్ తో ముక్కు దిబ్బడను తగ్గించుకోవచ్చు. ఈ నూనెలను ఆవిరి పట్టడం వల్ల శ్వాస నాళాల్లో ఉండే శ్లేష్మాన్ని కరిగించి, శ్వాస మార్గాలను సాఫీగా చేస్తాయి. గోరువెచ్చని నీటిలో 2-3 చుక్కల యూకలిప్టస్ నూనె లేదా వేప నూనె వేయాలి. ఈ నీటి నుంచి వచ్చే ఆవిరిని దుప్పటి కప్పుకుని ముక్కు ద్వారా, నోటి ద్వారా పీల్చుకోవాలి.

### ఆవిరి పట్టడం

ఆవిరి పట్టడం ద్వారా ముక్కులోని శ్లేష్మాన్ని సులభంగా కరిగించి, దిబ్బడను తగ్గించుకోవచ్చు.

ఒక పాత్రలో వేడి నీటి ఆవిరిని దుప్పటి కప్పుకుని శ్వాసగా తీసుకోవాలి. దీని వల్ల ముక్కులో ఉండే శ్లేష్మం త్వరగా కరుగుతుంది.

### గోరువెచ్చని నీరు తాగడం

గోరువెచ్చని నీళ్ళు లేదా ఇతర పానీయాలు తాగడం ద్వారా ముక్కులో ఏర్పడిన అదనపు శ్లేష్మాన్ని తగ్గించుకోవచ్చు. ఇది శరీరానికి తేమను అందించి శ్వాస మార్గాలను తెరిచి, ముక్కులో నెమ్మదిగా శ్వాస తీసుకోవడంలో సహాయపడుతుంది.

### తేనె, అల్లం

అల్లం రసానికి తేనె కలిపి తీసుకుంటే ముక్కు దిబ్బడ తగ్గుతుంది. అల్లం కషాయం వెచ్చగా తాగినా మంచి ఫలితం ఉంటుంది. అల్లంలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శ్వాస మార్గాలను సాఫీ చేస్తాయి.

ఒక టీ స్పూన్ అల్లం రసం, ఒక టీ స్పూన్ తేనె కలిపి తాగడం ద్వారా ఉపశమనం పొందవచ్చు.

### తగినంత విశ్రాంతి

విశ్రాంతి తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి సంతరించుకుని వ్యాధిని ఎదుర్కోవడానికి సమాయత్తం అవుతుంది. ఇన్ఫెక్షన్ త్వరగా తగ్గుతుంది.

## దేశ రక్షణలో రాజకీయాలొద్దు

(మొదటిపేజీ తరువాయి)

దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కొందరు వ్యక్తులు ఈ ప్రాజెక్టు గురించి తప్పుడు సమాచారాన్ని సృష్టిస్తున్నారన్నారు. పర్యావరణానికి నష్టం జరుగుతుందని అంటున్నారని.. కానీ, ఈ ప్రాజెక్టు పర్యావరణానికి హాని కల్గించదని చెప్పారు. దేశ రక్షణ, భద్రత విషయంలో కేంద్రం మరింత కట్టుబడి పని చేస్తుందన్నారు. ప్రాజెక్టు ఏర్పాటుకు అన్నివిధాలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా నిలిచారని, ఆయనకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కేంద్ర మంతి కృతజ్ఞతలు తెలిపారు.

**వీఎల్ఎఫ్ రావడం గర్వకారణం : సీఎం రేవంత్**

దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎస్ఎఫ్‌సీలాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందిందన్నారు. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేసే ప్రయత్నం చేస్తున్నార న్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారని. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టమూ జరగలేదని అన్నారు. దేశంలో మన ప్రాంతంలో రెండో వీఎల్ఎఫ్ రావడం గర్వకారణమన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలన్నారు. వివాదాలకు తెర లేపుతున్న వారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలని కోరారు. 'దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది' అని అన్నారు. 2017లో గత ప్రభుత్వ హయాంలోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ జరిగాయని చెప్పారు. ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్‌నాథ్‌సింగ్ అడగ్గానే తాము కొనసాగించామన్నారు. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దని.. పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. 'పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా.. దేశం, ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం' అని అన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు చేయాలని దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలన్నారు. వీఎల్ఎఫ్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందన్నారు. ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో స్థానిక విద్యార్థులకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని సీఎం కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డికె.అరుణ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య పాల్గొన్నారు.

## నిర్బంధాల మధ్యే నేవీ రాడార్‌కు శంకుస్థాపన

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. శంకుస్థాపన జరిగే కార్యక్రమానికి ఎవరూ వెళ్లకుండా అడుగడుగునా చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. అరెస్టైన వారిలో దామగుండం పరిరక్షణ కమిటీ జేఏసీ చైర్మెన్ దేవనోని గూడెం వెంకటయ్య, నాయకులు లక్మన్ సత్యనారాయణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్, ఏఐకేఎంఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వై.మహేందర్, పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు వై.గీత, వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. అరెస్టులను ఖండించారు. నేవీ రాడార్‌పై ప్రజల్లో ఉన్న భయాందోళలను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజలకు సేవ చేయరా?

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తర్వులు జారీ చేయాలని క్యాట్‌ను కోరారు. వాదనల అనంతరం డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్, ప్రతివాదులైన కేంద్రం, డీవోపీటీలకు నోటీసులు ఇచ్చింది. నవంబరు ఐదులోపు కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేస్తూ ఐఏఎస్‌లకు ఆదేశాలు జారీ చేసింది.

# అదానీ సిమెంట్‌తో అపాయం

(మొదటిపేజీ తరువాయి)

మందగించడం, అంగవైకల్యం వంటి వ్యాధులు ప్రబలుతాయని, గ్రామీణ వృత్తులు దెబ్బతినే ప్రమాదం ఉందని చెప్పారు. ప్రజా ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని దెబ్బతీసే కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ముక్తకంఠంతో పోరాడి భవిష్యత్ తరాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

**ప్రతిఘటించకపోతే భవిష్యత్ లేదు..**

అదానీకి, కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై ఉద్యమించకుంటే భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పట్టణ ప్రాంతాల అభివృద్ధి(పట్నం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి.నర్సింహారావు అన్నారు. సిమెంట్ పరిశ్రమలు నెలకొల్పిన ప్రాంతాల్లో పరిసర గ్రామాలు ఎక్కడా అభివృద్ధి చెందలేదని, ప్రజలు పోరాడకుండా, అడ్డుకోకుండా నిర్బంధాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలు తరలివచ్చి పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో రాజకీయ పార్టీలు ఐక్యంగా ప్రజలను తరలించాలని చెప్పారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకోవడానికి ఈ సందర్భంగా తీర్మానించారు. దశలవారీ పోరాట కార్యాచరణ రూపొందించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, జల్లెల పెంటయ్య, బీఆర్ఎస్ మండల కార్యదర్శి పోచబోయిన మల్లేశం, బీజేపీ మండల అధ్యక్షులు పల్లపు దుర్గయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, టీడీపీ నాయకులు మీర్జా ఫజల్‌బేగ్, డీఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, బీఎస్పీ నాయకులు గూని రాజు, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

# రాడార్ స్టేషన్ దేశభద్రతకు కీలకం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికారాబాద్ జిల్లా దామగుండం అటవీప్రాంతంలో భారత నావికాదళం ఏర్పాటు చేయనున్న వెరీ లో ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్(రాడార్ సెంటర్) దేశభద్రతకు, రక్షణ శాఖకు కీలకం కానున్నదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. ఆ ప్రాజెక్టు తెలంగాణకు రావడం శుభప్రదం అన్నారు. దేశభద్రతకు సంబంధించిన ప్రాజెక్టుపై రాజకీయాలు తగవని హితవు పలికారు. దానివల్ల స్థానికులకు వందలాది ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. అడవిలో లక్షలాది చెట్లను నరికివేస్తారనీ, రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లనివ్వరని జరుగుతున్న ప్రచారాలను కొట్టిపడేశారు.

మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అక్కడ ఒక్క చెట్టును కూడా నరకరనీ, కేవలం 1500 చెట్లను మాత్రమే రీలొకేట్ చేస్తారని చెప్పారు. చెట్లు లేని కొంత ప్రాంతంలోనే నేవీ సిబ్బందికి వసతి గృహాలను ఏర్పాటు చేస్తారని తెలిపారు. ఆ అటవీ ప్రాంతంలోని చెట్ల రక్షణ కోసం అటవీశాఖకు ఇప్పటికే రూ.130 కోట్లను రక్షణ శాఖ బదిలీ చేసిందన్నారు. రాడార్ స్టేషన్ నుంచి ఓడలు, సబ్‌మెరైన్‌లకు సంబంధించిన కమ్యూనికేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తారని చెప్పారు. మనోహ్మన్ సింగ్ హయాంలోనే ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలు వచ్చాయనీ, 2017న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు అనుమతులిస్తూ జీవో నెంబర్ 44ని జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంగా, రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

దామగుండం కోసం పోరాటం చేస్తామని కేటీఆర్ మాట్లాడటాన్ని తప్పుబట్టారు. సికింద్రాబాద్‌లోని బైసన్‌పోలో భూమిని రాష్ట్ర సచివాలయం కోసం ఇస్తే అప్పుడే దామగుండం భూమి కేటాయింపు జరిగిపోయేదన్నారు. బైసన్‌పోల్ భూమిని సచివాలయానికి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ రక్షణ శాఖకు క్రీడాకారులు, పర్యావరణవేత్తలు లేఖరాయడంతో రక్షణ శాఖ వెనక్కి తగ్గిందన్నారు.

దామగుండ రామలింగేశ్వర స్వామి ఆలయానికి మరిన్ని సౌకర్యాలు కల్పించేలా రక్షణశాఖతో సంప్రదిస్తామనీ, గుడి విషయంలో అవాస్తవాలు ప్రచారం చేయవద్దని కోరారు. పర్యావరణ పరిరక్షణ, అడవులను, పచ్చదనాన్ని పెంపొందించడంలో రక్షణశాఖదే అగ్రస్థానం అని చెప్పారు. దేశ రక్షణ విషయంలో, దేశ సైనికుల విషయంలో రాజకీయాలు చేయకూడదని బీఆర్ఎస్, ఇతర పార్టీల నేతలను కోరారు.

## సీఎం రేవంత్‌తో కొండా భేటీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం రేవంత్‌రెడ్డితో దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ భేటీ కావడం సర్వసాధారణం. కానీ ఇటీవల కొండా సురేఖ కేంద్రంగా జరుగుతున్న వరుస ఘటనల నేపథ్యంలో మంగళవారం సీఎంతో భేటీ అయ్యారన్న వార్త రాజకీయంగా చర్చనీయాంశమైంది. అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం నివాసంలో రేవంత్‌రెడ్డితో పాటు మంత్రి సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రి ప్రత్యేకంగా సమావేశమైనట్టు తెలిసింది. కొండా సురేఖ బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని సినీ నటుడు నాగార్జున కుటుంబంపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపిన విషయం విదితమే. అంతకంటే ముఖ్యంగా పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో విభేదాలు తారాస్థాయికి చేరాయి. దసరా పండుగరోజు జరిగిన ఫ్లెక్సీల వివాదం పోలీస్ స్టేషన్‌దాకా వెళ్లడం, ఆ తర్వాత పోలీస్‌స్టేషన్‌లోనే ఎస్ఐ కుర్చీలో కూర్చోవడం వివాదాస్పదం అయింది. హెూంమంత్రిగా సీఎం రేవంత్‌రెడ్డి ఉండటంతో పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. మంత్రిగా వుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో నేతలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం చేయాల్సి వుండగా, సమస్యలు సృష్టిస్తుండటం అటు పార్టీకి, ఇటు ప్రభుత్వానికి మింగుడు పడటం లేదు. మంత్రిగా ఉంటూ పార్టీ అంతర్గతంగా జరగాల్సిన వాటిని పోలీసు స్టేషన్ వరకు తీసుకెళ్లడాన్ని కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం సీరియస్‌గా తీసుకున్నట్టు తెలిసింది. దీనిపై సీఎం జోక్యం చేసుకొని 'కొండా'ను నియంత్రించాలని పార్టీ హైకమాండ్ సూచించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే సీఎం మంత్రి సురేఖను మందలించినట్టు కాంగ్రెస్‌పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. తొందరపాటు తగదని, మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం హితవు పలికినట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ

**ఢిల్లీ:** కేరళలో ఒక లోక్‌సభ, రెండు అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ బరిలో దిగుతున్నట్టు ఆ పార్టీ అధికారికంగా ప్రకటించింది. పాలక్కడ్, చెలక్కార (ఎస్సీ) అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులుగా రాహుల్ మమ్‌కూటథిల్, రమ్య హరిదాస్ పేర్లను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎంపిక చేశారు. ఈ విషయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడిం చారు. కాంగ్రెస్ తాజా నిర్ణయంతో ప్రియాంకా గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగుతున్నట్లైంది. లోక్‌సభ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి గెలిచిన రాహుల్.. కీలకమైన ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలోనే కొనసాగాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో కేరళలోని వయనాడ్‌ను వదులుకోవడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఇక్కడి నుంచి ప్రియాంకా గాంధీని పోటీ చేయించాలని ఖర్గే నివాసంలో జులైలో జరిగిన సమావేశంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. వయనాడ్ నుంచి ప్రియాంక ఎన్నికైతే తొలిసారిగా ఆమె పార్లమెంటులో అడుగుపెడతారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 15 రాష్ట్రాల్లో రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలకు ఈసీ మంగళవారం షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కేరళకు సంబంధించి తమ అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ లోక్‌సభ సీటుతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న పోలింగ్ జరగనుంది.

## నేడు జమ్మూకాశ్మీర్ సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

సెంటర్ (ఎస్‌కెఐసీసీ) లో జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఒమర్ అబ్దుల్లాతో పాటు మంత్రులుగా తొమ్మిది మంది ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎస్‌కెఐసీసీని పూలతో అలంకరించడంతో పాటు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రా, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జీఎన్ మాలిక్, ఆప్ జాతీయ కార్యదర్శి పంకజ్ కుమార్ గుప్తా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పయారే లాల్ శర్మ, సతీష్ శర్మ, మహ్మద్ అక్రమ్, రామేశ్వర్ సింగ్, ముజాఫర్ ఇక్బాల్ ఖాన్ మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) సమన్వయ కర్త ప్రకాశ్‌కరత్, ఎస్‌పి అధినేత అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎన్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే, శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌తో పాటు వివిధ పార్టీల నేతలు హాజరు కానున్నారు. ఆయా పార్టీల నేతలు ఇప్పటికే శ్రీనగర్ చేరుకున్నారు. జమ్మూ కాశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హెూదా కల్పించాలని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలకు మోగిన నగారా

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. 81 అసెంబ్లీ స్థానాలకు గానూ రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి విడతలో 43 స్థానాలకు నవంబర్ 13న ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన 38 స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు ఉంటాయి. ఇక నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 2.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా, 29,562 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఈసీ తెలిపింది. ఇక వచ్చే ఏడాది జనవరి 5తో జార్ఖండ్ అసెంబ్లీ గడువు ముగియనుంది.

ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ మొత్తం వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్టు తెలిపారు. ఫిర్యాదుల స్వీకరణకు సి విజిల్ యాప్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. మద్యం, డ్రగ్స్, కానుకలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ వాలెట్‌లపైనా నిఘా ఉంటుందని, సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై నిఘా పెడుతున్నట్టు సీఈసీ తెలిపారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై కూడా సీఈసీ రాజీవ్ కుమార్ స్పందించారు. 'జమ్మూ కాశ్మీర్, హర్యానా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాం. కాశ్మీర్ ఎన్నికల నిర్వహణపై ప్రపంచ దేశాల నుంచి ప్రశంసలు అందాయి. ఉగ్రదాడులకు భయపడకుండా ప్రజలు ఓటేశారు. హింసాత్మక ఘటనలు ఒక్కటీ జరగకుండా ఎన్నికలు నిర్వహించాం. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించినా కొందరు విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు.

**ఉప ఎన్నికలకూ షెడ్యూల్ విడుదల**

ఇక దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ స్థానాలకూ ఉప ఎన్నికలు నిర్వహించటానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్ లోక్‌సభ స్థానాలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని మొత్తం 48 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. వయనాడ్, 47 అసెంబ్లీ సీట్లకు నవంబర్ 13న, నాందేడ్ లోక్‌సభ స్థానంతో పాటు ఒక అసెంబ్లీ సీటుకు నవంబర్ 20న పోలింగ్‌ను నిర్వహించనున్నారు. ఈ ఉప ఎన్నికల ఫలితాలు కూడా అదే నెల 23న వెలువడనున్నాయి.

# ఏం మారింది?



**ఆర్టీసీలో అప్పుడూ... ఇప్పుడూ అదే తంతు**
**అటకెక్కిన విలీనం-కొనసాగుతున్న**
**కార్మిక సంఘాల నిషేధం**
**'సీసీఎస్' ఎక్కడ వేసిన గొంగడి అక్కడే..**
**'మహాలక్ష్మి'తో కార్మికులపై పెరిగిన పనిభారం**
**చాలని బస్సులు ప్రయాణికుల తిప్పలు**
**ఉత్తుత్తి వెల్ఫేర్ బోర్డులు**

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పదేండ్ల క్రితం ఉన్న టీఎస్ ఆర్టీసీ, ఇప్పుడున్న టీజీ ఆర్టీసీలో ఏం మార్పులొచ్చాయి. 'ఎస్' స్థానంలో 'జీ' చేరడం తప్ప, కార్మికులకు, సంస్థకు, కార్మిక సంఘాలకు ఒనగూరిన ప్రయోజనం ఏముంది? బీఆర్ఎస్ పాలనలో 55 రోజులు సమ్మె చేసి, అరిగోస పడిన ఆర్టీసీ కార్మికులు, గంపెడాశతో కాంగ్రెస్‌ను భుజానికెత్తుకున్నారు. జీవితాల్లో కాస్తో కూస్తో మార్పులు వస్తాయేమో అని ఆశపడ్డారు. కానీ అప్పుడూ, ఇప్పుడూ ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యతల్లో ఎలాంటి మార్పు లేదు. ప్రభుత్వం ఆర్టీసీని, కార్మికులను, ప్రయాణీకులను విభజించి, పాలిస్తుండటంతో ఐక్యంగా ప్రశ్నించే గొంతులు మూగబోతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఆర్టీసీలో కార్మిక సంఘాలను రద్దు చేసి, వాటి స్థానంలో ఎంప్లాయీ వెల్ఫేర్ బోర్డులు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పుడూ అదే పద్ధతి కొనసాగుతున్నది. తాజాగా ఎంప్లాయీ వెల్ఫేర్ బోర్డుల్ని పునరుద్ధరించాలని స్వయంగా రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ యాజ మాన్యానికి లేఖ రాయడం, కొత్త సభ్యులతో వాటిని పునరుద్ధ రించడం జరిగిపోయాయి. 2023 ఎన్నికల్లో కార్మిక సంఘాలపై నిషేధాన్ని ఎత్తేస్తామని స్వయంగా కాంగ్రెస్‌పార్టీ తన మ్యానిఫెస్టోలో పేర్కొంది. దాన్ని అమలు చేయమని కోరితే ఇదిగో..అదిగో అంటున్నారు. బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడానికి కొద్ది రోజుల ముందు ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నామని ప్రకటించింది. ఆ మేరకు అసెంబ్లీల్లో బిల్లు ఆమోదం పొందడం, అప్పటి గవర్నర్ తమిళిసై దాన్ని ఆమోదించడం జరిగిపోయాయి. కాంగ్రెస్ ఈ అంశాన్ని కూడా తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, తాము అధికారంలోకి రాగానే విలీన ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొంది. కానీ ఇప్పటికీ అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించలేదు. విలీన ప్రక్రియ ఏమాత్రం ముందుకు కదలట్లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన మహాలక్ష్మి స్కీం (ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం)తో కార్మికులపై పనిభారాలతో పాటు అనేక సమస్యలు పెరిగాయి. వాటి పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు జరగట్లేదని కార్మిక సంఘాలు మొత్తుకుంటున్నాయి. మరోవైపు మహాలక్ష్మి స్కీం అమల్లో భాగంగా ఆర్టీసీకి ప్రభుత్వం చేయాల్సిన రీయింబర్స్‌మెంట్ సొమ్ము ఏనెలకు ఆనెల రావట్లేదు. దీనితో సంస్థ నిర్వహణ కష్టంగా మారుతున్నది. ఆర్టీసీ కార్మికులు సొంతంగా ఏర్పాటు చేసుకున్న కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్)లోని రూ.1,200 కోట్ల సొమ్మును యాజమాన్యం సొంతానికి వాడుకున్నది. దానిలో దశలవారీగా కొంత మొత్తాన్నే చెల్లించారు. ఆసొసైటీ పాలకమండలి పదవీకాలం ముగిసినా, ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించలేదు. అదే సమయంలో ఆర్టీసీలో అద్దె బస్సుల సంఖ్య 2,750కి పెరిగింది. మరో వెయ్యి ఎలక్ట్రిక్ అద్దె బస్సుల్ని సంస్థలోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. సంస్థలో మూడువేల పోస్టుల రిక్రూట్‌మెంట్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఐదు నెలలు దాటింది. ఇప్పటికీ ఆ పోస్టుల భర్తీలో ఎలాంటి పురోగతి లేదు. గతంలో కార్మికులకు రావల్సిన ఆర్థిక ప్రయోజనాలను ఒకేసారి వారి ఖాతాల్లో జమచేసేవారు.

ఇప్పుడు అందుకు భిన్నంగా డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్‌లు, సెక్యూరిటీ సిబ్బందిని వేరు చేసి, ఒక్కోనెలలో ఒక్కొక్కరి ఖాతాల్లో సొమ్ము జమచేస్తున్నారు. సంస్థలో కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడం కోసమే ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారని కార్మిక సంఘాలు ఘోషిస్తున్నాయి. పలు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, యాజమాన్యానికి ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలతోనూ సంబంధం లేదు. అయినా నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరుగుతున్నది. బస్సెక్కి ఏ డ్రైవర్, కండక్టర్‌ను అడిగినా తమ తలరాతలు ఏం మారలేదనే నిట్టూర్పులే వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయండి

**చదువు వేరు...ప్రాక్టికల్స్ వేరు**
**అంకితభావం, నిబద్ధతతో పనిచేయండి**
**పంచాయతీరాజ్ ఏఈఈల శిక్షణా కార్యక్రమంలో మంత్రి సీతక్క**




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఏఈఈలు కృషి చేయాలని డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. చదువులు వేరు.. క్షేత్రస్థాయిలో చేసే పనులు వేరుగా ఉంటాయనీ, సీనియర్ల సహకారం తీసుకుంటూ అకింతభావం, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో గల పంచాయతీరాజ ఇంజినీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో ఇటీవల నియామక పత్రాలు అందుకున్న నూతన ఏఈఈల శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడొద్దనీ, చేసే పనే గుర్తింపు తెచ్చిపెడుతుందని చెప్పారు. బీహార్‌లో చాలా బ్రిడ్జిలు కూలిపోతున్నాయనీ, చాలా మంది చనిపోతున్నారని ప్రస్తావించారు. ఆ దుర్ఘటనలను గుణపాఠంగా తీసుకుని రాజకీయ, ఇతర ఒత్తిళ్లకు లొంగకుండా నిక్కచ్చిగా పనిచేయాలని సూచించారు. నూతన ఏఈఈలలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవాళ్లే ఉన్నారనీ, ఆ ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు, ఇతర వసతులు కల్పించే బాధ్యత వారిదేనని చెప్పారు. తాను ఎంతో కష్టపడ్డాననీ, పదేండ్ల ఉద్యమ జీవితం, 20 ఏండ్ల రాజకీయ ప్రస్థానంతో ఈ స్థితికి ఎదిగానని వివరించారు. కష్టపడి పనిచేసుకుంటూ పోతే తప్పకుండా గుర్తింపు వచ్చితీరుతుందన్నారు. రాష్ట్రంలో తాజాగా రూ.1375 కోట్లతో గ్రామీణ రహదారులను నిర్మిస్తున్నామనీ, వాటి నిర్మాణంలో ఉద్యోగికాకుండా సేవకుల్లా పనిచేయాలని సూచించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో అతి త్వరలో 500కుపైగా కారుణ్య నియామకాలు చేపడతామని చెప్పారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజినీర్లను మీరు ఆదర్శంగా తీసుకోవాలని ఏఈఈలకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్సీ కనకరత్నంతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొత్తగా నియమితులైన ఏఈఈలకు శాఖ డైరీలను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను ఏఈఈలు, అధికారులు సన్మానించారు.



**ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్స్‌పై కన్నేసిన టీమ్ ఇండియా సొంతగడ్డపై వరుసగా ఆరు విజయాలతో ఊపుమీదుండగా.. నేడు బెంగళూర్‌లో ఆ రికార్డుకు బ్రేక్ వేసేందుకు వరుణుడు రంగం సిద్ధం చేస్తున్నాడు. భారత్, న్యూజిలాండ్ తొలి టెస్టు నేడు చిన్నస్వామి స్టేడియంలో ఆరంభం కానుంది. రోహిత్‌సేన హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుండగా.. న్యూజిలాండ్ కేన్ విలియమ్సన్ లేకుండా సమరానికి సిద్ధమైంది.**

# వరుణుడు ఆడనిచ్చేనా?

- బెంగళూర్ టెస్టుకు వర్షం ముప్పు
- నేటి నుంచి భారత్, కివీస్ తొలి టెస్టు

**ఉదయం 9.30 నుంచి జియో సినిమాలో..**

నవతెలంగాణ-బెంగళూర్

ఎడతెగని వర్షం, దారుణ డ్రైనేజీ వ్యవస్థతో కాన్పూర్ టెస్టులో ఫలితం తేలని పరిస్థితుల్లో టీమ్ ఇండియా అసమాన బ్యాటింగ్ నైపుణ్యాలు ప్రదర్శించి అద్భుత విజయం అందుకుంది. ఇప్పుడే బెంగళూర్‌లోనూ అటువంటి పరిస్థితులే భారత్‌కు మరో సవాల్ విసరనున్నాయి. చిన్నస్వామి స్టేడియంలో డ్రైనేజీ వ్యవస్థతో ఎటువంటి ఇబ్బంది లేకపోయినా.. కనీసం రెండు రోజుల పాటు వర్షం ఆటకు తీవ్ర ఆటంకం కలిగించేందుకు సిద్ధమవుతున్నాడు. విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న టీమ్ ఇండియా.. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఫలితం రాబట్టే ప్రణాళికలు రచిస్తోంది. భారత్, న్యూజిలాండ్ తొలి టెస్టు నేటి నుంచి బెంగళూర్ చిన్నస్వామి స్టేడియంలో ఆరంభం కానుంది.

**కోహ్లి మెరిసేనా?**

విరాట్ కోహ్లి ఫామ్‌లో ఉన్నాడా? ఫామ్ కోల్పోయాడా? అనే విషయాన్ని ఎవరూ స్పష్టంగా చెప్పలేరు. గత ఎనిమిది టెస్టుల్లో విరాట్ కోహ్లి రెండు సెంచరీలు మాత్రమే సాధించాడు. ఇంగ్లాండ్, బంగ్లాదేశ్‌తో టెస్టుల్లో అంచనాలను అందుకోలేదు. జట్టులోని యువ ఆటగాళ్లు రాణించటంతో బ్యాటింగ్ లైనప్ వైఫల్యాలు పెద్దగా కనిపించటం లేదు. కానీ సీనియర్ బ్యాటర్లలో విరాట్ కోహ్లి సహా రోహిత్ శర్మ స్థాయి తగ్గ ప్రదర్శన చేయటం లేదు. ఈ ఏడాది ఆఖర్లో ఆస్ట్రేలియాతో సిరీస్ రానుండటంతో ఈ ఇద్దరు బ్యాటర్లు ఫామ్‌లోకి రావాలని జట్టు మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. ఐపీఎల్ సొంతగడ్డ చిన్నస్వామి టెస్టు కావటంతో సహజంగానే విరాట్ కోహ్లిపై స్పెషల్ ఫోకస్ నెలకొంది. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ మరోసారి బ్యాటింగ్ విభాగంలో కీలకం కానున్నారు. రిషబ్ పంత్ ఎక్స్ ఫ్యాక్టర్‌గా కొనసాగనున్నాడు. పిచ్ పరిస్థితుల ఆధారంగా తుది జట్టులో ముగ్గురు పేసర్లు లేదా ముగ్గురు స్పిన్నర్లను ఎంచుకోనున్నారు. మూడో పేసర్, మూడో స్పిన్నర్ రేసులో ఆకాశ్ దీప్, కుల్దీప్ యాదవ్ పోటీపడుతున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, జడేజా, అశ్విన్‌లతో కూడిన బౌలింగ్ బృందం భీకర ఫామ్‌లో ఉంది.



**కివీస్ పుంజుకునేనా?**

ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ మాజీ చాంపియన్ న్యూజిలాండ్ ఇప్పుడు కష్టాల్లో కూరుకుంది. అఫ్గనిస్తాన్‌తో ఏకైక టెస్టు వర్షార్పణం కాగా.. శ్రీలంకతో రెండు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 0-2తో కోల్పోయింది. శ్రీలంక స్పిన్ సవాల్, కమిండ్ మెండిస్ మెరుపుల ముంగిట కివీస్ తేలిపోయింది. స్వదేశంలో ఆరు టెస్టుల అజేయ రికార్డుతో దూసుకెళ్తున్న భారత్‌ను ఢీకొట్టడం న్యూజిలాండ్‌కు అంత సులువు కాదు. స్టార్ బ్యాటర్, అనుభవశాలి కేన్ విలియమ్సన్ సేవలు సైతం నేడు తొలి టెస్టుకు అందుబాటులో లేవు. కానీ న్యూజిలాండ్ శిబిరంలో ప్రతిభావంతులకు కొదవలేదు. డెవాన్ కాన్వే, మిచెల్ డార్లీ, టామ్ లేథమ్, రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్‌కు ఇక్కడి పిచ్‌లపై మంచి అవగాహన ఉంది. మేఘావృత వాతావరణంలో పేస్‌కు అనుకూలించే పిచ్‌పై సహజంగానే కివీస్ బ్యాటర్లు మెరుగ్గా రాణించేందుకు అవకాశం ఉంది. కివీస్ బ్యాటింగ్ లైనప్‌కు భారత్‌పై మంచి రికార్డుంది. టిమ్ సౌథీ, మిచెల్ శాంట్నర్ సహా అజాజ్ పటేల్‌కు ఇక్కడ వికెట్ల వేటలో ఏం చేయాలో బాగా తెలుసు. గత సిరీస్ వైఫల్యాల నుంచి బయటికొచ్చి భారత్‌కు దీటుగా బదులివ్వటం న్యూజిలాండ్‌కు కఠిన సవాల్. కెప్టెన్ టామ్ లేథమ్ ఏ విధంగా ఆ జట్టును నడిపిస్తాడో చూడాలి. చివరగా భారత్‌లో న్యూజిలాండ్ ఆడిన టెస్టులో అజాజ్ పటేల్ ఓ ఇన్నింగ్స్‌లో పది వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు అతడిని భారత బ్యాటర్లు ఏ విధంగా ఎదుర్కొంటారో చూడాలి.

**పిచ్, వాతావరణం**

బెంగళూర్ టెస్టుకు వర్షం గండం పొంచి ఉంది. తొలి రెండు రోజుల ఆట సాగటం అనుమానమే. వర్షం ప్రమాదం ఉన్నప్పటికీ.. చిన్నస్వామి స్టేడియంలో డ్రైనేజీ వ్యవస్థ అత్యంత అధునాతనం. వర్షం ఆగిన నిమిషాల వ్యవధిలో అవుట్‌ఫీల్డ్‌ను సిద్ధం చేయగలరు. వాతావరణ పరిస్థితులతో ఇక్కడి పిచ్ సీమర్లకు అనుకూలించనుంది. జట్టు ప్రణాళికలు సైతం మారనున్నాయి. బంగ్లాదేశ్‌తో సిరీస్ తర్వాత భారత్ మళ్లీ ముగ్గురు స్పిన్నర్ల ఫార్ములా పాటించటం లాంఛనమే అనిపించింది. కానీ మేఘావృత వాతావరణంలో ఇరు జట్లు ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే అవకాశం మెండుగా ఉంది.

**తుది జట్లు (అంచనా)**

**భారత్ :** రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.



**న్యూజిలాండ్ :** డెవాన్ కాన్వే, టామ్ లేథమ్ (కెప్టెన్), విల్ యంగ్, రచిన్ రవీంద్ర, డార్లీ మిచెల్, టామ్ బ్లండెల్ (వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, టిమ్ సౌథీ, అజాజ్ పటేల్, విల్ ఒరొర్కె.

## ఆ నిరీక్షణకు ముగింపు..






సాయి దుర్గ తేజ్

'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత హీరో సాయి దుర్గ తేజ్ ఓ భారీ ప్రాజెక్ట్ చేస్తున్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. 'హనుమాన్' సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సాయి దుర్గ తేజ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ 'ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ' అనే ఎగ్జైటింగ్ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో మూవీ యూనివర్స్‌ని గ్లింప్స్‌గా ప్రజెంట్ చేసింది. ఈవిల్ ఫోర్స్ కారణంగా చాలా కాలంగా కష్టాలు ఎదురుకుంటున్న ఓ నేల, తన రక్షకుని రాక కోసం ఎదురుచూస్తుంటుంది, ఫైనల్‌గా వారి నిరీక్షణ ముగుస్తుంది. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది.

# నవచిత్రం

## మట్కా.. కౌంట్‌డౌన్ స్టార్ట్



వరుణ్ తేజ్

వరుణ్ తేజ్ భిన్న గెటప్స్‌లో నటించిన మూవీ 'మట్కా' రిలీజ్‌కు రెడీగా ఉంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలు జోరందుకున్నాయి. ఇటీవల రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ 'లే లే రాజా..' చార్ట్ బస్టర్ రెస్పాన్స్‌తో మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ అయ్యాయి.
నవంబర్ 14న సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా మేకర్స్ 'మట్కా' 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. 'వైలెన్స్ విత్ విజన్' అనే క్యాప్షన్‌తో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్‌లో వరుణ్ తేజ్ వింటేజ్ అవతార్ ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు.
నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవి శంకర్ తదితరులు నటిస్తున్న ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సీఈఓ: ఈవీవీ సతీష్.


## దీపావళికి టైటిల్ టీజర్



బాలకృష్ణ

నందమూరి బాలకృష్ణ తన 109వ చిత్రాన్ని దర్శకుడు బాబీ కొల్లితో చేస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి.
ఇప్పటివరకు నిర్మాతలు ఈ చిత్ర టైటిల్‌ను వెల్లడించలేదు. దీంతో టైటిల్‌తో పాటు, ఈ సినిమాకి సంబంధించిన ఇతర విషయాలు తెలుసుకోవాలని బాలయ్య అభిమానులు, సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే, ఈ దీపావళికి వారి నిరీక్షణకు తెరపడనుంది. దీపావళి శుభ సందర్భంగా, టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నారు.
ఈ సందర్భంగా నిర్మాతలు ఒక పోస్టర్‌ను విడుదల చేశారు.
ఈ చిత్రంలో గాడ్ ఆఫ్ మాసెస్‌ని వయొలెంట్ పాత్రలో దర్శకుడు బాబీ, స్టైలిష్‌గా చూపించబోతున్నారని స్పష్టమవుతోంది. బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## కోహినూర్ కోసం..



సిద్ధు జొన్నలగడ్డ

సిద్ధు జొన్నలగడ్డ, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో సినిమా వస్తుందంటే అది ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుంది అనే అభిప్రాయానికి తెలుగు ప్రేక్షకులు వచ్చేశారు.
వీరి కలయికలో వచ్చిన 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' చిత్రాలు బ్లాక్‌బస్టర్‌లుగా నిలిచి సంచలనాలు సృష్టించాయి. ఇప్పుడు హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్‌ని అందించడం కోసం ఈ అద్భుతమైన కలయికలో ముచ్చటగా మూడో సినిమా రాబోతుంది.
విజయదశమి శుభ సందర్భంగా భారతీయ సినిమా చరిత్రలో ఇంతవరకు ఎవరూ ఊహించని కథాంశంతో సినిమా చేస్తున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.
భద్రకాళి మాత మహిమగా నిలిచిన ఐకానిక్ కోహినూర్ వజ్రం సామ్రాజ్యవాదుల చేతికి చిక్కింది. కోహినూర్ వజ్రాన్ని తిరిగి మూలాల్లోకి తీసుకు రావడానికి యువకుడు సాగించే చారిత్రాత్మక ప్రయాణంగా ఈ చిత్రం రూపొందనుంది. రచయిత-దర్శకుడు రవికాంత్ పేరెపు 'క్షణం' వంటి కల్ట్ థ్రిల్లర్‌ను అందించారు. అలాగే సిద్ధు జొన్నలగడ్డతో 'కృష్ణ అండ్ హిజ్ లీల' అనే రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కించారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ కలిసి సరికొత్త కథాంశంతో సోషియో-ఫాంటసీ డ్రామాతో వస్తున్నారు.
సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## ప్రీ క్లైమాక్స్‌ని ఊహించలేరు

రామ్ కార్తీక్, కశ్వి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'వీక్షణం'. ఈ చిత్రాన్ని పద్మనాభ సినీ ఆర్ట్స్ బ్యానర్‌పై పి.పద్మనాభ రెడ్డి, అశోక్ రెడ్డి నిర్మిస్తున్నారు. కామెడీ మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు మనోజ్ పల్లేటి రూపొందించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ నెల 18న థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా మంగళవారం హీరో రామ్ కార్తీక్ మీడియాతో చిత్ర విశేషాలను షేర్ చేసుకున్నారు.



రామ్ కార్తీక్

- నేను లాస్ట్ ఇయర్ 'ది గ్రేట్ ఇండియన్ సూసైడ్' అనే మూవీ చేశాను. ఆ టైమ్‌లోనే డైరెక్టర్ మనోజ్ పల్లేటి ఈ మూవీ స్క్రిప్ట్ చెప్పారు. మనం కథలు వినేప్పుడు నెక్స్ ఇలా జరుగుతుంది అనుకుంటాం. కానీ ఈ కథ విన్నప్పుడు అలా గెస్ చేయలేకపోయాను. ప్రీ క్లైమాక్స్‌తో పాటు మరికొన్ని హుక్ సీన్స్ ఉంటాయి. మా మూవీలో ప్రీ క్లైమాక్స్ ను ఎవరూ ఊహించలేరు.
- ఈ సినిమాలో సరదాగా ఉండే కుర్రాడిగా కనిపిస్తా. పక్కవాడి జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే కోరిక ఉంటుంది. తనకున్న ఈ మనస్తత్వం వల్ల అతను ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనేది మెయిన్ పాయింట్. ఈ యువకుడి జీవితంలోకి ఓ అమ్మాయి రావడం, అతని కథ అనేక మలుపులు తిరగడం సినిమాలో చూస్తారు. సరదాగా ఉండే ఆ యువకుడు డిటెక్టివ్‌లా మారి తన చుట్టూ జరుగుతున్న విషయాలు ఏంటో తెలుసుకోవాలనుకుంటాడు.
- మా మూవీలో హీరో మరొకర్ని అబ్జర్వ్ చేస్తుంటాడు. కానీ అతనికి తెలియ కుండా మరో కన్ను ఆయన్ను చూస్తుంటుంది. అందుకే వీక్షణం అనే టైటిల్ పెట్టాం.
- ఈ సినిమా లవ్ స్టోరీతో స్టార్ట్ అయ్యి మిస్టరీ థ్రిల్లర్‌గా మారుతుంది. మా దర్శక, నిర్మాతలు అశోక్, మనోజ్ ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా నిర్మించారు.

## సందేశాత్మకంగా ఉగ్రావతారం

ఎస్‌జీఎస్ క్రియేషన్స్ బ్యానర్ పై ప్రియాంక ఉపేంద్ర సమర్పణలో ఎస్.జి.సతీష్ నిర్మాతగా గురుమూర్తి దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'ఉగ్రావతారం'.
ఈ చిత్రంలో ప్రియాంక ఉపేంద్ర లీడ్ రోల్‌లో నటించారు. సుమన్, నటరాజ్ పేరి, అజయ్, పవిత్రా లోకేష్, సాయి ధీనా, సుధి కాక్రోచ్, లక్ష్య శెట్టి వంటి వారు ముఖ్య పాత్రలు పోషించారు. తాజాగా విశ్వక్ సేన్ తండ్రి కరాటే రాజు, సత్య ప్రకాష్ సాంగ్‌ని రిలీజ్ చేయగా, నిర్మాత రాజ్ కందుకూరి ట్రైలర్‌ను లాంచ్ చేశారు.




ప్రియాంక ఉపేంద్ర

ప్రియాంక ఉపేంద్ర మాట్లాడుతూ, 'నా కెరీర్‌లో ఇదే ఫస్ట్ యాక్షన్ ఫిల్మ్. ఈ పాత్రకు నేను సెట్ అవుతానని దర్శకుడు గురుమూర్తి నమ్మారు. కెమెరామెన్ నందకుమార్ అందరినీ బాగా చూపించారు. నటరాజ్ అద్భుతంగా నటించాడు. రాజు తెలుగులో మంచి పాటలు, మాటలు ఇచ్చారు. కృష్ణ బస్రూర్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. నవంబర్ 1న మా చిత్రం రాబోతోంది. నా తొలి పాన్ ఇండియన్ మూవీని అందరూ చూడండి' అని అన్నారు.
'సమాజంలో జరిగే అన్యాయాల్ని, అఘాయిత్యాల్ని మీడియా ప్రశ్నించి ఎదురించగలదు. మా చిత్రాన్ని అటువంటి సమస్యల మీదే తీశాను. మంచి సందేశాత్మక చిత్రంగా ఉంటుంది. ప్రియాంక కొత్త పాత్రలో కనిపిస్తారు' అని గురుమూర్తి చెప్పారు.

## రివైండ్ రిలీజ్‌కి రెడీ

సాయి రోనక్, అమృత చౌదరి జంటగా క్రాస్ వైర్ క్రియేషన్స్ పై కళ్యాణ్ చక్రవర్తి స్వీయ దర్శకత్వంలో వస్తున్న సినిమా 'రివైండ్'.
ఈనెల 18న ఈ సినిమాని సౌత్ ఇండియా మొత్తంలో ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నారు.
నిర్మాత, దర్శకుడు కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ, 'మేము రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, టీజర్‌కి చాలా అద్భుతమైన స్పందన వచ్చింది.
ఇటీవలే విడుదల చేసిన ట్రైలర్‌కి కూడా చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. అలాగే ఈ సినిమాలోని పాటలు సాఫ్ట్‌వేర్ వద్దురా, లవ్ ఎట్ ఫస్ట్ సైట్ ముఖ్యంగా లవ్ యు నాన్న సాంగ్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. అన్ని పాటలు మిలియన్ వ్యూస్‌తో సినిమా పై అంచనాలు పెంచాయి. కొత్త కాన్సెప్ట్‌తో టైమ్ ట్రావెల్ మీద ఈ సినిమాని మీ ముందుకు తీసుకొస్తున్నాం. సినిమా మీద నమ్మకంతో మీడియాకి షోలు వేశాం. చూసిన డిస్ట్రిబ్యూటర్స్ సినిమా నచ్చి విడుదల చేయడానికి ముందుకు వచ్చారు. సపోర్ట్ చేస్తున్న డిస్ట్రిబ్యూటర్స్‌కి కృతజ్ఞతలు. పవర్‌ఫుల్ కంటెంట్‌తో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. తెలుగు ప్రేక్షకులు కొత్తదనాన్ని, కొత్త కంటెంట్‌ని ఎప్పుడూ ప్రోత్సహిస్తారు. మా సినిమాని కూడా అదే విధంగా ప్రోత్సహించి ఆదరిస్తారని ఆశిస్తున్నాను. దర్శక, నిర్మాతగా నాకు ఈ సినిమా మంచి పేరు తీసుకొస్తుందనే నమ్మకం ఉంది' అని తెలిపారు.



సాయి రోనక్, అమృత చౌదరి

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

## సర్కార్ సిగ్గుతో తల దించుకోవాలి

- 'గచ్చిబౌలి' ఘటనపై మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో మహిళలపై లైంగికదాడులు ఆగడం లేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. "హై సెక్యూరిటీ ప్రాంతంగా చెప్పుకునే గచ్చిబౌలిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై లైంగిక దాడి జరిగింది. ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన సంఘటన ఇది. రాష్ట్రంలో నేరాల రేటు గణనీయంగా పెరిగింది. శాంతి భద్రతలు క్షీణిస్తున్నా ప్రభుత్వానికి కనీస పట్టింపు లేదు. హోం మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి ఒక్క రోజూ శాంతి భద్రతలపై సమీక్ష చేయలేదు. మహిళల భద్రతకు చిరునామాగా ఉన్న తెలంగాణలో ఇలాం టి ఘటనలు వరుసగా జరగటం ఆందోళనకరం. నిందితులను గుర్తించి కఠిన శిక్ష పడేలా చర్య తీసుకోవాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## కేటీఆర్ వల్లే గురుకులాలకు తాళాలు

మంత్రి సీతక్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్ నిర్వాకం వల్లే గురుకులాలకు తాళాలు పడుతున్నాయని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ హయాంలో అద్దె భవనాలకు బిల్లులు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు. ఇప్పుడు గురుకులాలు మూత పడుతుంటే కేటీఆర్ ఆనంద పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఒక్కొక్క గురుకులానికి లక్షల్లో పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉందన్నారు. దీంతో గురుకులాలు మూత పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఆదిలాబాద్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై సమీక్షా సమావేశంలో చర్చించామన్నారు. ఆదిలాబాద్ పార్లమెంటు సీటు ఓడిపోయిన నిరాశలో అక్కడ కార్యక్రమాలు తగ్గిపోయాయని తెలిపారు. తిరిగి కార్యక్రమా లను పెంచుతామన్నారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో పార్టీ బలో పేతంపై దృష్టి సారించాలంటూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర ఎన్నికల్లో కష్టపడి అత్యధిక స్థానాలు గెలుచు కుంటామన్నారు. జిల్లాలోని నియోజక వర్గాల్లో ఉన్న సమస్యలను మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. కష్టపడి పని చేసే వాళ్లకు పార్టీ గుర్తింపు తప్పకుండా ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను సవాల్‌గా తీసుకుని వచ్చేఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుపించుకుంటామన్నారు.

## డీఏలు విడుదల చేయాలి

- సీఎస్‌కు టీఎన్జీవో వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగుల పెండింగ్ డీఏలను విడుదల చేయాలని టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారిని మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ హుస్సేనీ కలిసి వినతిపత్రం సమర్పించారు. స్టాండింగ్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ నుంచి తెలంగాణకు తిరిగి వచ్చిన స్థానిక ఉద్యోగులకు పోస్టింగ్ ఇచ్చి జీతాలు చెల్లించాలని తెలిపారు. 317 జీవోను పున సమీక్షించాలని పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని కోరారు. సీఎస్ శాంతికుమారి సానుకూలంగా స్పందించారనీ, త్వరలో అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సహా అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణగౌడ్, నగర శాఖ అధ్యక్షులు కె శ్రీకాంత్, కార్యదర్శి పంతులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ తేదీలను మార్చండి

- విద్యాశాఖ సంచాలకులకు టీఎస్‌జీహెచ్‌ఎంఏ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమ్మేటివ్ అసెస్‌మెంట్ (ఎస్ఏ-1) పరీక్షలు ఈనెల 21 నుంచి 28 వరకు జరుగుతాయని టీఎస్‌జీహెచ్‌ఎంఏ తెలిపింది. ఈనెల చివరిలోపు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మండల, జిల్లా, రాష్ట్రస్థాయి ఆటలపోటీలను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొంది. ఏకకాలంలో ఎస్ఏ-1 పరీక్షలు, ఎస్‌జీఎఫ్ పోటీలను నిర్వహించడం సాధ్యం కాదని వివరించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డికి మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి ఆర్ రాజగంగారెడ్డి, కోశాధికారి బి తుకారాం లేఖ రాశారు. ఎస్‌జీఎఫ్ తేదీలను మార్చాలని కోరారు. లేదంటే ఎస్‌జీఎఫ్ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఎస్ఏ-1 పరీక్షలను మళ్లీ నిర్వహించాలని సూచించారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తు గడువు పెంపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి ఉపకారం వేతన దరఖాస్తు గడువును ఈ నెల 29 వరకు పెంచుతున్నట్టు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అదనపు సంచాలకులు డి.ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ తరగతులకు చెందిన అర్హులైన విద్యార్థులు టీజీ ఈపాస్ వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## క్షేత్రస్థాయిలో నిలబడాలి.. కష్టపడి పని చేయాలి

మెదక్, ఆదిలాబాద్ జిల్లాల సమీక్షలో మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు బలపడాలి. నిలబడాలి. కష్టపడి పని చేయాలి' అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు. రాబోయే ఎన్నికల్లో మరింత గట్టిగా పని చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గ నాయకులు కలిసి కట్టుగా పని చేయాలని కోరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి మంచిగా కలుపుకుని పోవాలన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మెదక్, ఆదిలాబాద్ జిల్లాల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మెదక్,ఆదిలాబాద్ జిల్లాల్లో మరింత గట్టిగా కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి భేషజాలకు పోకుండా కలిసి కట్టుగా పని చేసి మంచి ఫలితాలు తేవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలన్నారు. క్రమశిక్షణ అనేది చాలా కీలకమన్నారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశయాలకనుగుణంగా పని చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు అద్భుతమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. అధికారంలో వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగాల కల్పన కల్పించామనీ, బస్సుల్లో ఉచిత ప్రయాణం, రెండు లక్షల రుణమాఫీ, రూ.500లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల కరెంట్, స్కిల్ యూనివర్సిటీ వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వాటిని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల మద్దతు ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉండేలా కృషి చేయాలని కోరారు. ఏఐసీసీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కేసీఆర్, హరీశ్‌రావు లాంటి బీఆర్ఎస్ నాయకులున్నారనీ, ఆ ప్రాంతంలో చాలా కష్టపడి పని చేయాల్సి ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓట్లు బీజేపీ గెలిచిందనీ, ఆ రెండు పార్టీలు పని చేశాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పక్కా వ్యూహంతో ముందుకు పోవాలని సూచించారు. మంత్రులు దామోదర్ రాజానర్సింహ, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, ఎమ్మెల్యే రోహిత్‌రావు, టీజీపీసీసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షులు, ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు.

# మెస్‌చార్జీల పెంపుపై కసరత్తు పూర్తి చేయండి

- గురుకులాల్లో నాణ్యమైన విద్య అందించాలి
- కార్యదర్శులు బాధ్యత వహించి సందర్శించాలి
- అద్దె భవనాల కిరాయి వెంటనే చెల్లించాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ బోధన జరుగుతున్న తీరుపై నిపుణులతో పర్యవేక్షణ జరిపించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని కోరారు. విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని వివరించారు. అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ (టీఎల్ఎం) వినియోగం పెంచాలనీ, కంప్యూటర్లు, సైన్స్ ఇతర ల్యాబ్‌ల వినియోగాన్ని విస్తృతం చేయాలని కోరారు. గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించాలనీ, ప్రతిరోజూ ఒక పాఠశాలను సందర్శించాలని సూచించారు. వెళ్లామా, వచ్చామా అన్న పద్ధతిలో కాకుండా సగం పూట అక్కడే ఉండి అన్ని రకాల విషయాలను సమీక్షించాలని ఆదేశించారు. నెలాఖరులోగా కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు, ఏ ఏ అంశాలను గమనించారు, ఏ చర్యలు చేపట్టారు అనే విషయాలపై నివేదిక ఇవ్వాలని కోరారు. కార్యదర్శులు పర్యటించి సమస్యలు పరిష్కరించడం ద్వారా సిబ్బందికి భరోసా ఏర్పడుతుందన్నారు. ప్రధానంగా అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అద్దె భవనాల యజమానులతో మాట్లాడి ఒప్పందం మేరకు విద్యాసంస్థ భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించేలా వెంటనే చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. అద్దె భవనాల కిరాయి బిల్లుల పెండింగ్‌పై సమీక్షించి నిధుల విడుదలకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు. గురుకులాలను సందర్శించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారం అందించామని చెప్పారు. వారు పర్యటించిన సమయంలో స్థానికంగా ఉన్న సమస్యలపై నేరుగా గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులనే ప్రశ్నిస్తారన్న విషయాన్ని గమనంలో పెట్టుకోవాలని సూచించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గురుకుల విద్యాసంస్థల్లోని విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలంటూ ఓ నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఈ క్రమంలో సంబంధిత అధికారులు సమావేశమై అన్ని రకాల అంశాలను పరిశీలించి మెస్ ఛార్జీల పెంపుపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెస్ చార్జీలతోపాటు కాస్మోటిక్స్, ట్యూటర్ల చార్జీల పెంపు పైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, గురుకులాల కార్యదర్శులు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 5న చెన్నయ్ నుంచి సౌత్ స్టార్ రైలు ప్రారంభం



- టూర్ టైమ్స్ ఏపీ, తెలంగాణ రీజినల్ డైరెక్టర్ రమేష్ అయ్యంగార్, సౌత్ స్టార్ రైల్ డైరెక్టర్ విగ్నేష్
- సౌత్ స్టార్ రైల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

"కర్నాటక ఆలయాలను సందర్శించే సువర్ణ అవకాశాన్ని టూర్ టైమ్స్ కల్పిస్తున్నది. ఇండియన్ రైల్వేస్, భారత్ గౌరవ్ రైలు పథకం కింద తొలిసారిగా ప్రయివేటు సెక్టార్‌కు చెందిన సౌత్ స్టార్ రైలు డిసెంబర్ 5న చెన్నయ్‌లో ప్రారంభం అవుతుంది.." అని టూర్ టైమ్స్ ఏపీ, తెలంగాణ రీజినల్ డైరెక్టర్ రమేష్ అయ్యంగార్, సౌత్ స్టార్ రైల్ డైరెక్టర్ విగ్నేష్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సౌత్ స్టార్ రైల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ రైలులో 9రోజుల వ్యవధిలో కర్నాటకలోని అత్యంత ప్రముఖ దేవాలయా లు నవ బృందావనం, గోకర్ణ, మురుదేశ్వర్, కొల్లూరు, శృంగేరి, హొరనాడు, ధర్మస్థలం, కుక్కి సుబ్రమణ్య, మైసూర్, శ్రీరంగపట్నం, మేల్కోటేలను సందర్శించొచ్చని తెలిపారు. ప్రతి కోచ్‌కూ సీసీటీవీ కెమెరాలు, టూర్ మేనేజర్, సెక్యూరిటీ గార్డ్స్ వంటి అనేక రకాల సౌకర్యాలు ఉన్నాయని, భోజన వసతి కల్పిస్తున్నట్టు చెప్పారు. ఏపీ, తెలంగాణలో ఈ ప్రత్యేక రైలు ఎక్కేందుకు గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, నల్లగొండ, మిర్యాలగూడ, సికింద్రాబాద్‌లో అవకాశం ఉందని తెలిపారు. ప్రతి కోచ్‌కూ సెక్యూరిటీ గార్డులు ఉంటారని, సీనియర్ సిటిజన్లకు చక్కటి అవకాశమని, వీరికి సబ్సిడీ సదుపాయం కల్పిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ ప్రయాణం కోసం లీవ్ ట్రావెల్ కన్సెషన్(ఎల్టీసీ)ని ఉపయోగించవచ్చన్నారు. రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్ చేసుకోవచ్చునని చెప్పారు. స్లీపర్ క్లాస్ రూ.27,000, ప్యాకేజీ థర్డ్ ఏసీకి రూ.33,000, థర్డ్ ఏసీ ప్రీమియం రూ.37,000, సెకండ్ ఏసీ రూ.40,000తో ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఆసక్తి ఉన్న యాత్రికులు www.traintour.in లేదా 9355021516 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## అన్ని సమస్యలూ పరిష్కరిస్తాం

ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి సీతక్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ముఖాముఖి కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని పంచాయతీరాజ్ మంత్రి సీతక్క భరోసా కల్పించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్య తీవ్రతను బట్టి సంబంధిత అధికారులకు ఫోన్లో ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉండి, నిబంధనలకనుగుణంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తమ భూములను లాక్కున్నారని పేదలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. తమ గ్రామంలో కొత్త అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే విజ్ఞప్తులు కూడా వచ్చాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఇందిరమ్మ కమిటీల్లో కాంగ్రెస్ కార్యకర్తలకే అవకాశం కల్పించాలని కోరినట్టు వివరించారు. 'ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి. కబ్జాలకు గురైన తమ భూములు తమకే దక్కాలి. తాము మోసపోయిన తమ డబ్బులను తిరిగి ఇప్పించాలి. 98 డీఎస్సీ అభ్యర్థులకు టీచర్ ఉద్యోగాలు కల్పించాలి. అవినీతి ఆరోపణలు ఉన్న పలువురు ప్రభుత్వ అధికారులను తొలగించాలి. టీఆర్ఎస్ హయాంలో తమపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. తెలంగాణ ఉద్యమకారులుగా తమను గుర్తించాలి. కోర్టు కేసులో పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాల భర్తీని త్వరగా పూర్తి చేయాలి. కుటుంబ అంతర్గత సమస్యలను పరిష్కరించాలి. గత ప్రభుత్వంలో ప్రభుత్వ కార్యాలయాల్లో అడ్డగోలుగా చేసిన నియామకాలపై విచారణ చేపట్టాలి' అంటూ పలు సమస్యలపై తమకు వినతి పత్రాలు సమర్పించారని తెలిపారు. పలువురు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఫోన్లో మాట్లాడి ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉండి మరోలా మాట్లాడటం సరైంది కాదని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. బీజేపీది గాడ్సే సిద్ధాంతమనీ, కాంగ్రెస్ ది గాంధీ సిద్ధాంతమనీ, అవి రెండు ఎప్పటికీ ఒక్కటి కాబోవని స్పష్టం చేశారు. వివిధ సమస్యలపై 160 దరఖాస్తులొచ్చాయని చెప్పారు.

# లండన్‌లో తొలిసారిగా దసరా అలయ్ బలయ్

- ఉత్సాహంగా వేడుకలు
- హాజరైన ప్రముఖులు



నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్ తర్వాత ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా విదేశీ గడ్డపై అలయ్ బలయ్ సంస్కృతికి నాంది పలికారు. కుల,మతాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపై తీసుకురావడమే లక్ష్యంగా యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లండన్‌లో దసరా అనంతరం అలయ్‌బలయ్ ఉత్సవాలు నిర్వహించారు. తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరిని ఇందులో భాగస్వాములను చేశారు. ఈ కార్యక్రమానికి యూకే నలుమూలల నుంచి వచ్చిన మిత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలకు చెందిన ప్రముఖులు, డాక్టర్లు, ఇంజినీర్లు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నట్టు కార్యక్రమ నిర్వాహకులు సికా చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలయ్ బలయ్‌ను ప్రతి సంవత్సరమూ నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. తెలంగాణ వంటకాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని లండన్ సౌత్‌హాల్ మాజీ పార్లమెంటు సభ్యులు వీరేంద్ర శర్మ ప్రారంభించారు. యూకేలో తటస్థ వేదిక ఏర్పాటు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా లండన్‌లో ఉంటూ కూడా ఎంతో మంది మిత్రులను కలుసుకునే అవకాశాలు లేకుండాపోయాయని అభిప్రాయపడ్డారు. ఇప్పుడీ వేదిక ద్వారా కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎలాంటి జెండా, అజెండా ఈ కార్యక్రమానికి లేదనీ, ఇది కేవలం స్నేహపూర్వక కలయికేనని వ్యాఖ్యానించారు. జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకుని అందరూ దసరా ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని చంద్రశేఖర్ చెప్పారు.

బిజినెస్

# దేశంలోనే తొలి బుల్లెట్ రైలు తెస్తాం

- తయారీకి రూ.867 కోట్ల పెట్టుబడులు
- 2026లో డెలివరీ : బీఈఎంఎల్ వెల్లడి

**న్యూఢిల్లీ :** భారత్‌లో తొలి బుల్లెట్ రైలును తాము తయారు చేయనున్నట్టు ప్రభుత్వ రంగ సంస్థ బీఈఎంఎల్ వెల్లడించింది. ఇందుకోసం రూ.866.87 కోట్లు వ్యయం చేయనున్నామని తెలిపింది. తొలుత రెండు హైస్పీడ్ ట్రయిన్ సెట్‌ల రూపకల్పన, తయారీ, ప్రారంభం కోసం కాంట్రాక్ట్‌ను పొంది నట్టు ఆ సంస్థ స్టాక్ ఎక్స్చేంజీలకు తెలిపింది. ఆ వివరాలు.. ప్రతీ రైలులో ఎనిమిది కోచ్‌లు ఉంటాయి. వీటిని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) చెన్నైలోని ఇండియన్ రైల్వేస్ తయారీ యూనిట్‌కు అందించనుంది. ప్రతీ కోచ్ తయారీకి రూ.27.86 కోట్ల వ్యయం అవుతుంది. ఈ మొత్తం కాంట్రాక్ట్ విలువలో డిజైన్ ధర, వన్‌టైమ్ డెవలప్‌మెంట్ ఖర్చు, నాన్ రికరింగ్ ఛార్జీలు, జిగ్‌ల కోసం ఏకకాల ఖర్చు, ఫిక్చర్‌లు, టూలింగ్, టెస్టింగ్ సదుపాయాలు ఉంటాయి.





అహ్మదాబాద్-ముంబయి మధ్య నిర్మిస్తోన్న లైన్‌లో బుల్లెట్ రైళ్లను నడపడానికి రైల్వే బోర్డు ఇంతకుముందు జపాన్ టెక్నాలజీపై ఆధారపడింది. కానీ జపాన్‌తో చర్చలు ఇంకా తుదిదశకు చేరుకోనందున ఈ మార్గం కోసం భారత్ ఇప్పుడు దేశీయంగా అభివృద్ధి చేసిన రైళ్లను ఎంచుకోవడానికి వీలుంది. రూ.46 కోట్ల జపాన్ అంచనాల కంటే బీఈఎంఎల్ తక్కువ ఖర్చులో కోచ్‌లను తయారు చేయనుంది. అదే విధంగా ఆయా మౌలిక వసతులను భవిష్యత్ హైస్పీడ్ ప్రాజెక్టుల కోసం ఉపయోగించుకోవడానికి వీలుందని బీఈఎంల్ తెలిపింది.

"ఈ ప్రాజెక్ట్ భారత హైస్పీడ్ రైలు ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలు రాయిగా నిలువనుంది. గంటకు 280 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణించేలా డిజైన్ చేయనున్నాము." అని బీఈఎంల్ తెలిపింది. గంటకు 320 కీలోమీటర్ల వేగంతో ముంబయి-అహ్మదాబాద్ రూట్‌ను షింకన్‌సెన్ ఇ5 సీరిస్ బుల్లెట్ ట్రయిన్‌ను అందుబాటులోకి తేవాలని కేంద్రం భావించింది. కాగా.. ప్రపంచ వ్యాప్తంగా ఫ్రెంచ్, జపీనీస్ షంకన్‌సెన్ ట్రయిన్లు గంటకు 250 కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాయి. బుల్లెట్ ట్రయిన్ల తయారీ కోసం బీఈఎంల్ తన బెంగళూరూ రైల్ కోచ్ కాంప్లెక్స్‌ను ఉపయోగించే అవకాశాలున్నాయి. 2026 ముగింపు నాటికల్లా పూర్తి ఏసీతో కూర్చుని ప్రయాణించేలా కోచ్‌లను డెలివరీ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆధునిక సౌకర్యాలు, ఎంటర్‌టైన్‌మెంట్ పరికరాలతో వీటిని డిజైన్ చేయనుంది.

# ప్రపంచ దేశాలకు భారత మొబైల్స్

- వేగంగా విస్తరిస్తున్న ఫోన్ల తయారీ కంపెనీలు : ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ :** ప్రపంచ దేశాలకు మొబైల్ ఫోన్లను అందించే స్థాయికి భారత్ ఎదిగిందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఏర్పాటు చేసిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసి) 2024 ప్రారంభోత్సవంలో మోడీ మాట్లాడుతూ.. దేశంలో మొబైల్ తయారీ యూనిట్లు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. భారత్ గతంలో కేవలం రెండు మొబైల్ తయారీ యూనిట్లు ఉండగా.. ప్రస్తుతం వీటి సంఖ్య 200కు పైగా పెరిగిందన్నారు. టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో వస్తోన్న మార్పులను గమనిస్తూ ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించాలని ఆకాక్షించారు. భారత్ ఒకప్పుడు వివిధ దేశాల నుంచి మొబైళ్లను భారీగా దిగుమతి చేసుకోగా.. ఇప్పుడు ఎగుమతి చేస్తోందన్నారు. గతంలో కంటే దేశీయంగా ఆరు రెట్లు ఎక్కువ మొబైల్ ఫోన్‌లను ఉత్పత్తి చేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీలో వచ్చే ఆవిష్కరణలకు భారత్ నాయకత్వం వహించాలని సూచించారు. రెండేండ్ల క్రితం ప్రారంభించిన 5జి సేవలు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు.



ప్రపంచవ్యాప్తంగా భారత్ రెండో అతిపెద్ద 5జి మార్కెట్‌గా అవతరించిందన్నారు. పెరుగుతున్న ఏఐ టెక్నాలజీని ప్రజలు మంచి కోసమే వాడుకోవాలన్నారు.

### ఏఐ సంస్థలను ప్రోత్సహించాలి : ఆకాష్ అంబానీ

ప్రపంచంలో డిజిటల్ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతోందని జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ చైర్మెన్ ఆకాష్ అంబానీ అన్నారు. రాబోయే రోజుల్లో 6జితో మరింత మెరుగైన సేవలందించనున్నామన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకోవడానికి ఏఐ కీలకంగా మారనుందన్నారు. సమగ్ర ఏఐ సేవలందించే సంస్థలను ప్రభుత్వం ప్రోత్సాహించాలన్నారు.. ప్రభుత్వం డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏఐ ఆధారిత మెషీన్ లెర్నింగ్ డేటా సెంటర్లను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్న భారతీయ కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించాలన్నారు.

## ఉషా నుంచి వినూత్న వాటర్ హీటర్లు

**న్యూఢిల్లీ :** పండుగ సీజన్ పురస్కరించుకుని మూడు వినూత్న వాటర్ హీటర్లను ఆవిష్కరించినట్టు ఉషా సంస్థ తెలిపింది. ఉషా ఆక్వా హారిజన్, ఉషా సైలాంద్రా, ఉషా ఆక్వెరా స్మార్ట్ వాటర్‌హీటర్ పేర్లతో వీటిని అందు బాటులోకి తెచ్చినట్టు పేర్కొంది. కనీసం 15 నుంచి 35లీటర్ల సామర్థ్యం కలిగిన వీటి ప్రారంభ ధరను రూ.13,490గా నిర్ణయించింది.

## ఇసుజు డి-మ్యాక్స్ అంబులెన్స్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ :** ఇసుజు మోటార్స్ ఇండియా కొత్తగా 'డీ-మ్యాక్స్ అంబులెన్స్'ను ఆవిష్కరించింది. దీని ఎక్స్ షోరూం ప్రారంభ ధరను రూ.25.99 లక్షలుగా నిర్ణయించింది. 1.9 లీటర్ ఇంజిన్ సామర్థ్యం కలిగిన ఈ అంబులెన్స్ గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు తగిన విధంగా ఉండేలా దృఢంగా తయారు చేసినట్టు ఆ కంపెనీ తెలిపింది. రోగుల అవసరాలకు అనుగుణంగా డిజైన్ చేసినట్టు పేర్కొంది. ప్రీ-టెన్షనర్ లోడ్ లిమిటర్స్‌తో డ్రైవర్, కో-డ్రైవర్ సీట్స్ కు 3-పాయింట్ సీట్ బెల్ట్స్, సీట్ బెల్ట్ హెచ్చరిక సిస్టమ్, ఎయిర్ బ్యాగ్స్, ఫ్రంట్ క్యాబిన్ కొరకు కొలాప్సిబుల్ స్టీరింగ్ కాలమ్, సైడ్ ఇంట్రూషన్ రక్షణ బీమ్ తదితర ఫీచర్లు ఉన్నాయని తెలిపింది.

## ఐదేండ్లలో 5లక్షల ఉద్యోగాలు

టాటా గ్రూపు చైర్మెన్ చంద్రశేఖరన్ వెల్లడి

**న్యూఢిల్లీ :** వచ్చే ఐదేండ్లలో తయారీ రంగంలో టాటా గ్రూపు 5 లక్షల ఉద్యోగాలను సృష్టించనుందని ఆ గ్రూపు చైర్మెన్ ఎన్ చంద్రశేఖరన్ తెలిపారు. సెమీ కండక్టర్, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీ, సంబంధిత రంగాల్లో అధికంగా ఈ ఉద్యోగాలు రానున్నాయన్నారు. తయారీ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాల సృష్టి జరగకుండా అభివృద్ధి చెందిన దేశంగా మారడం అంత సులువు కాదని తెలిపారు. వచ్చే ఐదేండ్లలో సెమీ కండక్టర్, ప్రెసిషన్ మానుఫాక్చరింగ్, అసెంబ్లీ, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీలు, సంబంధిత రంగాల్లో టాటా గ్రూపు పెట్టుబడుల ద్వారా కొత్త ఉద్యోగాలను సృష్టించనుందన్నారు. సెమీ కండక్టర్ వంటి తయారీ రంగాల్లో వచ్చే ప్రతీ ఉద్యోగానికి పరోక్షంగా 8-10 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశాలున్నాయన్నారు.

## జియో భారత్ నుంచి రెండు కొత్త ఫీచర్ ఫోన్లు

**న్యూఢిల్లీ :** రిలయన్స్ జియో చాలా కాలం తర్వాత రెండు ఫీచర్ ఫోన్లను విడుదల చేసింది. 2జి వినియోగ దారులను 4జికి మళ్లించే లక్ష్యంతో జియోభారత్ సిరీస్ వి3, వి4 ఫోన్స్‌ను ఆవిష్కరించినట్టు తెలిపింది. వీటి ధరను రూ.1,099గా నిర్ణయించింది. రూ.123 రీఛార్జ్ ప్లాన్ ద్వారా అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 14 జీబీ వరకు డేటా అందిస్తున్నట్టు ఆ కంపెనీ తెలిపింది.



## ఫ్లటర్‌లో జీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ :** టెక్నాలజీ స్టార్టప్ ఫ్లటర్‌లో పెట్టుబడులు పెట్టినట్టు జీ మీడియా కార్పొరేషన్ అనుబంధ సంస్థ జీ ఆకాష్ న్యూస్ తెలిపింది. ఫ్లటర్ డిజిమేట్‌లో రూ.3.75 కోట్ల పెట్టుబడులు అందించినట్టు పేర్కొంది. ఈ నిధుల కేటాయింపును 2024 డిసెంబర్ 31 కల్లా పూర్తి చేయనున్నట్టు తెలిపింది. 2021లో ప్రారంభించిన ఫ్లటర్ 2023-24లో రూ.2.5 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది.

## మారుతి సుజుకి బలెనో రెగల్ ఎడిషన్ విడుదల

**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి కొత్తగా బలెనో రెగల్ ఎడిషన్‌ను ఆవిష్కరించింది. పెట్రోల్, సీఎన్‌జీలో ఇది లభ్యం కానుంది. ఇందులో నాలుగు వేరియంట్లు ఉంటాయని ఆ కంపెనీ తెలిపింది. బలెనో మోడల్‌లో 2015 నుంచి ఇప్పటి వరకు 15 లక్షల కుటుంబాలను చేరువ అయినట్టు మారుతి సుజుకి ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పర్థో బెనర్జీ తెలిపారు.

## ఐటీసీ నుంచి నూతన శ్రేణీ అగరుబత్తి

**హైదరాబాద్ :** ప్రముఖ అగరుబత్తి బ్రాండ్‌లలో ఒక్కటైన ఐటీసీ మంగళ్‌దీప్ కొత్తగా మంగళ్‌దీప్ ఫ్యూజన్ పేరుతో నూతన శ్రేణి అగరుబత్తులను ఆవిష్కరించినట్టు తెలిపింది. ఈ వినూత్న ఉత్పత్తి శ్రేణి భారతీయ గృహాలలో సాంప్రదాయకంగా ఉపయోగించే సహజ పదార్థాలు సువాసనలను జాగ్రత్తగా ఎంపిక చేసి రూపుదిద్దబడిందని ఆ కంపెనీ ప్రతినిధి గౌరవ్ తాయల్ పేర్కొన్నారు. ఇవి అరేబియన్ సువాసనతో పాటు సాంబ్రాణీ రెసిన్ వాసనలను అందించనున్నాయన్నారు.

## శ్రేయ వినియోగదారులకు వైద్య బీమా

నవతెలంగాణ- హైదరాబాద్

తమ ఉద్యోగులు, వినియోగదారుల కోసం 'శ్రేయ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోగ్రామ్' పేరుతో ప్రత్యేక ఆరోగ్య బీమా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని శ్రేయ మ్యూజిక్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ క్రియేటివ్ హెడ్ హేమంత్ కుమార్ రాయ్ తెలిపారు. ఈ పథకం కింద శ్రేయ గ్రూప్ ఉద్యోగులు రూ.3 లక్షల వరకు ఆరోగ్య కవరేజీని అందుకుంటారన్నారు. ఈ సంస్థలోని లీడర్స్ రూ.10 లక్షల వరకు కవరేజీకి అర్హులన్నారు. శ్రేయ గ్రూప్ వినియోగదారులు రూ.రెండు నుంచి మూడు లక్షల మధ్య ఆరోగ్య బీమా కవరేజీ ప్రయోజనం పొందుతారన్నారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా 20వేల పైగా ఆస్పత్రులలో చికిత్సను అందించే భాగస్వామ్య బీమా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఇటీవల తాము రెండు భక్తి గీతాలను కూడా విడుదల చేశామన్నారు.

## హైటెక్ పైప్స్‌కు క్యూఐపీతో రూ.500 కోట్లు

**హైదరాబాద్ :** స్టీల్ పైపుల తయారీ కంపెనీ హైటెక్ పైప్స్ తాజాగా క్వాలిఫైడ్ ఇన్స్‌ట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారా విజయవంతంగా రూ.500 కోట్ల నిధులు సమీకరించినట్టు తెలిపింది. అక్టోబర్7న ప్రారంభమైన క్యూఐపీని ఈ నెల 11న మూసివేసినట్టు వెల్లడించింది. ఇందులో రూ.800 కోట్లకు విలువ చేసే బిడ్లు వచ్చినట్టు తెలిపింది. ఈ క్యూఐపీలో మోతిలాల్ ఓస్వాల్ ఫండ్, బంధన్ మ్యూచువల్ ఫండ్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎఫ్, జెఎం ఫైనాన్సియల్ ఎంఎఫ్, ఎల్ఐసీ ఎంఎఫ్ తదితర సంస్థలు పాల్గొన్నట్టు తెలిపింది.